నాయ్చ్చియార్ తిరుమొళి
(గోదా శ్రీసూక్తి)

లఘు వ్యాఖ్య
"శ్రీచరణ రేణువు"

కె.టి.ఎల్.నరసింహాచార్యులు

ప్రచురణ:
తిరుమల తిరుపతి దేవస్థానములు
2014

NACHIYAR TIRUMOLI
(GODA SRI SUKTI)

By:
K.T.L.Narasimhacharyulu

Editor-in-Chief :
Prof. RAVVA SRIHARI

T.T.D. Religious Publications Series No. 1040
© All Rights Reserved

First Edition:- 2014

Copies: 1,000

Published by :
M.G. Gopal **I.A.S.,**
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

D.T.P:
Office of the Editor-In-Chief,
T.T.D, Tirupati.

Printed at :
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati - 517 507

ముందుమాట

ఆళ్వారులు పంౖడెండుమంది. ఆళ్వార్లు అనగా శ్రీవైష్ణవ భక్తాగ్రేసరులు అని అర్థం. వీరిలో కొందరు అయోనిజులు ఉన్నారు. కొందరు నిమ్నకులస్థులు ఉన్నారు. ఈ పంౖడెండు మందిలో ఒక స్త్రీ కూడా ఉండడం విశేషం. ఆమే గోదాదేవి. ఆండాళ్ అని లోకప్రసిద్ధిని పొందిన పరమభక్తురాలు. అయోనిజ కూడ. పెరియాళ్వారుగా పేరు పొందిన విష్ణుచిత్తులవారికి తులసివనంలో అయోనిజగా లభించిన శిశువు గోదాదేవి. ఈ తల్లి తాను ధరించిన పూలమాలను సమర్పించగా అత్యంత ప్రియంగా స్వీకరించిననాడట శ్రీరంగనాథుడు. అందువల్లే ఆమె ఆముక్తమాల్యద!

గోదాదేవి కేవలం భక్తురాలు మాత్రమే గాక ద్రావిడభాషలో మహా కవయిత్రి కూడ. ఎన్నో పాశుర ప్రబంధాల్ని గానం చేసిన దివ్య వనిత. గోదాదేవి రెండవ రచన "నాచ్చియార్ తిరుమొళి". నాచ్చియార్ అనగా భక్తురాలైన గోదాదేవి అని అర్థం. ఆమె శ్రీకృష్ణుని స్తుతిస్తూ చేసిన పాశుర ప్రబంధమే తిరుమొళి. అదే "గోదా శ్రీసూక్తి" ఇందులో 14 దశకాలు వున్నాయి. ప్రతిదశకంలోను ఇంచుమించు 10 లేదా 11 పాశురాలుగా మొత్తం ఈ గ్రంథంలో 143 పాటలు వున్నాయి.

గోదాదేవి కీర్తించిన ఈ **"నాచ్చియార్ తిరుమొళి"** గ్రంథానికి "శ్రీ సూక్తి సౌరభం" పేరుతో తెలుగులో వ్యాఖ్యానాన్ని సంతరించినవారు 'శ్రీ చరణరేణువు' బిరుదాంకితులైన శ్రీ కె.టి.ఎల్. నరసింహాచార్యులు.

నాయ్చ్చియార్ తిరుమొళి

అత్యంత సరళంగా రచించిన ఈ ముద్రిత రచనను, తొలిసారిగా తి.తి. దేవస్థానం ధార్మిక గ్రంథంగా వెలువరిస్తున్నది. ముముక్షువులు ఈ గ్రంథాన్ని సొంతం చేసుకొని తరించగలరని ఆకాంక్షిస్తూ,

సదా శ్రీవారి సేవలో...

కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

తనియన్‌లు (స్తుతిపద్యములు)

అల్లినాళ్ తామరై మే లారణఙ్గీ నిక్తుణైవి,
మల్లినాడాన్డ మడమయిల్ – మెల్లియలాళ్
ఆయర్ కులవేన్ద నాకత్తాళ్, తెన్ పుతువై
వేయర్ పయన్దవిళక్కు.

శ్రీ సూక్తి సౌరభము (అను టీక)

టీక: నాళ్= అప్పుడే వికసించిన, అల్లితామరై మేల్= అల్లితామర పువుమీద, ఆర్= వసించునట్టి, అణఙ్గిన్= అప్రాకృతయగు పట్టమహిషి (లక్ష్మీదేవి)కి, ఇన్= ఇష్టమైన, తుణైవి= సఖియును, మల్లినాడు = తిరుమల్లినాడు (దేశము) ను, అణ్డ=పరిపాలించునట్టి, మడమ్+అయిల్ = భవ్యమైన నెమలివంటి, మెల్+ఇయల్+ ఆల్= మృదుస్వభావమైన ఆండాళ్ (గోదాదేవి) ఆయర్‌కులమ్= గోపకులమునకు, వేన్దన్= నాయకుడైన కృష్ణుని, ఆకత్తాళ్= వక్షస్థలంతో సంశ్లేషించి యుండును. తెన్= అందమైన, పుతువై= విల్లిపుత్తూరులో, వేయల్= వేదవేత్త (యగు విష్ణుచిత్తుని) కులమున, పయన్ద= అవతరించిన, విళక్కు= దీపము (గదా ఆమె!)

వివ: ద్రావిడదేశమునకు ప్రణవమును బోలిన తిర్పుల్లాణ్డుపాడిన శ్రీవిష్ణుచిత్తుని కులమునకు దీపమై ఆవిర్భవించినది అండాళ్‌తల్లి. అప్పుడే అప్పుడే వికసించిన పద్మమున నిత్యనివాసముచేయు లక్ష్మీదేవి కిష్టసఖి యీామె. ఈమెగూడ విష్ణు వక్షఃస్థల నివాసినియే. మత్తమయూరిక యొక్క గాత్ర సౌందర్యమును, కంఠమాధురిని పుణికి పుచ్చుకొన్నది సుడీ యీ దివ్యసుందరి!

(కోలచ్చురిశఙ్గై మాయన్ శెవ్వాయిన్ కుణమ్ వినవుమ్
శీలత్తినళ్, తెన్ తిరుమల్లినాడి శెఙ్గుఴల్ మేల్
మాలైత్తొదై తెన్నరఙ్గరు క్కీయుమ్ మతిప్పుడైయ
శోలైక్కిళి, అవళ్ తూయనఱ్పాతమ్ తుణైనమక్కే)

టీక: కోలమ్= అందమైన, శురి= సుడులుగల, శజ్గై= (పాంచజన్య) శంఖము దాల్చిన, మాయన్= ఆశ్చర్య గుణచేష్టలు గలవాని (కృష్ణుని) యొక్క, శెమ్+వాయిన్= కెంబెదవి యొక్క, కుణమ్= గుణములను, వినవుమ్= వినిపించు, శీలత్తినళ్= స్వభావముగల, తెన్= దక్షిణమందలి, మల్లినాడి= తిరుమల్లినాడు (అను దేశమున) అవతరించినదై, శెళుమ్= అందమైన, కుళల్మేల్= కొప్పున, (ముడిచిన) మాలై+తొడై= కదంబమాలను, తెన్= అరఙ్గర్క్కు= సుందర రంగనికి, ఈయుమ్= ఈయ (సమర్పింప) దగిన, మతిప్పు= ఘనతను, ఉడైయ= కలిగినదై, శోలై+ కిళి= ఉద్యానశుకము (అయిన) ఆవళ్=ఆమె (ఆండాళ్) యొక్క, తూయ=పావనమై, నల్= మంచి (భోగ్యమైన) పాతమ్= శ్రీ చరణములే, నమక్కు= మనకు, తుణై= శరణము.

వివ: స్వామివారి పాంచజన్యధ్వని చెవి కింపైనది. ఆయన దివ్యమంగళ విగ్రహవిశిష్ట సంపద గల్గినది గోదాదేవి. తన పెన్నెరివేణిని ధరించిన పుష్పమాలికలను శ్రీరంగనాథున కర్పింప దగిన ఘనతగల ద్రావిడవేద వాటికలో సంచరించుచుండు బాలశుకవాణి ఈమె. పవిత్రము, భోగ్యము అగు నా తల్లి శ్రీ చరణ రేణువే యెల్లప్పుడును మనకు శరణము సుడీ!

శోలైక్కిళి: ఉద్యానశుకము అనుచో –

శ్లో॥ కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకి కోకిలమ్.

కవితాద్రుమశాఖ నధిష్ఠించి రామ రామ యని మధురాక్షరములతో సర్వదా కూజనము చేయునట్టి వాల్మీకి కోకిలకు నా నమస్కారము.

శ్లో॥ నిగమకల్పతరో ర్గళితం ఫలం,శుకముఖాదమృతద్రవ సంయుతమ్,
పిబత భాగవతం రస మాలయం ముహు రహో రసి కాభువి భావుకాః!

శ్లో॥ వేదకల్పవృక్ష విగళితమై శుక ముఖ సుధాద్రవమున మొనసియున్న
భాగవతపురాణ ఫలరసాస్వాదన పదవి గనుఁడు రసిక భావవిదులు!

అను పై శ్లోకద్వయభావము జ్ఞప్తికి రాకమానునే!

******

మొదటి తిరుమొళి (దశకము) తైయొరుతిజ్గళ్

అవతారిక: శ్రీకృష్ణుని పొందుటకై ధనుర్మాసవ్రతము గావించియు గోదాదేవి ఆయనను పొందజాలకపోయినది. వాని వియోగ దుఃఖమనుభవించు సతీపతులను సంయోగపరచు మన్మథు నీ దశకమున తనకు శ్రీకృష్ణ సమాగమము కల్గింపుమని ఆయన కాళ్ళమీదపడి ఆమె యిట్లు ప్రార్థించు చున్నది.

1.` ***తైయొరుతిజ్గళుమ్ తత్తై విళక్కి**
మణ్డల మిట్టు మాశిమున్నాళ్
ఐయనుణ్ మణత్కొణ్డు తెరువణి
న్దళుకిను క్కలజ్గరి త్తనజ్గతేవా!
ఉయ్యవు మాజ్గొలో వెన్లు శొల్లి
యున్నైయు ముమ్బియైయు న్దొళుతేన్
వెయ్యతోర్ తళు లుమిళ్గ్ శక్కరక్కై
వేజ్గడవత్కైన్నై విఠిక్కిత్తియే.

టీక: (తిజ్గళ్= మాసము, ఒరుఒక, తై= పుష్యము) తై+ ఒరు+ తిజ్గళ్= పుష్యమాస మంతయును, తరై= (సర్వేశ్వరుని) స్థలమును, విళక్కి= శుద్ధి చేసి, తణ్= చల్లని (అందమైన), మణ్డలమ్= మండలాకారమగు ముగ్గును, ఇట్టు= ఇడి (పెట్టి) మాళి= మాఘమాసమున, మున్+ నాళ్= మొదటి పక్షమున, ఐయ= అందమైన, నుణ్= సన్నని, మణల్ కొణ్డు=ఇసుకతో, తెరు=(స్వామి వేంచేయు) తెరువును, ఆళకినుక్కు= (ఆ) అందగాని కొఱకే, అణిన్దు= సుందరముగా, అలజ్కరిత్తు= అలంకరించి, అనజ్గదేవా= ఓ అనంగా (కామదేవా), ఉయ్యవుమ్+ఆజ్గొలో=నిన్నును, ఉమ్మైయుమ్=నీ

*నక్షత్ర చిహ్నిత పాశురములను రెండేసిమార్లు పఠింపవలెను.

తమ్ము (సాంబు)ని, తొళుతేన్=ప్రణమిల్లినాను, వెయ్యతు=ప్రతికూలులపై ఉగ్రమైన, తళల్= అగ్ని స్ఫులింగములను ఉమిళ్=ఉమియునట్టి, ఓర్= ఒక (సాటిలేని), శక్కరమ్= చక్రమును, కై= కరమున (దాల్చిన) వేఙ్గడవర్క్కు= వేంకటనాథునకు, ఎన్నై= (అనన్యశరణ్యయగు) నన్ను, నితి+ రిత్తియే= కైంకర్యముచేయు నట్లొనర్పుమా!

వివ: కవయిత్రి యిట్లనుచున్నది, – ఓ కామదేవా! పుష్యమాస మంతయు సర్వేశ్వరుడు విచ్చేయు స్థలమును శుద్ధి చేసి మండలాకారముగా రంగవల్లులు తీర్చిదిద్దినాను. మాఘమాసమున శుక్లపక్షమున సన్నని ఇసుకతో ఆ ప్రదేశము నలంకరించినాను. ప్రియ సంశ్లేషము కోరి నిన్ను నీ సోదరుడగు సాంబుని– శరణు జొచ్చినాను. ప్రతికూలులపై తీక్ష్ణముగ అగ్ని కణము లుమియునట్టి సుదర్శనచక్రమును కరమున దాల్చిన వేంకటనాథునకును నాకును సమాగమము కల్పించి పుణ్యము కట్టుకొమ్మా

2. **వెళ్ళైనుణ్ మణల్ కొణ్డు తెరు వణిన్దు**
వెళ్వరైప్పతన్ మున్న న్దుఱై పడిన్దు
ముళ్ళు మిల్లా చ్చుళ్ళి యెరి మడుత్తు
ముయ న్ఱున్నై నోఱ్కిన్ఱేన్ కామతేవా!
కళ్ళవిழ் పూఙ్గణై తొడుత్తు క్కొణ్డు
కడల్ వణ్ణ నెన్బతోర్ పే రెழுతి
ప్పుళ్ళివై వాయ్పిళన్దా నెన్బతో రిలక్కిని
ల్పుక వెన్నై యెయ్కిత్తియే.

టీక:కామదేవా= ఓ మదనా, వెళ్ళై= తెల్లని, నుణ్= సన్నని. మణల్కొణ్డు= ఇసుకతో, తెరు= (స్వామివచ్చు) తెరువును, అణిన్దు= అలంకరించి, వెళ్వఱైప్పతన్మున్= తూరుపు తెల్లవారక మునుపే, తుఱై= నీలాటిరేవులందు,

పడిన్దు= క్రుంకు లిడి, ముళ్ళుమ్+ ఇల్లా= ముండ్ల (మొదలగునవి) లేని శుళ్ళి= సమిధలను, ఎరిమడుత్త= ఎరియించి (అగ్నిలోవేసి) ముయన్లు= ప్రయత్నించి, ఉన్నై= నిన్ను (గూర్చి) నోఱ్కిన్ఱేన్= నోచు (వ్రత మనుష్ఠించు) చున్నాను. (కాన) కళ్=తేనె. అవిళ్= స్రవించు, పూ= పూవు, లనునట్టి, కణై= బాణములను, తొడుత్తుకొణ్డు= తొడిగి, కడల్= కడలివంటి, వణ్ణన్= (శరీర) వర్ణము గలవాడు, విన్బతు= అనబడు (స్వామివారి), ఓర్= ఒక పెయర్= పేరును, ఎళుతి= (ఎదలో) వ్రాసికొని. పుళ్ళినై= బకాసురుని, వాయ్= వాయి (నోటి)ని, పిళన్దాన్= చీల్చినాడు, ఎన్బతు= అనబడు ఓర్= ఒక, ఇలక్కినిల్= లక్ష్యమును (రంగనాథుని), పుక= (నేను) పొందునట్లు, ఎన్నై= (అనన్యార్హనైన) నన్ను, ఎయ్కిత్తియే= చేర్చవలెను.

వివ: ఓ కామదేవా! సన్నని తెల్లయిసుక తెచ్చి వీథుల నలంకరించి ఉషః కాలముననే స్నానమాడి మంచి సమిధల నగ్నిలో వేల్చెదను. ఈ విధముగా శుచిగా తదీరాధనతత్పరనై నే నుందును. ఈ నా పూజతో ప్రసన్నుడవై నీవు తేనెలు స్రవించు పుష్పములు కూర్చిన బాణములతో నన్ను సంధానము చేసి సాగరవర్ణు డగు గోపాలకృష్ణుని నామమును నేను మనసున నుంచికొని బకాసురుని వధించిన భగవంతుడను లక్ష్యమును నేను చేరునట్లు నన్ను ప్రయోగింపుము. నా స్వామితో నన్ను కూర్చుము.

3. **మత్తన న్నఱుమలర్ మురుక్క**
మలర్కొణ్డు ముప్పోతు మున్నడి వణఙ్గి
త్తత్తువమిలి యెన్రు నెఞ్జెరిన్దు వాశక
త్తళిత్తున్నై వైతిడామే,
కొత్తలర్ పూఙ్గణైతొడుత్తుక్కొణ్డు
కోవిన్దనెన్ తోర్పే రెళ్తుతి

విత్తకన్ వేఙ్గడవాణ నెన్నుమ్
విళక్కినిల్ పుక వెన్నై వితిక్కిత్తియే.

టీక: నల్+నఱు=మంచిసువాసన కల్గించు, మత్త= మలర్= ఉమ్మెత్త పూలను, మురుక్కమలర్= మోదుగు పూవులను, కొణ్డు= (కై) కొని, ముప్పోతు= ముప్పొద్దులను,ఉన్= నీ, అడి= చరణములందు, వణఙ్గి= నమస్కరించి, తత్తువమ్+ఇలి= (ఈయన) సత్యము తప్పిన వాడు, ఎన్రు= అని, (తలచి) నెఞ్జు=ఎద, ఎరిన్దు=మండి, వాశకత్తు= వాక్కుతో గూడ, అళిత్తు= పలికి, ఉన్నై= నిన్ను, వైతిడామే= (ఇతరులను) నిందింపకుందునట్లు, కొత్తు= (గుత్తు) గుత్తులుగా, అలర్= వికసించిన, పూ=పూవుల, కణై= బాణములందు, తొడుత్తు+ కొణ్డు=సంధానించి, కోవిన్దనెన్నతు= గోవిందుడను, ఓర్= ఒక, పేర్= పేరును, ఎళుతి= (మనస్సున) వ్రాసికొని, విత్తకన్= విస్మయకరుడగు, వేఙ్గడవాణన్= తిరుమలకు నిర్వాహకుడు, ఎన్ను= అనబడు, విళక్కినిల్= దీపమున (ఉజ్జ్వలుడైన రంగనాథుని) పుక= (నేను) చేరునట్లు, ఎన్నై= నన్ను, వితిక్కిత్తియే= కల్పింప (చేయ) వలెను.

వివ: ఓ కామదేవా! నీ కిష్టమైన ఉమ్మెత్త పుష్పములను, మోదుగు పూవులను సంపాదించి ముప్పొద్దుల నీ చరణములను పూజించుచు నిన్నే శరణుజొచ్చి ప్రార్థించుచున్న నేను నీ నిర్దయ నుద్ఘోషింపకుండునట్లు నన్ను దయ చూడుము. నెఱవిచ్చిన పద్మము, అశోకము, మామిడి, మల్లె, నల్లగలువ అను పుష్పబాణములను విల్లున బూన్చి గోవిందనామమును మదిలో ధరించి వేంకటనాథుడను దీపమున నన్నైక్యము గావింపుము.

4. **శువరిల్ పురాణ నిన్ పేరేఴుది**
చ్చుఱవనఙ్ కొడిక్కళుమ్ తురఙ్గళుమ్,
కవరిప్పిణాక్కళుమ్ కరుప్పువిల్లు

ఙాట్టిత్తన్దేన్ కణ్డాయ్ తామతేవా,
అవరైప్పి రాయ న్దొడఙ్గియెన్ఱు
మాతరిత్తెళున్దవెన్ తడములైకళ్,
తువరైప్పినానుక్కే శఙ్గఱ్పిత్తు
త్తొ తువైత్తేనొల్లై విత్తిక్కిత్తియే.

టీక: పురాణ= (ఉపకారకుడుగా) పురాణ ప్రసిద్ధుడవగు, కామదేవా మదనా! శువరిల్= గోడలమీద, నిన్= నీ యొక్క, పేర్= పేరు (ల)ను, ఎళుతి= వ్రాసి (తర్వాత) శుఱవన= సొరచేపలు అను, నల్= మంచి, కొడిక్కళుమ్= ధ్వజపటములను, తురఙ్గఙ్గళుమ్= గుఱ్ఱములను, కవరి= కబరి (చామర) ధారిణులగు, పిణాక్కళుమ్= స్త్రీలను, కరుప్పువిల్లుమ్= చెఱుకు విల్లును. కాట్టి+ తన్దేన్కాణ్డాయ్= నీకు చూపినాను గదా! అవరైప్పిరాయమ్ తొడఙ్గి= బాలప్రాయమునుండి, ఎన్ఱుమ్= సదా, ఆతరిత్తు= (వారినే) ఆదరించి, ఎళున్ద= పెరిగిన, ఎన్= నా, తడమ్= బలసిన, ములైకళ్= స్తనములను, తువరై పినానుక్కే= ద్వారకాధిపతి (కృష్ణుని) కే, శఙ్గల్పిత్తు= సంకల్పించుకొని, తొళుతువైత్తేన్= నమస్కరించినాను. (కాన) ఒల్లై= శీఘ్రముగా, విత్తిక్కిత్తి= (నేను కృష్ణుని చేరునట్లు) చేయుము.

వివ: చిరకాలముగ నా కుపకరించు కామదేవ! గోడలపై నీ పేర్లు వ్రాసి నీ రథమునకై మీనధ్వజమును, గుఱ్ఱములను, చామర గ్రాహిణులగు స్త్రీలను, చెఱకు విల్లును సమర్పించినాను. బాల్యమునుండి ఆ గోపాలకృష్ణుని కొంటెచేష్టలనే తలచుకొని పొంగుచున్న నా స్తనములను ద్వారకాపతికే యర్పించికొన్నందున నా కోరిక తీర్చుమని నీకు నమస్కరించున్నాను.

**5. వానిడై నా ళుమవ్వానవర్క్కు
మఱైయవర్ వేళ్వియిల్ వకుత్తనవి,
కానిడై త్తిరివతోర్ నరి పుకున్దు
కడప్పతు మోప్పతుమ్ శెయ్వతొప్ప,
ఊనిడైయా ళి శఙ్గుత్తమత్కెన్ఱు
వున్నిత్తెళున్ద వెన్తడములైకళ్,
మానిడర్ క్కెన్ఱు పేచ్చుప్పడిల్
వా ళకిల్లేన్ కణ్డాయ్మన్మతనే.**

టీక: మన్మతనే= ఓ మన్మథుడా, వానిడై= స్వర్గమున, వాళుమ్ =ఉండునట్టి, ఆ= ఆ(విలక్షణులైన) వానవర్= దేవతలకొరకై మఱైయవర్= విప్రులు వేళ్వియిల్= యాగములందు, వకుత్త= అర్పించిన, అవి= హవిస్సును, కానిడై= కానలో, తిరివతు= తిరుగు, ఓర్= ఒక, నరి= నక్క, పుకున్దు=(లోన) ప్రవేశించి, కడప్పతుమ్= కాలదన్నుటయును, మోప్పతుమ్= మూచూచుట యును, శెయ్వతొప్ప= చేయునట్లు, ఆళి= చక్రమును, శఙ్గు= శంఖము, ఊనిడై= (తన) శరీరమున (దాల్చిన), ఉత్తమర్క్కు= (పురుషులలో) ఉత్తమునికే, ఎన్ఱు= అని, ఉన్నిత్తు+ఎళున్ద= నిశ్చయించుకొని యున్న, ఎన్= నా, తడమ్= విజృంభించిన, ములైకళ్= స్తనములు, మానిడవర్క్కు ఎన్ఱు= మనుష్యులకు (భోగ్యము) లను, పేచ్చు= మాల, పడిల్= (చెవిని) పడినచో, వాళకిల్లేన్= జీవింపలేను, కణ్డాయ్= సుమా!

వివ: ఓ కామదేవా! బ్రాహ్మణోత్తములు వేదమంత్రములతో యాగములందు దేవతలకు సమర్పించిన హవిస్సును అడవిలో ఒక నక్క మూర్కొనినచో అది వ్యర్థమగునట్లే, శంఖచక్రములను దాల్చిన యా రంగనాథునకొక్కనికే యనుభవయోగ్యము లయిన నా పయోధరములు మనుష్యోపభోగ్యము

లగును అను పాపపుమాట యెన్నడును నా చెవిని పడకుండు గాక! అట్లే జరుగునేని నాకు ప్రాణాపాయము సంభవించుట సహజము. (తప్పదు)

6. ఉరు వుడైయా రిళైయార్కళ్ నల్లా
రోత్తువల్లార్క ళైక్కొణ్డు వైకల్
తెరువీడై యెదిర్కొణ్డు పఙ్గునినాళ్
తిరున్దనే నోత్కిన్నేన్ కామతేవా,
కరువుడై ముకిల్వణ్ణన్ కమలవణ్ణ
కరు విళై పోల్ వణ్ణన్ కమల వణ్ణ
త్తిరువుడై ముకత్తినిల్ తిరుక్కణ్గళాల్
తిరున్దవేనోక్కె నక్కరుళ్ కణ్డాయ్.

అర్థ: ఉరు + ఉడైయార్= రూపవతులు, ఇళైయార్ కళ్= నవయువతులు నయి, నల్లార్= సత్ప్రవర్తన గల, ఓక్తు= (కామతంత్రము) అభ్యసించి, వల్లార్కై+ కొణ్డు= అనుష్ఠింపగలవారిని మున్నిడుకొని, వైకల్= పగలంతయు, తెరువిడై= (నాప్రియుడు) వచ్చు మార్గమున, ఎతిర్కొణ్డు= ఎదురుగా వెళ్ళి, పఙ్గునినాళ్= ఫాల్గున మాసమున, తిరున్ద= శ్రద్ధగా, నోక్కిన్నేన్= (నోము) నోచితిని, కరువుడై= జలపూర్ణమైన, ముకిల్= మొగిలును బోలిన, వణ్ణన్= వర్ణము గలిగి, కాయా= అవిసిపూవు వంటి, వణ్ణన్= నైగనిగ్యముతో కరువిళైపోల్= ఒక అడవి పూవువంటి, వణ్ణన్= (శరీర) వర్ణము గల నా స్వామి, కమలమ్= ఎఱ్రదామరను పోలిన, వణ్ణమ్= రంగువంటి తిరువడై= కాంతి గల ముకత్తినిల్= వదనమందలి, తిరుక్కణ్గళాల్= నేత్రద్వయముతో, తిరున్ద= చక్కగా, నోక్కు= ప్రత్యేకముగా కటాక్షించునట్లు, ఎనక్కు= నా విషయమున, అరుళ్కణ్డాయ్= కృప చేయుమా!

వివ: ఓ కామదేవా! కామతంత్రము నెరిగిన నవయువతులను మున్నిడు కొని ప్రతినిత్యము వీధులను శుభ్రపరచి నిన్ను గూర్చిన యుత్సవమును

ఫాల్గుణమాసమున ప్రత్యేకించి శ్రద్ధతో చేయుచున్నాను, నీలమేఘాభ దేహుడై అతసీ కుసుమసమ మృదుగాత్రుడైన ఆ శ్రియఃపతి తన వదనపద్మమందు ప్రకాశించు విలోచనద్వయముతో నాపై కటాక్షమును పరపునట్లు నన్ను నీ ననుగ్రహింపుమా!

7. కాయుడై నెల్లొడు కరుమ్బుమైత్తు
క్కట్టి యరిశి యవ లమైత్తు,
వాయుడై మఱైయవర్ మన్దిరత్తాల్
మన్మతనే యన్నైవణఙ్గుకిన్ఱేన్,
తేశమున్నళన్దవన్ తిరివిక్కిరమన్
తిరుక్కైకళాలెన్నై త్తీణ్డుమ్వణ్ణమ్,
శాయుడై వయిఱుమెన్ తడములైయు
న్దరణియిల్ తలైప్పుకழ தరక్కిత్తియే.

టీక: మన్మతనే= మదనా, కాయ్+ఉడై+నెల్+ఒడు= రుచికరమగు వ్రీహిగుచ్ఛము (వరివెన్నుల)తో గూడ, కరుమ్బు= చెరకు గడను, అమైత్తు= సమర్పించి (దానితో పాటు), కట్టి= చెరుకు బెల్లమును, అరిశి= పచ్చిబియ్యమును, అవల్= అటుకులును, అమైత్తు= ఆరగింపు చేసి, వాయ్+ఉడై=మంచికంఠ(స్వర)ముగల, మఱైయవర్= (కామ శాస్త్రవేత్తలగు) ద్విజులయొక్క, మన్దిరత్తాల్= మంత్రము(ల)తో ఉన్నై=నిన్ను, వణఙ్గుకిన్ఱేన్= ఆశ్రయించుచున్నాను, మున్= మున్ను, తేశమ్= దేశ(లోక)ము(ల)ను, అళన్దనన్= (శ్రీచరణములతో) కొలిచిన, తిరువిక్కిరమన్= త్రివిక్రమ నామముతో నొప్పారు శ్రీకృష్ణుడు, ఎన్= నాయొక్క, శాయ్+ఉడై= కాంతిగల, వయిఱుమ్= ఉరమును, ఎన్=నా, తడైములైయుమ్= విశాలము అయిన స్తనములను, తిరు+కైకళాల్ (తన) శ్రీహస్తములతో, తీణ్డుమ్వణ్ణమ్=

స్పృశించునట్లుచేసి, తరణియిల్= (ఈ) ధరణిలో, తలై+పుకళ్= నిలచి యున్న కీర్తిని, తరక్కిత్తి= (నేను పొందునట్లు) అనుగ్రహింపుమా!

వివ: ఓ మదనా! రుచిగల ధాన్యమును, చెఱకుగడను, పచ్చిబియ్యమును అటుకులును బెల్లముతో కలిపి నీకు సమర్పించి కామతంత్ర నిపుణు లగువారు తన్మంత్రఘోషలతో కీర్తించుచుండగా నిన్ను నే నారాధించు చున్నాను. పూర్వము భూమ్యాకాశములను శ్రీచరణములతో నాక్రమించి తన విక్రమము నెరుకపరచిన శ్రీకృష్ణుడు నా గాత్రమును, స్తనములను తన శ్రీకరములతో పరామర్శించునట్లు చేసి యీ పుడమిపై నా కీర్తిని వృద్ధి చేయుమా!

8. మాశుడై యుడమ్బొడు తలైయులఱి
వాయ్ప్పుఱమ్ వెళుత్తొరుపోతుముణ్డు
తేశుడై త్తిఱలుడైక్కామతేవా
నోఱ్కిన్ఱ నోన్బినై క్కుఱిక్కొళ్ కిణ్డాయ్
పేశువతొన్డు ణ్డిజ్గెమ్బెరుమాన్
పెణ్ మైయై త్తలైయుడైత్తాక్కుమ్వణ్ణమ్,
కేశవనమ్బియై క్కాల్పిడిప్పా
ళెన్ను మిప్పేఱెన క్కరుళ్ కణ్డాయ్,

టీక: తేశు+ ఉడై=తేజస్సును, తిఱల్+ఉడై= వైభవమునుగల, ఎమ్+ పెరుమాన్= మాకు స్వామి యైన, కామతేవా= ఓ మన్మథా, మాశు+ఉడై= మాలిన్యముగల, ఉడమ్బు+ఒడు=శరీరముతో, తలై=తల (వెంట్రుకలు), ఉలఱి= విరియబోసుకొని, వాయ్+ పుఱమ్= అధరోష్ఠములు, వెళుత్తు= తెల్లబడి(పాలిపోగా), ఒరుపోతు, = ఒక్క ప్రొద్దు, ఉణ్డుమ్= భుజించి, నోఱ్కిన్ఱ= నోచునట్టి, నోన్బినై= ఈ నోమును, కుఱిక్కొళ్కణ్డాయ్= నీవు

జ్ఞప్తిలో నుంచుకొనదగును సుమా! ఇజ్గు= ఇప్పుడు, (నీకు) పేశువతు= చెప్పదగినది, ఒన్డు= ఒకటి, ఉణ్డు= కలదు, పెణ్మై= (నా) నత్త, తలై+ ఉదైత్తాక్కుమ్వణ్ణమ్= పరాకాష్ఠ పొందునట్లుగా, కేశవన్= కేశి (యను రాక్షసు)ని నిరసించిన, నమ్బియై= (కల్యాణగుణములతో) పూర్ణుడగు వానికి, కాల్ పిడిప్పాళ్= (ఈమె) పాదసేవ చేయునది, ఎన్నుమ్= అను, ఇప్పేఱు= ఈ పురుషార్థమును, ఎనక్కు= నాకు, అరుళ్కణ్డాయ్ =కృపచేయుమా!

వివ: దూరమున నున్న ప్రేయసీ ప్రియులను సంఘటిత పరుపగల రూప సంపద గలిగిన ఓ కామదేవా, మాసిన యొడలితో జుట్టు విరియు బోసుకొని పెదవులు పాలిపోగా ఒంటిపూట భుజించుచు నే ననుష్ఠించుచున్న యీ నా తపోవిధానము నవధరింపుము. ఇపుడు నిన్ను ప్రార్థించున దొక్కటే! "కేశవుని పాదసంవాహన కైంకర్యమను పరమ పురుషార్థమం దీమె మిక్కిలి యభినివేశము గలది సుమా" యను ప్రథను నీవు నాకు కల్గించిన జాలును.

9. **తొழுతుముప్పోతు మున్నడి వణజ్గి**
తూమలర్ తూయ్తొழுతేత్తుకిన్డేన్
పழுతిన్డిప్పాఱ్కడల్ వణ్ణనుక్కే
పణిశెయ్దు వాழ பెఱావిడిల్ నాన్,
అழுతழு తలమ ర్న్దమ్మా వழుజ్గ
వాత్తవు మతువునక్కు తైక్కు జ్గణ్డాయ్,
ఉழுవ తోరెరుత్తినై నుకజ్గొడు పాయ్
న్దూట్ట మిన్డి త్తురన్దా లొక్కుమే.

టీక: ముప్పోతుమ్= ముప్పొద్దులను, తొళుతు= ప్రణామపూర్వకముగా, వణజ్గి= ఆశ్రయించి, ఉన్= నీ, అడి= పాదములందు, తూ= పరిశుద్ధమైన, మలర్= పుష్పములను, తూయ్= సమర్పించి తొళుతు= సేవించి, ఏత్తుకిన్డేన్

= స్తుతించుచున్నాను. నాన్=నేను, పార్= భూమిని చుట్టిన, కడల్= కడలివంటి, వణ్ణనుక్కు= రంగుగలవానికి, పళుతు= కొఱత, ఇన్ఱి= లేకుండ, పణి= పని (సేవ), శెయ్తు= చేసి, వాళ+పెఱావిడిల్= ఉజ్జీవింప జాలనిచో, అళుతు+అళుతు= దుఃఖించి, అలమర్న్దు= విలపించి, అమ్మా= అమ్మా (అని ఆక్రోశించి) వళఙ్గ= సంచరింపగా, అతు= అది, ఉనక్కు= నీకు, ఆత్తవుమ్= మిక్కిలి, ఉఱైక్కుమ్‌కణ్డాయ్= అవద్యావహ మగును సుమా, ఉళువతు= దుక్కి దున్నునట్టి, ఓర్= ఒక, ఎరుత్తినై= ఎద్దును, నుకఙ్గొడు= కఱ్ఱదెబ్బలతో, పాయ్న్దు= తొలగ త్రోసి, ఊట్టమ్+ఇన్ఱి= మేత లేకుండ, తుఱన్దాల్ = బాధించినపనితో, (నిన్నాశ్రయించి గూడ విఫల నగుట). ఒక్కుమ్= సమానము (అగును) (ఆ యెద్దును బాధించినట్లే అగును.)

వివరణ: త్రిసంధ్యలందును నిన్ను ప్రణామ పూర్వకముగా ఆశ్రయించి నీ చరణ కమల ద్వయమున పరిశుద్ధమగు పుష్పములను సమర్పించి నిన్ను అర్చించుచున్నాను. భూమిచుట్టును వ్యాపించిన సముద్రమువంటి దేహవర్ణము గల యా శ్రియఃపతికి కొఱత లేకుండ కైంకర్యము చేసి నే నుజ్జీవింప జాలనిచో పనవిపనవి పలవించుచు అమ్మాయని ఆక్రోశించుచు నేను తిరిగినచో అది నీకే పాతకాపాదక మగును. తేపవళ్లు దుక్కిదున్నుట మొదలగు పనులతో తనకు సేవచేయు నొక ఎద్దును, కఱ్ఱతో చితుకమోది, మేత వేయకుండ బాధించిన యజమాని వంటివాడవే నీవును కాగలవు సుమా!

10. కరుప్పువిల్ మలర్కణై క్కా మవేళై
క్కழலిణై పణిన్దఙ్గోర్ కరియలఱ
మరుప్పిన్నై యొశిత్తు ప్పుళ వాయ్ పిళన్ద
మణవణ్ణ ఱ్ఱెన్నైవ కుత్తిడెన్ఱు

పొరుప్పన్న మాడమ్ పొలిన్దు తోన్ఱుమ్
పుతువైయర్ కోన్ విట్టుశిత్తన్ కోతై
విరుప్పుడై యిన్తమిళ్ మాలై వల్లార్
విణ్ణవర్ కో నడి నణ్ణువ రే.

ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్.

టీక: కరుప్పు= చెఱకు, విల్= వింటివి, మలర్= పూవులను, కణై= బాణములను, (కలిగి యుండి) కామమ్= (చేతనులను) కామమున ముంచునట్టి, వేళై= మన్మథునియొక్క, ఇణై= జత గలసిన, (పరస్పర సాదృశ్యముగల) కళల్= (వీరకటకాలంకృత) పాదములకు, పణిన్దు= ఎరగి, అఙ్గు= అక్కడ (కంసుని వాకిట) నున్న, ఓర్=అక (అద్వితీయమైన), కరి= (కువలయాపీడ) గజము. అలఱ= ఆక్రోశించునట్లు, మురిప్పినై=(దాని) దంతమును, ఒశిత్తు= విఱచినట్టియు, పుళ్= (బకాసుర డను) పక్షియొక్క, వాయ్=నోటిని, పిళన్ద= చీల్చినట్టియు, మణి వణ్ణర్క్కు= నీలమణినిభగాత్ర వర్ణు డగు శ్రీకృష్ణునితో, ఎన్నై= నన్ను, వకుత్తిడు= చేర్పుము, ఎన్ఱు= అని పొరుప్పు+అన్న= కొండలతో సమమగు, మాడమ్= మేడలు, పొలిన్దు= సమృద్ధమై, తోన్ఱుమ్= తోచు (కానుపించు) నట్టి, పుతువైయర్= శ్రీవిల్లిపుత్తూర నున్నవారికి, కోన్= నిర్వాహకులగు, విట్టుశిత్తన్= విష్ణుచిత్తుల (కుమార్తె) కోతై= గోదయొక్క విరుప్పు ఉడై= దృఢాభినివేశము కారణముగా ఉద్భవించిన, ఇన్= శ్లాఘ్యమైన, తమిళ్మాలై= ద్రావిడ సూక్తిమాలికను, నల్లార్= (గానముచేయ) వలతులు, విణ్ణవర్= నిత్యసూరులకు, కోన్= అధిపతి యగు సర్వేశ్వరుని, ఆడి= శ్రీచరణములను, నణ్ణువర్= సమీపింప గలరు.

వివ: ఇక్షుధనుస్సుతోను, కుసుమ సాయకములతోను, లోకమును కామమున ముంచునట్టి మన్మథునియొక్క పాదద్వయమును పూజించినది గోదాదేవి. కంసునివాకిటనున్న కువలయాపీడమను గజము యొక్క మదము నణచి దాని దంతముల నూడబెరికి బకాసురుని నోటిని చీల్చినవాడు శ్రీకృష్ణుడు. అట్టివానితో తన్ను చేర్చవలసినదిగా పర్వతోన్నత రమణీయము లగు భవన పరంపరతో నొప్పారు శ్రీ విల్లిపుత్తూరు కధిపతి యగు విష్ణుచిత్తుని పుత్రిక గోదాదేవి పరాభినివిష్టచేతస్కయై ద్రావిడ సూక్తిమాలికగా నీ దివ్యప్రబంధము పల్కినది. దీనిని రాగతాళయుక్తముగా గానము చేయువారు నిత్యసూరినిర్వాహకుడగు నా శ్రియఃపతియొక్క శ్రీచరణములను తప్పక చేరుకొందురు.

ఆండాళ్ శ్రీచరణములే శరణము

***

రెండవ తిరుమొళి (దశకము) నామమాయిరమ్

అవతారిక: గోదాదేవి వ్రేపల్లెలో గోపికలతో కలసి ఇసుకతో బొమ్మరిండ్లు కట్టుకొని వినోదించుచున్నట్లును శ్రీకృష్ణుడు వచ్చి వాటిని భగ్నము చేయబోగా వద్దని యామె వారించుచున్నట్లును ఈ దశకమున వర్ణితము.

***1. నామమాయిర మేత్త నిన్ఱ**
నారాయణా, నరనే, యున్నై
మామి తన్ మకనాక ప్పెత్తా
లెమక్కు వాతై తవిరుమే,
కామన్ పోతరుకాల మెన్ఱు
పఙ్గునినాళ్ కడై పారిత్తోమ్
తీమై శెయ్యుమ్ శిరీతరా!
వెఙ్గళ్ శిత్తిల్ వన్దు శితైయేలే.

టీక: ఆయిరమ్= వేయి, నామమ్= (తిరు) నామములను, ఏత్త= నుతింపదగినట్లు, నిన్ఱ= (పరమపదమున) నిలిచియున్న, నారాయణా= నారాయణా!, నరనే = (ఆశ్రితులకై ధశరథకుమారుడుగ నవతరించిన) నరుడా, మామి= (మా) అత్త (యశోదాదేవి), ఉన్నై= నిన్ను, తన్మకన్+ ఆక+తన పుత్రుడుగా, పెత్తాల్, = పొందినను, ఎమక్కు=మాకు, వాతై= బాధ (ల) నుండి, తవిరుమే= తప్పించుకొన నగునా? కామన్= కాముడు (వసంతఋతవు), పోతరుకాలమ్= వచ్చు కాలము, ఎన్ఱు= అని, పఙ్గునినాళ్= ఫాలుణమాసదినములలో, కడై= ఆతని మార్గమును, పారిత్తోమ్= అలంకరించుచున్నాము. తీమై= అపకారము శెయ్యుమ్= చేయునట్టి, శిరీతరా= ఓ శ్రీధరా. ఎఙ్గళ్= మా యొక్క శిత్తిల్= (ఇసుకతో

కట్టుకొన్న) బొమ్మరిండ్లను, వన్దు= (నీవు) వచ్చి శితైయేల్= పాడుచేయకుము.
వివ: సహస్రనామములలో నుతింపబడు ఓ నారాయణా! ఆశ్రిత రక్షార్థమై నరుడుగా నవతరించిన దశరథరాజనందనా! మా అత్త యశోద నిన్ను తన కన్నయ్యగా పొంది బ్రహ్మానందపడుచున్నను మాకు మాత్రము బాధలు తప్పలేదు గదా! వసంతకాలము సమీపించు చున్నదని ఫాల్గున మాసములోనే మే మాతడు వచ్చు మార్గమును సైకతభవనాదులతో అలంకరించు చున్నాము. కాన ఓ శ్రీకృష్ణా! మా బొమ్మరిండ్లను పాడు చేయకుమా!

2. **ఇన్ఱు ముత్తుమ్ ముతుకు నోవ**
విరు న్దిళైత్త విచ్చి త్తిలై
నన్ఱు జణ్ణుఱ నోక్కి నాజ్గళు
మార్వన్దనై త్తణికిడాయ్
అన్ఱు పాలక నాకి యాలిలై మేల్
తుయిన్ఱ వెమ్మాతియాయ్
ఎన్ఱు మున్ఱన క్కొజ్గళ్మే
లిరక్క మెళ్ళాత తెమ్బావమే.

టీక: ఇన్ఱుముత్తుమ్= ఈ రోజంతయును, ముతుకు= నడుము, నోవ= నొప్పి పుట్టునట్లు, ఇరున్దు,= (ఏకాగ్రచిత్తముతో) ఉండి, ఇళైత్త= కష్టపడి చేసిన, ఇ+చితిలై= ఈ చిట్టిండ్లను, నాజ్గళుమ్= మమ్ములను గూడ, నన్ఱు= బాగుగ, కణ్= కన్నులతో, ఉఱ= గాఢముగా, నోక్కి= కటాక్షించి, ఆర్వన్దన్నై= (మా) ఆశను, తణికిడాయ్= తృప్తిపరుపవలెను సుమా! అన్ఱు= అపుడు (మహాప్రళయ కాలమున) పాలకన్ + ఆకి= బాలకుడవై, ఆల్ + ఇలైమేత్= (ఒక) మఱ్ఱిఆకుమీద, తుయిన్ఱ= యోగ నిద్రతో (నుండిన), ఎమ్= మాకు, ఆదియాయ్= ఆది (కారణభూతుడు) ఐనవాడా, ఉన్ఱనక్కు= నీకు,

ఎజ్గళ్మేల్= మా విషయమున, ఎన్రుమ్= సదా, ఇరక్కమ్= కృప (యనునది). ఎళాతతు= ఉండకపోవుట, ఎమ్= మా, పావమే= పాపమే (గదా!)

వివ: ఈ రోజంతయు నేనును మా సఖులమును ఎంతో శ్రద్ధతో ఈ చిట్టిండ్లు నిర్మించినాము. వీనిని మమ్ములను గూడ గాఢముగా కటాక్షించి మా ఆశను నీవు నెరవేర్పక తప్పదు సుమా! ఆ నాడు ప్రళయకాలమున ఒక చిఋపాపడవై క్షీరార్ణవమున మఱ్ఱియాకుపై పవళించి యోగనిద్రలో నుండి చరాచర జగత్తును సృష్టించిన స్వామీ! నీకు మామీద కృపలేక పోవుటకు మా పాపమే కారణము సుమా!

3. **కుణ్డు నీరుఱై కోళరీ, మతయానై**
కోళ్ విడత్తా యున్నై
క్కణ్డు మాలుఋవోజ్గళై
క్కడైక్కణ్గళాలిట్టు వాతియేల్
వణ్డల్ నుణ్ మణల్ తెళ్ళి యామ్
వళైక్కైకళాల్ శిరమప్పట్టోమ్
తెణ్ణిరై క్కడ ల్పళ్ళియా యెజ్గళ్
శిత్తిల్ వన్దు శితైయేలే.

టీక: కుణ్డు= అగాధ మగు, నీర్= (సాగర) నీరమున, ఉఱై= వసించువాడా, కోళ్= పరాక్రమము గల, అరి= హరి (సింహమును) బోలినవాడా, మతమ్, = మదించిన, యానై= గజేంద్రునకు కలిగిన, కోళ్= బాధను, విడుత్తాయ్= పోగొట్టినవాడా, ఉన్నై= నిన్ను, కణ్డు= కని (చూచి) మాలుఋ వోజ్గళై= ఆశించు మమ్ము, కడై+కణ్గళాల్+ఇట్టు= కటాక్ష వీక్షణముచే, వాతియేల్= బాధింపకుమీ, యామ్= మేము, వణ్డల్ = వండుమట్టిలోని, నుణ్= సూక్ష్మమైన, మణల్= ఇసుకను, తెళ్ళి= ఏఱి (తెచ్చి), వళై= వలయములుగల,

కైకళాల్= చేతులతో, శిరమమ్+పట్టోమ్= శ్రమపడినాము, తణ్= స్వచ్ఛమైన, తిరై= అలలు గల, కడల్= (పాల) కడలిని, పళ్ళియాయ్= ప్రక్కగా గల స్వామీ, ఎజ్గళ్శిత్తిల్ వన్దుశతైయేల్= మా చిట్టిండ్లు వచ్చి పాడు చేయకుమా.

వివ: క్షీరసాగరతరంగశీకరాసారతారకితచారుమూర్తీ, నరహరివై హిరణ్యకశిపుని శిక్షించి, నాడు ప్రహ్లాదుని రక్షించినావు గదా! మొసలి కోఱలకు జిక్కిన గజేంద్రుని కాపాడినావు గదా! నేత్రాంజలులతో త్వదీయముఖ కమలామృతమును సదా పానముచేయ నాశించు మా కా భాగ్య మనుగ్రహింపుమా. అది లేకుండ చేసి మమ్ము బాధ పెట్టకుము స్వామీ! మట్టిలో కలసిపోయిన సన్నయిసుక తెచ్చి గాజులు ధరించిన సుతిమెత్తని మా చేతులతో వీనిని నిర్మించుటకు చాల శ్రమపడినాము. పాలకడలిని పవ్వళించిన స్వామీ! మా చిట్టిండ్లు పాడు చేయకుమా!

4. పెయ్యు మాముకిల్ పోల్వణ్ణా వున్దన్
పేచ్చుమ్ శెయ్కైయు మెజ్గళై
మైయలేత్తి మయక్క వున్ముకమ్
మాయమన్దిరన్దాన్ కొలో
నొయ్యర్ పిళ్ళైక ళెన్బత ఱ్కున్నై
నోవ నాజ్గ ళురైక్కిలోమ్
శెయ్యతామరైక్కణ్ణినా యెజ్గళ్
శిత్తిల్ వన్దు శితైయేలే.

టీక: పెయ్యుమ్= వానకురియు, మా= గొప్ప= (నల్లని) ముకిల్ పోల్= మేఘమును బోలిన, వణ్ణా= వర్ణము గల శ్రీకృష్ణా, ఉన్దన్= నీ, పేచ్చుమ్= మాటలును, శెయ్కైయుమ్= చేతులును, ఎజ్గళై= మాకు, మైయల్+ఏత్తి= పిచ్చి యెక్కించి, మయక్క= మతి చెఱుపుటకు, ఉన్= నీ, ముకమ్= ముఖము,

మాయమన్దిరన్దాన్ కొలో= గారడివాని మంత్రమా యేమి! శెయ్యతామరై= కెందామరను బోలిన, కణ్ణినాయ్= కన్నులు గల స్వామీ! నొయ్యర్= (వీరు మగుల) ముగ్ధలగు, పిళ్ళైకల్= బాలికలు, ఎన్బతఱ్కు= అనుటకు, నాఙ్గళ్= మేము, ఉన్నై= నిన్ను, నోవ= బాధపడునట్లు, ఉరైక్కిలోమ్= పిలుచుచున్నాము, ఎఙ్గళ్శిత్తిల్ వన్దుశితైయేల్= మా చిట్టిండ్లు వచ్చి పాడు చేయకుము.

వివ: వర్షుకమేఘము బోలిన శరీరనైల్యము గల ఓ కృష్ణా! నీ మాయ మాటలును, మాయపనులును మాకు మతి చెఱపుచున్నవి. చూడగా నీ ముఖమున ఇంద్రజాలమహిమ యేమైన నున్న దేమో యనిపించుచున్నది. నిన్ను మేమెంత బాధపెట్టుచున్నను నీవు మమ్ములను ముగ్ధలనుగా తలచి మా చిట్టిండ్లు ధ్వంసము చేయకుమా!

5. వెళ్ళైమాణ్ మణల్ కొణ్డు శిత్తిల్
విశిత్తిరప్పడ, వీతియాయ్
తెళ్ళి నాఙ్గళి *ఝై*త్తకోల
మ*ళి*త్తియాకిలుమ్, ఉన్దన్ మేల్
ఉళ్ళమోడి యురుకిలల్లా
లురోద మొన్దు మిలో ఙ్గణ్డాయ్,
కళ్ళమాతవా కేశవా
వున్ ముకత్తన కణ్గళల్లవే.

టీక: శితిల్త్= చిట్టిండ్లలో, శిత్తిరప్పడ= విలక్షణముగా, వెళ్ళై= తెల్లని, నుణ్= సూక్ష్మమైన, మణల్కొణ్డు= ఇసుకతో, తెళ్ళి= తీరుగా, వీతివాయ్= వీథిలో, నాఙ్గళ్= మేము, ఇరీళైత్త= ఇడిన, కోలమ్= ముగ్గును, అళిత్తాయ్+ఆకిలుమ్= పాడు చేసినను, ఉన్దన్మేల్= నీ విషయమున, ఉళ్ళమ్= (మా) ఉల్లము,

ఓడి= వెళ్ళి, ఉరుకల్= అల్లాల్= ద్రవీభూతహృదయులము అగుటతప్ప, ఒన్ఱుమ్= ఎంతమాత్రమును, ఉరోదమ్+ఇలోమ్+కణ్డాయ్= రోషము కలవారము కాము సుమా! కళ్ళమ్= కృత్రిమ స్వభావము గల, మాతవా= మాధవా, కేశవా= కేశవా, ఉన్= నీ, ముకత్తన= ముఖమున నున్నవి, కణ్గళ్+అల్లవే= కన్నులు కావా?

వివ: ఓ మాధవా! కేశవా! మేము రాజమార్గమున అందముగా తీర్చి దిద్దిన ముగ్గులు నీవు పాడు చేసినను నీ సౌశీల్యాదులను సదా స్మరించుటచే మా హృదయములు ద్రవించుచునే యుండును. అంతేగాని నీపై మాకు కోపము రాదు. మా సైకత భవనములను కుతూహలముతో ఎట్లు చూడ లేకపోతివో తెలియుకున్నది. నీ మొగమున నున్నవి కన్నులు కావా యేమి?

6. **ముత్తిలాత పిళ్ళైకళోమ్ ములై**
పోన్దిలాతోమై, నాడోరుమ్
శిత్తిల్ మేలిట్టుక్కొణ్డు నీ
శిఱితుణ్డు తిణ్ణననామెతు
కత్తిలోమ్, కడలైయడై
త్తఱక్కర్ కులఙ్గళై ముత్తవుమ్
శెత్తు, ఇలఙ్గైయై ప్పూశలాక్కియ
శేవకా ఎమ్మైవాతియేల్

టీక: కడలై= సాగరము, అదైత్తు= బంధించి, అరక్కర్= రాక్షసుల యొక్క కులఙ్గళై= కులములను, ముత్తవుమ్= మొత్తముగా, శెత్తు= మట్టు పెట్టి, ఇలఙ్గైయై= లంకను, పూశల్= యుద్ధ మయముగా, ఆక్కియ= చేసిన, శేవకనే= వీరుడా, ముత్తు+ఇలాత= మూఢతపోని, పిళ్ళైకళోమ్= బాలికలమై, ములై= స్తనము (లైనను), పోన్దిలాతోమై= అంకురింపనిమ్ము, నాడోఱు=

దినమంతయును, శిత్తిల్ మేల్= చిట్టిండ్లమీద, ఇట్టు+కొణ్డు (ఒక వ్యాజమును) ఇడి, నీ= నీవు (చేసినపనికి) శిఱితు=(ఒక) అభి(ప్రాయము, ఉణ్డు= ఉండును, నామ్= మేము, అతు= అది, తిణ్ణన= తన్నగా, కత్తు+ఇలోమ్= తెలిసికొనలేకపోతిమి, ఎమ్మై= (కాన ఏమియు తెలియని) మమ్ము, వాతయేల్= బాధింపకుమా!

వివ: సీతాదేవిని తెచ్చుటకై సాగరుని బంధించి రాక్షసకులమును సమూలముగ ఛేదించి లంకను నామరూపములు లేకుండ చేసిన వీరాధి వీరుడా! దినమంతయు చిట్టిండ్లను ధ్వంసము చేయుట అను వ్యాజముతో నీవు చేసిన పనికి అర్థమేమో, వక్షోజములై తిన్నగా మొలకెత్తని అల్పవయుస్సు లో నున్న మాకెట్లు తెలియును! ఇట్టి మమ్ము బాధించిన నీ కేమి లాభము?

7. పేతమ్ నన్గఱివార్గళో డివై
పేశినాల్ పెరితిన్శువై,
యాతుమొ న్ఱఱియాతి పిళ్ళైకళోమై
నీనలి న్దెన్ పయన్,
ఓత మాకడల్వణ్ణా వున్
మణవాట్టిమారోడు శూழ ఱుమ్,
శేతుపన్దమ్ తిరుత్తినా యెజ్గళ్
శిత్తిల్ వన్దు శితైయేలే.

టీక: పేతమ్= (నీ సంభాషణలోని) భేద (మర్మ)మును నన్గు= బాగుగ, అఱివార్కళ్+ఓడు= తెలిసికొనగలిగినవారితో, ఇవై= ఈ మాటలు, పేశినాల్= పల్కినచో, పెరితిన్శువై= మిగుల బాగుండును. యాతు+ఒన్ఱుమ్ = ఏ విధమయిన భావమును, అఱియాత= ఎరుగని, పిళ్ళైకళోమై= బాలికలమయిన మమ్ము, నీ= నీవు, నలిన్దు= బాధించి(నచో). ఎన్పయన్=

ఏమి ప్రయోజనము? ఓతమ్= అలలుగల మా= (మహా) గొప్ప, కడల్= కడలిని పోలిన, వణ్ణా= వర్ణము గలవాడా! (ఇంకను మా చిట్టిండ్లు భగ్నము చేయక మాననిచో), ఉన్= నీ యొక్క, మణవాట్టిమారొడు= భార్యల మీద, శూళరుమ్= ఆన సుమా, శేతుపన్దమ్= సేతుబంధమును, తిరుత్తినాయ్= కట్టినవాడా, ఎజ్గళ్ శిత్తిల్ వన్దు శితైయేల్= మా చిట్టిండ్లు వచ్చి పాడు చేయకుమా!

వివ: కవయిత్రి మా చిట్టిండ్లు పాడు చేయవద్దని కోరగా, శ్రీకృష్ణుడు దాని కేదియో సమాధాన మిచ్చెను. అపు డామె యిట్లను చున్నది. ఈ మాటలు తెలిసినవారితో చెప్పుము. ముగ్ధలమైన మాకు చెప్పిన నేమి లాభము? మమ్ము బాధించిన నీ కేమి ప్రరీయోజనము? ఒక్క భార్యను తెచ్చుటకై కోతిమూకను వెంటనిడుకొని పోయి ఇసుకతోను రాళ్ళతోను సముద్రముపై సేతువు కట్టినావు గదా! నీకు వేడుక యైనచో వెళ్ళి దానిని పాడు చేసికొనుము. ఈ మారీ యిసుకయిండ్లను పాడుచేసిన నీ భార్యలపై యాన సుమీ!

8. వట్టవాయ్ చ్చిఱుతూతైయోడు
శిఱుశుళకుమ్ మణలు జ్కొణ్డు,
ఇట్టమా విళైయాడువోజ్గళై
చ్చిత్తి లీడఴి తైన్పయన్,
తొట్టుతైత్తు నలియే ల్కణ్డాయ్ శుదర్
చ్చక్కరమ్ కైయి లేన్దినాయ్,
కట్టియుమ్ కైత్తాలిన్నామై
యఱితియే కడల్వణ్ణనే.

టీక: శుడర్= (గొప్ప) తేజస్సు గల, శక్కరమ్= చక్రమును, కైయిల్= చేత, ఏన్దినాయ్= ధరించిన, కడర్= సముద్రము వంటి, వణ్ణనే= దేహవర్ణముగల వాడా! వట్టుమ్= వృత్తమైన (గుండ్రని), వాయ్= మూతి గల, శిఱు= చిఱు, తూతైయోడు= కలశముతో, శిఱు= చిన్న, శుళకుమ్= చేటయును, మణలుమ్= ఇసుకను, కొణ్డు= కైకొని, ఇట్టమా= ఇష్టము వచ్చినట్లు, విళైయాడు వోజ్గళై= ఆడుచున్న మా యొక్క, శిత్తిల్= (ఇసుకతో కట్టిన) చిట్టిండ్లను, ఈడళిత్తు= పాడుచేయబోకుమా, కైత్తాల్= నోటికి రుచి తప్పినచో, కట్టియమ్= బెల్లము కూడ, ఇన్నామై= రుచింపక పోవుట, అఱితయే= ఎరుగవా?

వివ: చక్రాయుధమును దాల్చి దుష్టశిక్షణ, శిష్టరక్షణలతో అప్రమత్తుడవై యుండు మా స్వామీ! చిన్న కలశమును, చేటయును ఉపయోగించుకొని యిసుకతో మేమంతో శ్రమించి బొమ్మరిండ్లు కట్టుకొన్నాము. అట్టివానిని చేతితో కొట్టియును, కాలితో తన్నియును పాడుచేసిన నీ కేమి లాభము? నీ వెంత గొప్పవాడవైనను నీ యీ కొంటె చేష్టలచే మాకు నీపై విరక్తియే కలుగుచున్నది సుమా!

"పైత్య దోషోదయంబున పరుషమైన జిహ్వకకు పంచదారయు చేదు గాదె!"

9. **ముత్తత్తూడు పుకున్దు నిన్ ముకజ్గాట్టి**
ప్పున్ ముఱువల్ శెయ్తు,
శిత్తిలో డెజ్గళ్ శిన్దైయుమ్
శితైక్క క్కడవైయో కోవిన్దా,
ముత్త మణ్ణిడమ్ తావి విణ్ణుఱ
నీణ్డళనుకొణ్డాయ్, ఎమ్మై

పృత్తి మెయ్ ప్పిణక్కిట్టక్కా
లిన్దప్పక్కమ్ నిన్టన రెన్శొల్లార్.

టీక: కోవిన్దా= ఓ గోవిందా, ముక్తత్తూడు= మా యేకాంతగోష్ఠిలో, పుకున్దు= ప్రవేశించి, నిన్= నీ, ముకమ్= ముఖమును, కాట్టి= చూసి, పున్ముఱువల్= మందహాసము, శెయ్తు= చేసి, శిత్తిల్+ఓడు= మా బొమ్మరిండ్లను, ఎఙ్గళ్= మా, శిన్దైయుమ్= (చింత) మనస్సును, శితైక్క+కడవైయో= బాధింప సమర్థుడవు గదా! ఇడమ్+మణ్= విశాల భూలోకమును, ముత్త=మిగిలిన లోకములను తావి= (శ్రీచరణములతో) కొలిచి, విణ్ణుఱ= పరమపదము వఱకు, నీణ్డు= పెరిగి, అళన్దు+కొణ్డాయ్= కొలిచినవాడా, ఎమ్మై= మమ్ము పత్తి= పట్టుకొని, మెయ్పిణప్పట్టిక్కాల్= (నీవు) కలసి కొన్నచో, ఇన్ద+పక్కమ్= ఈ పక్క, నిన్టవర్= నిలచిన (ఉన్న) వారు, ఎన్శొల్లార్= ఏమి యనరు?
వివ: నేనును నా చెలికత్తెలును నీ బాధ పడలేక రహస్య సమావేశములు జరుపుకొన జొచ్చినాము. కాని నీ వూరకుండలేదు. ఎట్లో మా గోష్ఠిలో చేరి మందహాసము చేయసాగినావు. దీనితో మా బొమ్మరిండ్లతో పాటు మా మనస్సులు గూడ పాడైపోయినవి. లోకములన్నియు నీ దివ్య శ్రీచరణములతో కొలిచిన స్వామీ! మాతో నిట్టి సమావేశములు జరిపినచో మా వారు మాపై అపవాదులు వేయక మానుదురా?

***10. శీతైవాయముత మణ్డా యెఙ్గళ్**
శిత్తిల్ నీశితైయే లెన్ఱు
వీతివాయ్ విళైయాడు మాయర్
శిఱుమియర్ మ లైచ్చొల్లై
వేతవాయ్ త్తొ ళ్ళి లార్కళ్ వాళ్ర్
విల్లిపుత్తూర్ మన్విట్టు శిత్తన్టన్

కోతై వాయ్ త్తమి ళ్ వల్లవర్
కుఱై విన్ఱి వైకున్దమ్ శేరువరే.

ఆండాళ్ తిరువడికళే శరణం

టీక: శీతై= సీతాదేవి యొక్క, వాయ్+అముతమ్= అధరామృతమును, ఉణ్డాయ్= ఆ స్వాదించినవాడా, నీ= నీవు, ఎఙ్గళ్= మా శిత్తిలై= బొమ్మరిండ్లను, శితైయేల్+ఎన్ఱు= పాడు చేయకుము అని, వీతివాయ్= వీథిలో, విళైయాడుమ్= ఆడునట్టి, ఆయర్ శిఱుమియర్= గోప బాలికలయొక్క, మళలై= ముగ్ధ మయిన, శొల్లై= పల్కులను, వేతమ్+వాయ్= వేదము (ఉచ్చరించు) ముఖములు గల, తొళిల్+ఆర్కళ్= (వైదిక) క్రియాశీలురు, (బ్రాహ్మణులు). వాళ్= నివసించు, విల్లిపుత్తూర్= శ్రీవిల్లిపుత్తూరుకు, మన్= ప్రధానుడైన, విట్టుశిత్తన్= విష్ణుచిత్తుని (పుత్రిక యగు), కోతై= ఆండాళు యొక్క, వాయ్= వాక్కు (నుండి వెలువడిన) వెలువడిన) తమిళ్= ద్రవిడ (భాషామయమైన యీ పదిని) వల్లవర్= (అభ్యసించు) సమర్థులు, కుఱైవు= ఇన్ఱి= (ఒక) కొఱత లేకుండ, వైకున్దమ్= వైకుంఠమును, శేర్వర్= చేరగలరు.

వివ: జనకజాధరామృతాస్వాద మత్తచిత్తుడా! మా బొమ్మరిండ్లు పాడు చేయకుమా! యని వీథిలో ఆడుకొనుచు పాడుకొన్న గోపికల ముగ్ధసూక్తు లివి. వేదమంత్రోచ్చారణచణులగు వైదికబ్రాహ్మణులకు నెలవగు శ్రీవిల్లి పుత్తూరుకు ప్రధాని శ్రీవిష్ణుచిత్తులు. వారి సుపుత్రి గోదాదేవి శ్రీముఖ కమలమునుండి వెలువడిన తమిళభాషలోని యీ పది పాశురములను అభ్యసించిన వారీ లోకమున ఎట్టికొరతయు లేకుండ సుఖించి యంత్యమున శ్రీ మహావిష్ణువుయొక్క పరమపదము నందగలరు.

ఆండాళ్ శ్రీచరణములే శరణము

***

మూడవ తిరుమొళి: కోళియళైప్పతన్

అవ: గోపికావస్త్రాపహరణగాథ యిందు వర్ణితము--

*1. **శ్లో॥ కోళియళై ప్పతన్ము న్నఙ్గుడైన్దు**
నీరాడువాన్ పోన్దోమ్
ఆళియన్ శెల్వనెళున్దా
నరవణైమేల్ కుళ్ళికొణ్డాయ్,
ఏళైమై యాత్తవుమ్ పట్టో
మినియెన్ఱుమ్ పొయ్కైక్కు వారోమ్
తోళియుమ్ నానుమ్తొళుతొమ్
తుకిలై ప్పణిత్తరుళాయే

టీక: అరవణైమేల్= ఆదిశేషునిపై, పళ్ళికొణ్ణాయ్= నిద్రించుస్వామీ, కుడైన్దు= మునిగి, నీరాడువాన్= నీరాడు (స్నానముచేయు) టకు, కోళి= కోడి, అళైప్పతన్మున్నమ్= కూయుటకు ముందే, పోన్దోమ్= వచ్చినాము, శెల్వన్= శ్రీమంతుడగు, అళియన్= మండలాకారుడు (సూర్యుడు) ఎళున్దాన్= ఉదయించినాడు, (మేము మీతో) ఆత్తవుమ్= మిగుల, ఏళమై+పట్టోమ్= బాధ పడినాము, ఇని=ఇక(మీద). ఎన్ఱుమ్= ఎప్పుడును, పొయ్కైక్కు= ఈతటాకమునకు, వారోమ్= రాము, తోళియుమ్= నా చెలియును, నానుమ్= నేనును, తొళుతోమ్= (నిన్నుగూర్చి) నమస్కరించుచున్నాము. తుకిలై= మా వస్త్రములను, పణత్తు+ అరుళాయ్= కృప చేయుమా.

వివ: భోగి బోగశయనీయశాయీ, శ్రీకృష్ణస్వామీ! కోడి కూయుటకు ముందుగనే యీ సరసిలో స్నానమాడ వచ్చినాము. శ్రీ సూర్యభగవానుడు కూడ ఉదయించినాడు. నీ చేత మేము చాల శ్రమపడినాము. ఇక ఎప్పుడును

స్నానమాడ నీ సరసికి రాము. నా చెలియు నేనును నీకు నమస్కరించు చున్నాము. ఓ స్వామీ! మా వలువలిచ్చి మమ్మనుగ్రహింపుమా!

2. ఇతు వెన్పుకున్ద తిజ్గన్దో విప్పొయ్కై
క్కెవ్వాఱు వన్దాయ్
మతువి న్దుళాయ్ముడియాలే
మాయనే యెజ్గళముతే,
వితియిన్మైయా లతు మాట్టోమ్
విత్తకప్పిళ్ళాయ్ విరైయేల్
కుతికొ ణ్డరవిల్ నడిత్తాయ్
కురున్దిడై క్కూఱై పణియాయ్.

టీక: ఇఙ్గు= ఇచట, పుకున్దతు+ఇతు= ప్రవేశించినందుకు, ఎన్=ఏమి, (కారణము), అన్దో=అయ్యో, ఇ+పొయ్కైక్కు=ఈ సరస్సుకు, ఎవ్వారు= ఏ మార్గమున, వన్దాయ్= వచ్చినావు? మతు= మధువు (స్రవించు), ఇన్= రుచికరమగు, తుళాయ్= తులసి మాలను, ముడి= శిరస్సున (దాల్చు), మాలే= ఆ(శ్రితులపై) వ్యామోహము కలవాడా, మాయనే= ఆశ్చర్యశక్తి యుక్తుడా! ఎజ్గళ్+అముతే= మాకు అమృతమ (భోగ్యమైనవాడా). వితి ఇన్మైయాల్= విధి లేనందున, అతు= ఆ సంశ్లేషమునకు, మాట్టోమ్= సమ్మతింపము విత్తకమ్+పిళ్లాయ్= సమర్థబాలుడా, విరైయేల్= త్వరపడకుము. అరవిల్= (కాళియ) సర్పముపై, కుతి+కొణ్డు= ఎగురుచు, నడిత్తాయ్= నర్తనము చేసినవాడా, కురున్దిడై= కుందవృక్షమున నున్న, కూఱై= (మా) వస్త్రములను, పణియాయ్= దయచేయుమా!

వివ: కృష్ణా! నీ విచటి కేల వచ్చితివి! అయ్యో, ఈ తటాకమున కే మార్గమున వచ్చినావు? తేనె లూరు తులసిమాల శిరసున దాల్చిన ఆశ్రిత వ్యామోహీ!

ఆశ్చర్యశక్తియుక్తుడా! మాకు భోగ్యమైన అమృతమును బోలినవాడా! విధి లేనందున మా పెద్దల కిష్టము కాని మన సంశ్లేషమునకు ప్రస్తుతము మేము సమ్మతింపము. ఓ సమర్థుడా! మా కోరిక నిదానముగా యోచించి తీర్పుము. కాళియునిపై సంభ్రమముతో నర్తనమాడిన స్వామీ! కుంద వృక్షమున నీవు దాచిన వస్త్రములు మరల మా కనుగ్రహింపుమా!

3. ఎల్లే యీ తెన్న విళమై యెమ్మనైమార్ కాణి లొట్టార్
పొల్లా జ్గీతెన్లు కరుతాయ్ పూజ్గురు న్దేఱి యిరుత్తి
విల్లా లిలజ్గై యళిత్తాయ్! నీవేణ్డియ తెల్లాన్దరువోమ్
పల్లారుమ్ కాణామే పోవోమ్ పట్టై ప్పణిత్తరుళాయే.

టీక: ఎల్లే= అమ్మా, ఈతు= ఇది. ఎన్న= ఏమి, విళమై= బాల్యచేష్ట, (అని), ఎమ్+మనైమార్= మా తల్లులు, కాణిల్= చూచినచో, ఒట్టార్= సమ్మతింపరు. (మరి నీవో) ఈతు= (నీ) యీ పని, పొల్లాజ్గు+ ఎన్లు= తప్పు (పని) అని, కరుతాయ్= తలపక, పూ= పూచిన, కురున్దు= కుందవృక్షమున, ఏఱి= ఎక్కి, (కూర్చొని) ఇరుత్తి= ఉన్నావు, విల్లాల్= వింటితో ఇలజ్గై= లంకను, అళిత్తాయ్= ధ్వంసము చేసినవాడా, నీ=నీవు, వేణ్డియతు+ఎల్లామ్= వలయునది అంతయును, తరువోమ్= ఇచ్చెదము, పల్లారుమ్= (ఊరనున్న వారు) అందరును, పాణామే= చూడకుండ, పోవోమ్= (ఏకాంతముగా సంశ్లేషించుటకు) పోవుదము, పట్టై= (అందుకు మా) బట్టలు, పణిత్తరుళాయ్= కృప చేయుమా!

వివ: అమ్మా! ఏమి యీ బాల్యచేష్ట, అని మా తల్లులు చూచినచో నీ యీ పనికి సమ్మతింపరు. ఈ చిలిపి చేష్టలు చేయుట చెడ్డపని యని తెలిసికోకుండ నీవు కుందవృక్షమున ఎక్కి కూర్చొన్నావు గదా! వింటిని ప్రయోగించి లంకను కాల్చిన స్వామీ! నీవు కోరిన వన్నియు నిచ్చెదము.

ఊరివారు చూడకుండ రహస్యముగా మనము కలసికొందము. కాన మా వలువ లిమ్మ.

4. పరక్క విழி త్తెజ్గుమ్ నోక్కి ప్పలర్ కుడై న్దాడుమ్ శునైయిల్
అరక్క నిల్లా క్కణ్ణనీర్క ళలమరుకిన్టవా పారాయ్
ఇరక్క మేలొన్టు మిలాతా యిలజ్గై యழி త్త పిరానే
కురక్కరశావ తఱిన్దోమ్ కురున్దిడై క్కూరై పణియాయ్.

టీక: ఇలజ్గై= లంకను, అళిత్త= నాశము చేసిన, పిరానే= పరమోపకారకుడా, పలర్= పలువురు. (స్త్రీలు) కుడైన్దు+ఆడుమ్= నీరారునట్టి, శునైయిల్= దొనలో, ఎజ్గుమ్= అంతటను, పరక్క= బాగుగ, విళిత్తు= (కనులు) తెరచి, నోక్కి= చూడగా, (అందుచే) కణ్ణనీర్కళ్= (మా) కన్నీరు, అరక్కనిల్లా= ఆపజాలకుండునట్లు, అలమరు కిన్టవా= స్రవించుటను, పారాయ్= చూచినావు, (గదా) ఒన్టుమ్= కొంచెముగూడ, ఇరక్కమ్= దయ, ఇలాతాయ్= లేని వాడా, కురక్కు= కోరుటకు, ఆరశు+ఆవతు= (నీవు) అధిపతి వగుట, అఱిన్దోమ్= (ఇప్పుడు) తెలిసికొన్నాము, కురున్దిడై= కుందవృక్షమున నున్న, కూఱై= (మా) ఉడుపులు, పణియాయ్= ఇమ్మా.
వివ: లంకను మట్టు పెట్టిన యో స్వామీ! ఈ సరస్సులో పలువురు స్త్రీలు స్నాన మాడుచుందురు గదా యని మేమిందు జొచ్చినాము. వివస్త్రలమై మేమెట్లు బైటకు రాగలమా యని యేడ్చి యేడ్చి మా కన్నులు వాచి పోయినవి. ఇంత యైనను నీకు మాపై దయ రాదుగదా! కోతులతో కాలక్షేపముచేయు నీకు కోతి చేష్టలు కాక మరేమి అబ్బును! ఇకనైనను మా వస్త్రములు మా కిమ్మా.

5. కాలై క్కతువిడుకిన్ట కయలొడు వాళై విరవి
వేలై ప్పిడిత్తన్నమార్క ళోట్టి లెన్న విళైయాట్టో

కోలచ్చిత్తాడై పలవుమ్‌కొణ్డు నీయేఱి యిరాతే
కోలఙ్గరియ పిరానే కురున్దిడై క్కూఱై పణియాయ్.

టీక: కరియ= నల్లని, కోలమ్= గాత్రముగల, పిరానే= ఉపకారకుడా, కయల్= కయల్ అను చేపలతోపాటు, వాళై= వాళై అను మత్స్యములు కూడ, విరవి= ఏకమై, కాలై= (మా) కాళ్ళను, కతువిడుకిన్ఱ= కరచుచున్నవి, అన్నమార్‌కళ్= (మా) యన్నలు, వేలై= వేలాయుధమును, పిడిత్తు= పట్టుకొని, ఓట్టిల్= నీపై నురికినచో, (అది) ఎన్నె= ఎంతో, విళైయాట్టు= వినోదకరము (గా నుండునుగదా కాన) నీ= నీవు, కోలమ్= అందమైన, శిత్తాడై పలవుమ్= చిన్న చీరలన్నియు, కొణ్డు= ధరించుకొని, ఏఱి ఇరాతే= (చెట్టె) ఎక్కి ఉండకుండ, కురున్దిడై= కుందవృక్షమున ఇడిన, కూఱై= (మా) చీరలు, పణియాయ్= ఇమ్మా.

వివ: ఓ నీలమేఘాకారా! సర్వోపకారీ! వివిధములగు మత్స్యములు అబలల మగు మమ్మీ నీటిలో కరచి బాధించుచున్నవి. ఇది తెలిసికొని మా పెద్దలు వేలాయుధములు దాల్చి నీపై నురికినచో చూపరకది యొక వినోదమగును గదా! నీవు మా చీరలు తాల్చి చెట్టుమీద కూర్చుండక యికనైనను మా పట్టుపుట్టములు మా కిమ్మా!

6. తడత్తవిழ் తామరై ప్పొయ్ కై త్తాళ్ క ళెఙ్గాలై క్కతువ,
విడత్తే ళెఱిన్దాలేపోల వేతనై యాత్తవుమ్ పట్టోమ్
కుడత్తై యెడు త్తేఱవిట్టు క్కూ త్తాడవల్ల వెఙ్గోవే
పడిత్తై యెల్లా న్దవిర్ న్దెఙ్గళ్ పట్టై ప్పణిత్తరుళాయే.

టీక: తడై+తవిళ్= విశాలమైన, పొయ్‌కై= సరస్సులో గల, తామరై+తాళ్‌కళ్= తామరతూండ్లు, ఎమ్= మా, కాలై= కాళ్ళను, కతువ= కరువగా, (దానిచే), విడమ్+తేళ్= విషపు తేలు, ఎఱిన్దాలేపోల= కుట్టినట్లు, ఆత్తవుమ్= మిగుల,

వేతనై+పట్టోమ్= బాధపడినాము. కుడత్తై= కుండ(ల)ను, ఎడుత్తు= (చేత) ఎత్తి(పట్టు)కొని, కూత్తాడ వల్ల= నాట్యమాడ దగిన, ఎమ్= మా, కోవే= స్వామీ! పడిత్తై+ఎల్లామ్= (నీవుపెట్టు) బాధలన్నిటిని, తవిర్న్దు= వదలి, పట్టై= బట్టలను, పణిత్తు+అరుళాయ్= దయచేయుము.

వివ: విశాలమైన సరోవరములందున్న తామరతూండ్లు మా పాదములను విషము క్రక్కుతేళ్ళ వలె కుట్టి మిగుల బాధించుచున్నవి. కుండల నవలీలగా బంతులవలె ఆకసమున కెగురవేసి నాట్య మాడగల కేళీవిలాస రసికుడ వగు మా స్వామీ! ఇక నైనను మమ్ము బాధించుట మాని మా వస్త్రములు మా కిమ్మా!

7. నీరిలేని న్డయర్ క్కిన్ఱోమ్నీతి యల్లాతనశెయ్తాయ్,
ఊరకమ్ శాలవుమ్ శేయ్త్తాలూழி యెల్లాముణర్ వానే,
ఆర్ వ మునక్కే యుడైయో మమ్మనైమార్ కాణి లొట్టార్,
పోరవిడా యెజ్గళ్ పట్టై పూప్పుజ్గురు న్దేఱియిరాతే.

టీక: ఊళి= కాలాది సకల పదార్థములును, ఉణర్వానే= (ప్రళయకాలమున) సృష్టించు (సంకల్పముగల) వాడా, నీరిలే= నీటిలో, నిన్ఱు= నిలచి, అయర్క్కిన్ఱోమ్= బాధపడుచున్నాము. నీతి+అల్లా తన= నీతికాని (బాహ్యమైన) వానిని, శెయ్తాయ్= చేసినావు, ఊర్= ఊరు, శేయ్త్తు= దూరము; (అకమ్= (మా) గృహము (లు) ను, శాలవుమ్= చాల, శేయ్త్తు= దూరము; ఉనక్కే= నీ యెడనే, ఆర్వమ్= ప్రీతి, ఉడైయోమ్= కలిగియున్నాము, అమ్మనైమార్= మా తల్లులు, కాణిల్= (ఇది) చూచినచో, ఒట్టార్= సమ్మతింపరు, పూ= పూచిన, కురున్దు= కుంద (వృక్ష)మున. ఏఱియిరాతు= ఎక్కి ఉండకుండ. ఎజ్గళ్పట్టై= మా బట్టలను, పోరవిడాయ్= ఇచ్చి వేయుమా.

వివ: ఈ విధముగ మా వస్త్రము లపహరించి చెట్టెక్కి కూర్చుండుట ఎంత అవినీతియో నీకు తెలియకుండ నున్నదే. అయ్యో! ఈ విషయ మెవరికైన మొరపెట్టుకొంద మన్నను ఊరు చాల దూరము. మా యిండ్లంతకంటె దూరము. నీపై మా కింతప్రేమ యున్నదను సంగతి మా తల్లులు తెలుసుకొన్నచో మమ్ములను బ్రతుక నిత్తురా? ఇకనైనను చెట్టు దిగి వచ్చి మా వస్త్రములు మా కిమ్మా శ్రీకృష్ణా!

8. మామిమార్ మక్కళే యల్లోమ్ మత్తు మిజ్గెల్లారుమ్ పోన్దార్,
తూమలర్ క్కణ్గళ్ నళరత్తొలైయిరా త్తుయిల్వానే,
శేమ మేలన్ఱితుశాల చ్చిక్కెన నామితు శొన్నోమ్,
కోమళవాయర్ కొళున్దేకురున్దిడై క్కూఱై పణియాయ్.

టీక: తొల్లై= తొలి, ఇరా= రాత్రులందు, తూ= పరిశుద్ధమైన, మలర్= (కెందామర) పూలను పోలిన, కణ్గళ్= కన్నులు, వళర= నిద్రాధీనములు కాగా, (మూతపడగా) తుయిల్వానే= నిద్రించువాడా. ఇజ్గు= ఇచట, మామిమార్ మక్కళే అల్లోమ్= నీ అత్త కూతుండ్రము (భార్యలము) మాత్రమే కాము, మత్తుమ్+ఎల్లారుమ్= ఇతరులు అందరును కూడ, పోన్దార్= వచ్చినారు, ఇతు= ఇది (నీ యీ పద్ధతి) శాల= చాల, నేమమ్= క్షేమ(కర)ము, అన్టు= కాదు, ఇతు= ఇది, నామ్= మేము, శిక్కన+శొన్నోమ్= నత్యముగా చెప్పినాము, ఆయంర్= గోపకులకు, కోమళమ్+కొళున్దే=చిగురువంటి (ప్రేమపాత్రమైన) వాడా! కురున్దిడై= కుందవృక్షమందలి, కూఱై= వస్త్రములు, పణియాయ్= ఇమ్మా.

వివ: రాత్రులందు జగద్రక్షణచింతతో నిద్ర నటించు ఓ స్వామీ! నిన్ను మనసార నమ్మి నీకు తను మానప్రాణము లర్పించిన మేము మాత్రమే కాదు; ఇతరులైన స్త్రీలు గూడ నీ యీ యత్యాచారమునకు పాల్పడి

మాతోపాటు నవయుచున్నారు. ఇది మనకు క్షేమము గాదు. నిజము, గోపకులా లంకారమా! ఇక నైనను మమ్ము బాధింపక వృక్షాగ్రమున దాచిన మా వస్త్రములు మా కిమ్ము.

9. కఞ్జన్ వలైవైత్త వన్దు కారిరు ళెల్లిల్ పిழైత్తు
నెఞ్జు తుక్కమ్ శెయ్యప్పోన్దాయ్ నిన్ద విక్కన్నియ రోమై,
అఞ్జవురప్పా ళశోతై ఆణాడ ఇట్టిట్టిరుక్కుమ్,
వఞ్జక ప్పేయ్చ్చి పాలుణ్ణ మశుమైయిలీ కూఱై తారాయ్.

టీక: కఞ్జన్= కంసుడు, వలైవైత్త+అన్దు= (నిన్ను) పిలిపించి నపుడు, కార్+ఇరుళ్= కారు చీకటి గల, ఎల్లిల్= రాత్రి యందు, పిళైత్తు= జీవించి, నిన్ద= నిలచిన (ఉన్న) ఇ +కన్నియరోమై= ఈ మా కన్నియల, నెఞ్జు= మనస్సుకు, తుక్కమ్= దుఃఖమును, శెయ్య= చేయు (కల్గించు) టకే, పోన్దాయ్= వచ్చినావు. అశోతై= యశోద, అఞ్జ= (నీవు) భయపడునట్లు, ఉరప్పాళ్= అదలింపదు, ఆణాడ= (నీ) స్వేచ్ఛానుసారము, ఇట్టిట్టిరుక్కుమ్= వదలివేసినది, వఞ్చకమ్= వంచన (స్వభావము) గల, పేయ్చ్చి= రక్కసి (పూతన) యొక్క, పాల్= (విషమిశ్రిత మగు) పాలు, ఉణ్డ= త్రాగిన, మశుమైయిలీ= లజ్జావిహీనుడా, కూఱై= (మా) వస్త్రములు, తారాయ్= ఇమ్మా.

వివ: కంసుడు తన వద్దకు నిన్ను పిలిపించినపుడు అతడు నీ ప్రాణములు తీసివేయక మానడని కంటికి మంటికి నేకధారగా మేమెట్లు విలపించినామో నీ కెట్లు తెలియును! అంత కష్టము నీకు వచ్చినను మా ప్రాణములు పోలేదే! ఇప్పుడు మరల మమ్మీ విధముగా బాధించుట నీకు తగునా? యశోద నిన్నెప్పుడును అదలించకుండ ఇట్లు గాలికి వదలి వేసినది గదా! పూతనపాలను అమృతమువలె త్రాగినవాడా! మా వస్త్రములు మా కిమ్మా!

*10. కన్నియరో డెజ్గళ్ నమ్బి క్కరియపిరాన్ విళైయాట్టై,
పొన్నియల్ మాడజ్గళ్ శూఌ్న్ద పుతువై యర్ కోన్ పట్టన్కోతై,
ఇన్నిశైయాల్ శొన్నమాలై యీరైన్దుమ్ వల్లవర్ తామ్ పోయ్,
మన్నియ మాతవనోడు వైకున్దమ్ పుక్కిరుప్పారే.

ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్

టీక: ఎజ్గళ్= మాకు, నమ్బి= పూర్ణుడై, కరియ= నల్లని, పిరాన్= స్వామి యగు కృష్ణుడు, కన్నియర్+ఓడు= కన్నియలతో, విళైయాట్టై= (జరిపిన) ఈ క్రీడను, పొన్+ఇయల్= స్వర్ణమయ మైన, మాడజ్గళ్= మేడలతో, శూళ్న్ద= చుట్టబడిన, పుతువైయర్కోన్= శ్రీ విల్లి పుత్తూరుకు నిర్వాహకుడైన, పట్టన్= భట్టనాథుని (పుత్రిక) కోతై= గోద, ఇన్= మధురమైన, ఇశైయాల్= రాగముతో, శొన్న= పలికిన, మాలై= వాఙ్మాలను, ఈర్+ఐన్దుమ్= రెండు ఐదులను (ఈ పది పాశురములను), వల్లవర్తామ్= నేర్చికొన్నవారు, పోయ్= (అర్చిరాది మార్గముగా) పోయి, వైకున్దమ్= వైకుంఠము, పుక్కు= ప్రవేశించి (అట) మన్నియ= నిత్యవాసము చేయు, మాతవనోడు= మాధవునితో, ఇరుప్పర్= (కలసి) యుందురు.

వివ: భక్తాభీష్టవరదుడైన గోపాలకృష్ణుడు గోపికలతో జరిపిన యీ క్రీడను సువర్ణరమ్యహర్మ్యములతో నొప్పారు ధన్వినవ్యపురిలో భట్టనాథు నింట పెరిగిన గోదాదేవి, పఠించుటకును గానము చేయుటకును అనువుగా మధుర మధురముగా దివ్యవాఙ్మాలారూపముగా రచించినది. ఇది భాగవతులకు భగవంతునకుగూడ కంఠధారణయోగ్యమైనది. ఈ దివ్య గాథాదశకమును శ్రద్ధతో నభ్యసించువారు పరమపదముచేరి యా వైకుంఠ వాసునితో కలసి నిత్యనివాసము చేయగలరు.

ఆండాళ్ శ్రీ చరణములే శరణము.

***

నాల్గవ తిరుమొళి: తెళ్ళియార్ పలర్

అవ: శ్రీకృష్ణుడు గోపికల కెట్లో వలువ లిచ్చి మాయ మయ్యెను.

ఆతనికలసికొను టెట్లాయని గోదాదేవి కారాటము పెరుగజొచ్చెను. ప్రియసమాగమము లభించునా లేదా యని యామె యొక ప్రశ్నవేసెను. వృత్తాకారముగ చిన్నసున్న చుట్టి దాని చుట్టును మరల సున్నలు పెద్ద పెద్దవిగా చుట్టుచు పోవలెను. చివరకు రెండేసి సున్నల చొప్పున లెక్క పెట్టవలెను. సరిసంఖ్య వచ్చిన చికీర్షితార్థము సిద్ధించునని, బేసిసంఖ్య వచ్చిన సిద్ధింపదని నియమము. శకునములు చూచుట, సోదె చెప్పించుట వంటి పద్ధతియే యిదియును.

1. **తెళ్ళియార్ పలర్ కైతొ్ఴున్దేవనార్,**
   వళ్ళల్ మాలిరుఞ్జోలై మణాళనార్
   పళ్ళికొళ్ళు మిడత్తడి కొట్టిడ,
   కొళ్ళుమాకిల్ నీకూడిడు కూడలే.

టీక: తెళ్ళియార్= నిత్యసూరులు, పలర్= పలువురు, కైతొళుమ్= అంజలి బంధము (చేయుట) కనువుగ, నుండి, తేనార్= (దేవాధి) దేవుడై, వళ్ళల్= (మిక్కిలి) ఉదారుడై, మాలిరుఞ్జోలై= తిరుమాలిరుఞ్జోలై యను క్షేత్రమున, మణాళనార్= నన్ను పెండ్లాడ, నున్న స్వామి, పళ్ళికొళ్ళుమ్+ఇడత్తు= నిద్రించుస్థలమున, అడి= పాదములను, కొట్టిడ= సేవించుటకు, కొళ్ళుమ్+ఆకిల్= (నన్ను) స్వీకరించినచో, (దానికి సూచకముగా) కూడలే= ఓ సున్నల కూడికా, నీ= నీవు, కూడలే (రెండు రెండుగా) కలసికొనుము.

వివ: పరమపదమున తన కల్యాణగుణ దివ్యమంగళవిగ్రహాదులను నిత్యము అనుభవించుచు నిత్యసూరు లనేకులు నమస్కారము చేయదగినట్లు ఆ

సర్వస్వామి పరమోదారుడై వనాద్రి (తిరుమాలిఙ్జోల) యను దివ్యపర్వతా గ్రమున విరాజిల్లి యుండును. ఆయన పెండ్లికొడుకై నన్ను పెండ్లాడి తాను శేషపర్యంకమున సుఖనిద్ర గూడియున్నపుడు నన్ను తన పాదసంవహనము చేయనిచ్చునా యను విషయమును ఓ సున్నలకూడికా, నీవు సరిసంఖ్యలో వచ్చి నాకు తెలియజేయుము.

***2. కాట్టిల్ వేఙ్గడమ్ కణ్ణపురనకర్,**
వాట్ట మిన్ఱి మకిళ్ న్దుఱై వామనన్
ఓట్టరావ న్దెన్ కైప్పత్తి తన్నొడుమ్
కూట్టు మాకిల్ వీకూడిదు కూడలే.

టీక: కాడు+ఇల్ = కాడు(అరణ్యము)న, వేఙ్గడమ్= తిరుమల మీదను, కణ్ణపురనకర్= తిరుక్కణ్ణపురమునను, వాట్టమ్= (మదిలో) కొఱత, ఇన్ఱి= లేకుండ, మకిళ్న్దు= సంతోషించి, ఉఱై= నిత్యవాసము చేయు, వామనన్= వామనుడు (సర్వేశ్వరుడు,) ఎన్= నా, కై= చేయి, పత్తి= పట్టి (కొని) తన్నోడుమ్= తనతో, కూట్టుమ్+ఆకిల్= కలువు కొనినచో, కూడలే నీ కూడిడు= కూడికా నీవు కలసికొనుము.

వివ: తిరుమలలోను తిరుక్కణ్ణపురమునను మదిలో సంకోచము లేకుండ సంతోషముతో నిత్యవాసము చేయు సర్వేశ్వరుడు పరుగిడి వచ్చి పాణిగ్రహణము చేసికొని తనలో నన్ను కలుపుకొనునో లేదో చెప్పుము.

3. పూమకన్ పుకళ్వ్వానవర్ పోత్తుతర్
కామకన్, ఆణి వాణుతల్ తేవకి
మామకన్, మికుశీర్ వశుతేవర్ తమ్,
కోమకన్ వరిల్ కూడిదు కూడలే.

టీక: పూమకన్= (పద్మపు) పూవున (పుట్టిన) కుమారుడు (బ్రహ్మయును), పుకళ్= శ్రీమంతులగు, వానవర్= నిత్యసూరులును, పోత్తుతఱ్కు= స్తుతించుటకు, ఆమ్= తగిన, మకన్= పురుషుడు (పురుషోత్తముడు అయి) అణి= అందమైన, వాళ్= కాంతి (గల) నుతల్= నొసలు (గల), దేవకి= దేవకీదేవికి, మా= శోభగల, మకన్= కుమారుడు, (మకన్; మగడు ఏకార్థక పదములా?) మికు= మిగులు, శీర్= సద్గుణములుగల, వసుతేవర్ తమ్= శ్రీ వసుదేవుని, కోమకన్= నియమించునట్టి (కృష్ణుడు) వరిల్= వచ్చుచో, కూడలే నీ కూడిడు= కూడికా నీవు కలసికొనుము.

వివ: తన నాభీకమలమున బుట్టిన చతుర్ముఖప్రజాపతి మొదలగువారును భగవత్కైంకర్య లక్ష్మీసంపన్నులగు నిత్యసూరులును సైతము స్తుతింపదగి, పురుషోత్తముడై మంచి ముఖలావణ్యముగల దేవకీ వసుదేవులకు పుత్రుడై వారినిగూడ తనయాజ్ఞానుసారము నడపునట్టి శ్రీకృష్ణునితో నా సమాగమ మగునో, లేదో తెలియజేయుము.

4. **ఆయ్చ్చిమార్గళు మాయరు మఞ్జిడ,**
పూత్తనీళ్ కడ మ్బేరి ప్పుక ప్పాయ్న్దు,
వాయ్త్త కాళియన్మేల్ నడ మాడియ,
కూత్తనా ర్వరిల్ కూడిడు కూడలే.

టీక: ఆయ్చ్చిమార్కళుమ్= గోపికలును, ఆయరుమ్= గోపకులును, అఞ్జిడ= దయపడునట్లు, పూత్త= పూచిన, నీళ్= పొడవు గల, కడమ్బు= కదంబ (వృక్ష)మున, ఏఱి= ఎక్కి, పుక= (కాళీయుని శిరసున తనపాదములు) పడునట్లు, పాయ్న్దు= (మడుగులో) దూకి, వాయ్త్త= (తనకు) చిక్కిన, కాళియన్మేల్= కాళీయుని శిరస్సున, నడమ్+ఆడియ= నటన మాడిన, కూత్తనార్= నటనా సమర్థుడు (కృష్ణుడు), వరిల్= వచ్చినచో, కూడలే నీ కూడిడు= కూడికా, నీవు కలసికొనుము.

వివ: గోపికా! గోపకులు భయపడునట్లు, పెద్ద కడిమి వృక్షమున నెక్కి యమునమడుగున నున్న కాళియునిపడగలపై దూకి, మహాభీకరముగ నాట్యమాడి వాని పొగ రడచిన కృష్ణునితో నాకు సమాగమము కలుగునో కలుగదో తెలియజేయుమా!

5. మాడమాళిక్రై శూ*ళ్* మతురైప్పతి
నాడి నన్దెరువిన్ నడువే వన్దిట్టు,
ఓడై మామతి యానై యుతైత్తవన్
కూడు మాకిల్ నీకూడిడు కూడలే.

టీక: ఓడై= ముఖపటము గలిగి, మా (మహా) గొప్ప, మతమ్= మదము గల, యానై= (కువలయాపీడ) గజమును, ఉతైత్త వన్= కొట్టి చంపినవాడు, (కృష్ణుడు) మాడమ్= మేడలతోను, మాళిక్రై= (నేల) మాళిగలతోను, శూళ్= చుట్టబడిన, మతురైప్పతి= మధురానగరిని, నాడి= వెదకికొనుచు, నమ్= మన, తెరువిన్ నడువే= వీథి నడుమ, వన్దిట్టు= వచ్చి, కూడుమాకిల్= నన్ను కలసి కొనుచో, కూడలేనీకూడిడు= కూడికా నీవు కలసికొనుమా.
వివ: ముఖపటముతో నలంకృతమై మదించిన కువలయా పీడమును పీడించి చంపినవాడు సుమా శ్రీకృష్ణుడు. దివ్యభవనాలంకృతమైన మధురానగరిని ఆయన వెదకి కొనుచు వచ్చి నన్ను కలసి కొనునో లేదో గదా?

6. అత్తవన్ మరుత మురియనడై
కత్తవన్ కఞ్జనై వఞ్జనైయిల్
శెత్తవన్ తికళ్ళుమ్ మతురైప్పతి
కొత్తవన్ వరిల్ కూడిడు కూడలే.

టీక: అత్తవన్= (ముందే తన విరోధులు) నశించినవాడై, మరుతమ్= మద్దిచెట్లు, ముఱియ= కూలునట్లు, నడై= నడకను, కత్తవన్= అభ్యసించి,

కఞ్జనై= కంసుని, వఞ్జనైయిల్= వంచనతో, శెత్తవన్= నిరసించి, తికళుమ్= విరాజిల్లుచుండు, మతురైప్పతి= మధురకు, కొత్తవన్= రాజైన కృష్ణుడు, వరిల్= వచ్చుచో, కూడిడుకూడలే= కూడికా కలసికొనుము.

వివ: సంకల్పమాత్రముచే తన శత్రువులను నిరసింపగలిగినవాడై నందుననే శ్రీకృష్ణుడు నడక రాకముందే పెద్దఱో లీడ్చుకొనుచు పోయి మద్ది చెట్లను కూల్చినాడు. వంచనతో కంసుని చంపి మధురకు ఆతని తండ్రి ఉగ్రసేనుని అధిపతిని గావించినాడు. అట్టివాడు కలసి నన్ను కొనునో లేదో!

7. అన్టిన్నాతవ శెయ్ శిశుపాలనుమ్,
నిన్ట నీళ్ మరుతు మెరుతుమ్ పుళ్ళుమ్,
వెన్టవేల్ విఱ ఱ్కఞ్జనుమ్ వీళ్రమున్
కొన్టవన్ వరిల్ కూడిడు కూడలే.

టీక: అన్టు= పూర్వము, ఇన్నాతన= ఇట్టివి అనరానివి (గర్హణీయకృత్యములు) శెయ్= చేసిన; శిశుపాలనుమ్= శిశుపాలుడును, నిన్ట= (తనను పిలుచుచు) నిలచిన, నీళ్= ఎత్తైన, మరుతుమ్= (రెండు) మద్దిచెట్లును, ఎరుతుమ్= (ఏడు) ఎద్దులును, పుళ్ళుమ్= (బకాసురుడను) పక్షియును, వెన్ని= జయశీల మగు, వేల్= వేలాయుధమును, విఱల్= పరాక్రమము (గల) కఞ్జనుమ్= కంసుడును, వీళ= నశించునట్లు, మున్= మున్ను, కొన్టవన్= చంపిన (కృష్ణుడు) నరిల్ కూడిడు కూడలే= వచ్చినచో కూడికా కలసి కొనుము.

వివ: ఈ శ్రీకృష్ణుని చేతిలో అతనికెన్నో అపరాధములు చేసిన శిశుపాలుడు అణగారినాడు. పెద్ద మద్దిచెట్లు కూలిపడిపోయినవి. సప్తవృషభములు పరాస్తము లయినవి. బకాసురుడు కసిమసగినాడు. వేయేల అందరిని మించిన వేలాయుధధారి కంసుడు గూడ వీని ముష్టిఘాతమున కెర యయినాడు. అట్టి కృష్ణుడు వచ్చునా రాడా!

8. ఆవ లన్బుడైయార్ తమ్ మనత్తన్ఱి
మేవలన్ విరైశూళ్ తువరాపతి
క్కావలన్ కన్ఱు మేయ్త్తు విళైయాడుమ్
కోవలన్ వరిల్ కూడిడు కూడలే.

టీక: ఆవల్= అభినివేశమును, అన్బు= ప్రీతిని, ఉడైయార్ తమ్= కలవారియొక్క, మనమ్+అన్ఱి= మనస్సులో తప్ప, మేవలన్మరెచ్చటను ఇముడనివాడై, విరై= పరిమళముతో, శూళ్= చుట్టబడిన, తువరాపతి= ద్వారకకు అధిపతియై, కావలన్= (జగత్తుకు) కావలివాడై (రక్షకుడై), కన్ఱు= గోవులను, మేయ్త్తు= మేపి, విళైయాడుమ్= క్రీడించునట్టి, కో=గో (రక్షణలో) వలన్= సమర్థుడు (గోపాలుడు), వరిల్కూడిడుకూడలే= వచ్చినచో కలసి కొనుమా!

వివ: తనపై నత్యంతభక్తి కలిగి తన్ను ప్రేమించువారి హృదయములను మధురానగరాధిపతి యగు నా మహామహుడు గోవులను మేపుచు గో గోప గోపికా గణముతో విహరించుట వారి సంరక్షణ నేమరకుండుటకే యని విజ్ఞులకు మాత్రమే తెలియును. అట్టివాడు నా వద్ద కిక వచ్చునో రాడో!

9. కొణ్డకోల క్కుఱళురువాయ్ చ్చెన్ఱు,
పణ్డు మావలితన్ పెరు వేళ్వియిల్,
అణ్డముమ్ నిలను మడియొన్ఱినాల్,
కొణ్డవన్ వరిల్ కూడిడు కూడలే.

టీక: కోలమ్+ కొణ్డ= అందము గల, కుఱళ్+ ఉరువాయ్= వామనరూపము నంది, పణ్డు= పూర్వము, మావలితన్= మహాబలి (చక్రవర్తి) యొక్క

పెరు=గొప్ప, వేళ్వియిల్= యాగశాలలో, శెన్ఱు= చేరి (ప్రవేశించి) అణ్డముమ్= అండము (మొదలగు పైలోకములు ఒక పాదముతోను) నిలనమ్= భూమిని, అడియొన్ఱినాల్= మరియొక (పాదము) తోను, కొణ్డవన్= (కొలిచి) తీసికొనిన(త్రివిక్రముడు) వరిల్ కూడిడు కూడలే= వచ్చినచో కూడికా నీవు కలసికొనుమా!

వివ: మౌంజీ కృష్ణాజినాదులు ధరించి బలిచక్రవర్తి యొక్క సువిశాల యాగశాలను ప్రవేశించి ఒక పాదముతో పై లోకములను రెండవ పాదముతో భూమిని కొలిచిన ఆ త్రివిక్రముని నేను కలసికొనగలనో లేనో గదా!

10. శ్లో॥ పఴకు నాన్మఱైయిన్ పొరుళాయ్, మత
మొఴుకువారణ ముయ్యవళిత్త, ఎమ్
అఴకనారణి యాయ్చ్చియర్ శిన్దైయుళ్,
కుఴ కనార్ వరిల్ కూడిడు కూడలే.

టీక: పళక= అనాదియైన, నాన్ మఱైయిన్= నాలుగువేదములకు, పొరుళాయ్= ప్రధానప్రతిపాద్యుడై, మతమ్= మదజలము, ఒళుకు= స్రవించునట్టి, వారణమ్= గజేంద్రుడు, ఉయ్య= ఉజ్జీ వించునట్లు, అళిత్త= దయ చూపిన, ఎమ్= మాకు (ఆకర్షమగు), అళకనార్= సౌందర్యము గల్గి, అణి= అందమైన, ఆయ్చ్చియర్. గోపస్త్రీలయొక్క శిన్దైయుళ్= మనస్సులో, కుళకనార్= ప్రవేశించు (కృష్ణుడు), వరిల్ కూడితు కూడలే= వచ్చినచో కూడికా కలసి కొనుము.

వివ: శ్రీకృష్ణుడు వేదప్రతిపాద్యుడు, గజేంద్రుని మొర లాలించి క్రూరమైన నక్రముబారినుండి వానిని విడిపించివాడు. త్రిలోకసుందరులగు

గోపయువతుల హృదయముననే నిత్యము నివసించువాడు. అట్టివారిని నేను కలసికొనగలనా!

***11. ఊడల్ కూడ లుణర్తల్ పుణతర్ తలై,**
నీడునిన్ఱ నిఱైపుకళ్ఱాచ్చియర్,
కూడలై క్కుళ్ఱర్ కోతైమున్కూఱియ,
పాడల్ పత్తుమ్ వల్లార్ క్కిల్లై పావమే.
ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్.

టీక: మున్= పూర్వము, ఊడల్= ప్రణయకోపముతో, కూడల్= కలసికొనుటయును, ఉణర్తల్= ప్రియునితప్పులు పేర్కొనుటయును పుణర్తల్= (మరల వానిని) కలసికొనుటయును (అనుసంగతులలో), నీడు నిన్ఱు= ప్రవర్తించి, నిఱైపుకళ్= (అందుచే) సంపూర్ణకీర్తిగల, ఆయ్చ్చియర్= గోపికలయొక్క, కూడలై= (కృష్ణునితో) కూడిక (సమాగమము) సందర్భమున చెప్పిన వీనిని కుళళ్= మంచి కేశపాశముగల, కోతై= ఆండాళ్ తల్లి, కూఱియ= పల్కిన (అనుగ్రహించిన) పాడల్= (ఈ) పాటలు, పత్తుమ్= పదియును, వల్లార్క్కు= అభ్యసించు సమర్థులకు, పావమ్ (తత్ప్రాప్తిప్రతి బంధక) పాపము (లు), ఇల్లై= ఉండవు.

వివ: ప్రణయరోషముతో కొంతకాలము గోపికలు ప్రియుని కలసికొన లేదు. తర్వాత ఆతడు బిర్రబిగియగా దూతను పంపి యెట్లో తత్సమాగమ సుఖమందగలిగినారు. ఈ విధముగా కృష్ణవాల్లభ్యైకజీవనలగు గోపికల విరహబాధను వివరించు నీ పదిపాశురములను గోదాదేవి పల్కినది. ఈ దివ్యగాథలు కీర్తించు భాగవతోత్తములు శ్రీచరణరేణువులయి సర్వ పాపవినిర్ముక్తులగుదురు.

ఆండాళ్ శ్రీచరణములే శరణము

***

ఐదవ తిరుమొళి: మన్నుపెరుమ్బుకిళ్

అవ: ఈ దశకమున ఆండాళ్ తల్లి తన ప్రియుని వద్దకు కోకిలను దూతగా పంపుచున్నది --

***1. మన్న పెరుమ్బుకళ్ మాతవన్
మామణివణ్ణన్ మణిముడిమైన్దన్
తన్నై, ఉకన్దతు కారణమాక
వెన్‌శఙ్గిళక్కు మ్వళక్కణ్డే,
పున్నై కురక్కత్తినాల్ళ శెరున్ది
ప్పొతుమ్బినిల్ వాళుమ్ కుయిలే,
పన్ని యెప్పోతు మిరున్దు విరైన్దెన్
పవళవాయన్ వరక్కూవాయ్.**

టీక: పున్నై= పొన్నచెట్లయొక్క, కురుక్కత్తి= బండిగురువింద వృక్షముల యొక్క, నాళల్ = పిప్పలి వృక్షములయొక్క, శెరున్ది= సురపొన్నచెట్లయొక్క, పొతుమ్బినిల్= కొమ్మలమీద, వాళుమ్= వర్తించు, కుయిలే= కోకిలా, మన్ను= నిత్యమై, పెరుమ్= గొప్ప, పుకళ్= కల్యాణగుణములు కలిగి, మాతవన్= మాధవుడై, మా= శ్లాఘ్యమైన, మణి= నీలమణులు పొదిగిన, వణ్ణన్= శరీరకాంతిగలిగి, మణి= నవరత్నఖచితమగు, ముడి= కిరీటము దాల్చిన, మైన్దన్+తన్నై= మహాబలవంతుడగు శ్రీరంగనాథుని, ఉకన్దతు= ఆశించుటయే కారణముగా, ఎన్= నా, శఙ్గు= శంఖనిర్మిత వలయములను, ఇళక్కుమ్= సడలించుటకు, వళక్కు= న్యాయము, ఉణ్డే= కలదా? ఎన్= నా స్వామియై, పవళవాయన్= ప్రవాళాధరముగల ఆ రంగడు, విరైన్దు= పరుగిడి, వల్= వచ్చుటకు, (వీలుగా) ఎప్పోతుమ్= సర్వకాలమును, పన్ని= (ఆయన పేర్లు) పలికి, ఇరున్దు= (పలుమారు లిచటనే) ఉండి, కూవాయ్= కూయవలెను సుమీ!

వివ: మాధవీప్రియమగు పున్నాగాదివృక్షభూషితమగు నుద్యానమున మధురముగ కూయు కోకిల రాజమా! నా పతి శ్రియఃపతి, నీలమణి వర్ణుడు, నవరత్నాంచిత ముకుటాభరణుడు, ఆయనపై అనురాగము నిలుపుటను బట్టియే నేను చేతులు గాజులు జారిపోవునంతగా చిక్కిపోయి నాను. ఇది న్యాయమా? ప్రవాళాధరుడగు నా భర్త నన్ను సమీపించు నట్లు పలునామము లాయనవద్ద కీర్తించి వెంటబెట్టుకొని వచ్చి నా బాధ తీర్పుమా!

2. **వెళ్ళై విళిశ జ్జీడజ్జైయిఱ్కొణ్డ**
విమలనెవక్కు రుక్కాట్టాన్,
ఉళ్ళమ్ పుకున్దెన్నై నైవిత్తు నాళు
ముయిర్ ప్పెయ్తు కూత్తాట్టుక్కాణుమ్,
కళ్ళవిழ్ శెణ్బకప్పూమలర్ కోతి
క్కళిత్తిశై పాడుమ్కుయిలే,
మెళ్ళవిరున్దు మిழత్తిమిழత్తెన్
వేజ్గడవన్ వరక్కూవాయ్.

టీక: కళ్= తేనె, అవిళ్= స్రవించు, పూ= పూచిన, శెణ్బకమ్+మలర్=చంపక పుష్ప (సార) మును, కోతి= క్రోలి, కళిత్తు= తృప్తినంది, ఇశై= రాగమును, పాడుమ్= పాడు (తీయు) నట్టి, కుయిలే= కోకిలా, వెళ్ళై= తెల్లని, విళి= శబ్దించు, శజ్గు= శంఖము, ఇడమ్+కైయిల్= ఎడమచేత, కొణ్డ= ధరించిన, విమలన్= నిర్మలుడు, (గదా యా శ్రీపతి) ఎనక్కు= (తన నాశించిన) నాకు, ఉరు= (తన) రూపమును, కాట్టాన్= చూపడు(అంతేకాదు) ఉళ్ళమ్= (నా) మదిని, పుకున్దు= ప్రవేశించి, ఎన్నై= నన్ను, నైవిత్తు= బాధించి, ఉయిర్= (నాకు) ప్రాణము, పెయ్తు= ఇచ్చి, నాళుమ్= ప్రతిదినమును, కూత్తాట్టు= (నన్ను) తహ తహ లాడించి, కాణుమ్= (అది) కాంచినాడు,

ఇరున్దు= (దగ్గర) ఉండి, మెళ్ళ= మెల్లగా, మిళత్తి= (ముద్దు పలుకులు) పలికి, మిళత్తాతు= విలాసచేష్టలు చేయకుండ, ఎన్= నా స్వామి, వేఙ్గడవన్= వేంకటనాథుని, వర+కూవాయ్= రమ్మని పిలువుము.

వివ: కమ్మని చంపకమకరందమును గ్రోలి మధురముగా పాడు పికరాజమా! ఎడమ చేత తెల్లని శంఖము దాల్చిన నిర్మలుడు గదా యా శ్రియఃపతి! తన నాశించిన నాకు తన భువనమోహనరూపము చూపి నన్ను తహతహ లాడునట్లు చేసి నా ప్రాణములు తీయకుండగనే వెళ్ళినాడు. ఓ కోకిలా! నీ అవ్యక్తమధురకూజితములతో నన్ను చంపకుము. ఆ వేంకటనాథుని నా వద్దకు రమ్మని పిలువుము.

3. **మాతలితేర్ మున్బుకోల్కొళ్ళ**
మాయ నిరావణన్మేల్, శరమారి
తాయ్తలై యత్తత్తువీழ త్తొడుత్త
తలైవన్ వరవెఙ్గుఙ్ఞాణేన్,
పోతలర్ కావిఱ్పుతు మణనాఱ
ప్పొఱివణ్డిన్ కామరఙ్గేట్టున్
కాతలియోడుడన్ వాழ్ కుయిలే యెన్
కరుమాణిక్కమ్ వరక్కూవాయ్.

టీక: పోతు= (వివిధ) పుష్పములు, అలర్= వికసించు, కావిల్= తోటలో, పుతు= క్రొత్త, మణమ్= పరిమళము, నాఱ= వ్యాపింపగా, పొఱి= రమ్యమైన, వణ్డిన్= తుమ్మెద (ల) యొక్క, కామరమ్= కామరము (అనుగానమును), కేట్టు= విని, (ఆ సంతసముతో), ఉన్= నీ, కాతలియోడు= సహచరితో, ఉడన్= కూడి, వాళ్= సుఖించునట్టి, కుయిలే= కోకిలా! మతల్లి= ఇంద్రుని సారథి, మున్బు= రావణునిముందు (ఎదుట) తేర్= (తన) తేరును, కోల్

కొళ్ళ= కొరడాతో నడపగా, మాయన్= మాయలమారియగు, ఇరావణన్ మేల్= రావణుని మీద, శరమారి= శర వర్షమును (కురిపించి) తాయ్ తలై= అతని) ముఖ్యమైన తలను, అత్తత్తు= తెగి, వీళ= (క్రింద) పడునట్లు, తొడుత్త= నరకిన, తలైవన్= నాయకుడగు వాని (శ్రీరాముని) యొక్క వరవు= రాకను, ఎఙ్గుమ్= ఏ వైపునను, కాణేన్= కానను(చూచుట లేదు) ఎన్= నా, కరుమాణిక్కమ్= నీలమాణిక్యము వంటివానిని, వర+కూవాయ్= రమ్మని పిలువుము.

విప: పలుపూవులు వికసింపగా వాని పరిమళమును మకరందమును ఆస్వాదించుచున్న భ్రమరము చేయుగానము వినుచు, అట్టి యుప వనములలో నితరబాధలు మరచి నీ సహచరితో సంచరించు కోకిలా, ప్రియవిరహముతో పరితపించు మా బాధలు నీ కెట్లు తెలియగలవు? ఇంద్రుని సారథి మాతలి తన రథమును తోలుచుండగా రావణునితో ఘోరముగ పోరి వాని ప్రధాన శిరస్సును గూడ కాయము వీడునట్లు తెగ నేసిన శ్రీరామచంద్రుని జాడ నా కింతవరకు తెలియలేదు. దయతో నా నీలమణిని నా వద్దకు రమ్మని పిలువుమా!

4. ఎన్పురికి యినవేల్ నెదు ఙ్గణ్ణ
ళిమై పొరున్దా పలనాళుమ్
తున్బక్కడల్ పుక్కు వైకున్ద నెన్బతోర్
తోణి పెఱా తుழల్ కిన్ఱేన్,
అన్బుడైయారై ప్పిరివుఱు నో
యతు నీయు మఱితి కుయిలే
పొన్పురై మేని క్కరుళక్కొ డియుడై
ప్పుణ్ణియనై వర క్కూవాయ్.

టీక: కుయిల్= కోకిలా, ఎన్బు= ఎముకలు, ఉరికి= కరగిపోయి, వేల్= వేలాయుధము వలె (వాడియై), నెడు= (నా) పొడవైన, కణ్గళ్= కన్నులను, పలనాళుమ్= చాలకాలమునుండి, ఇమైపొరున్దా= నిద్రింప నిచ్చుటలేదు. (మరి నేనో) తున్బమ్= దుఃఖమను, కడల్= సముద్రమున, పుక్కు= చొచ్చి, (గట్టుచేరుటకు) వైకున్దన్+ఎన్బతు= వైకుంఠనాథు డను, ఓర్= ఒక, తోణి= ఓడను, పెఱాతు= సమీపించ లేక, ఉళల్ కిన్ఱేన్=విలవిలలాడు చున్నాను, అన్బు+ఉడైయారై= ప్రేమ గలవారిని, పిరివు+ఉఱు= వేఱు చేయు, నోయతు= బాధను, నీయమ్= నీవును. అఱితి ఎరుగవా, (కనుక) పొన్పురై= బంగారము వలె అందమైన, మేని= మేనుతో, కరుళ+ కొడియుడై= గరుడధ్వజముగల, పుణ్ణియనై= పుణ్య (రూపు) డగు కృష్ణుని, వర+కూవాయ్ = రమ్మని పిలువుము.

వివ: ఓ కోకిలమా! నా శరీరమునందలి ఎముకలు మనస్తాపాగ్నికి కరిగిపోయినవి. కన్నుల కెపుడో నిద్ర దూరమై పోయినది. ఈ విధముగ అగాధ వ్యసనార్ణవమున మునిగి వైకుంఠనాథుడను పడవ లభింపనందున మిగుల బాధపడుచున్నాను. ప్రియజన వియోగబాధ నీకు మాత్రము తెలియనిదా? బంగారము వలె మెరయు శరీరకాంతితో నొప్పారు ఆ గరుడధ్వజునికి నా యవస్థ తెలిపి పిలుచుకొని రమ్మా.

5. **మెన్నడై యన్నమ్ పరన్దు విళైయాడుమ్**
విల్లిపుత్తూ రుఱైవాన్తన్
పొన్నడి కాణ్బ తోరాశైయినా లెన్
పొరుకయ ల్కణ్ణిణైతుఞ్జా
ఇన్నడిశిలొడు పాలము తూట్టి
యెడుత్త వెన్కోలక్కిళియై

ఉన్నోడు తోళ్మై కోళ్ళువన్ కుయిలే
యులకళన్దాన్ వరక్కూవాయ్.

టీక: మెల్+నడై= మెల్లని నడక (మందయానము) గల, అన్నమ్ హంసలు, పరన్దు= అంతట సంచరించుచు, విళైయాడుమ్= విహరించు, విల్లిపుత్తూర్= విల్లిపుత్తూరున, ఉఱైవాన్దన్= నివసించువాని (శ్రీరంగనాథుని), పొన్= స్పృహణీయమైన, అడి= (శ్రీ) చరణములను, కాణ్బతు= చూడవలెనని, ఓర్= అద్వితీయమైన, ఆశైయినాల్= ఆశతో, ఎన్= నా, పొరు= పోరు సల్పు, కయల్= చేపలవంటి, ఇణై= జత గలసిన, కణ్= కన్నులు, తుఞ్జా= మూత పడుట లేదు, కుయిలే= ఏ కోకిలా! ఉలకు+అళన్దాన్= లోకము(లు) కొలిచిన వానిని, (వామనుని) వర= రమ్మని, కూవాయ్= పిలువుము, (అట్లు చేసిన), ఇన్+అడిశిల్+ఒడు= పరమాన్నమును, పాల్+అముతు= అమృతము వంటి పాలను, ఊట్టి= నీకు పెట్టి, ఎడుత్త= పెరిగిన, ఎన్= నా, కోలమ్+ కిళియై= అందమైన చిలుకకు, ఉన్నొడు= నీతో, తోళమై కొళ్ళువన్= మైత్రిని కలుపుదును.

వివ: ఓ కోకిలా! మందయానము గల హంసలకు నిలయము సుమా యీ నగరి. ఇట నివసించు శ్రీరంగనాథుని సువర్ణ శోభాయుత శ్రీచరణములను చూడవలెనను తహతహతో నా కన్నులకు నిద్ర యనునది పట్టుట లేదు. ముల్లోకములను తన శ్రీచరణములతో కొలిచిన శ్రియఃపతిని నీవు నాకు చూపగలిగినచో క్షీరాన్నమును పెట్టి పాలు పోసి పెంచిన నా అందమయిన చిలుకను నీకు సహచరిగా నిత్తును సుమా!

హంస యను పదముతో నిట విష్ణుచిత్తులు సూచితులు.

6. ఎత్తిశైయు మమరర్ కుణి న్దేత్తు
మిరుడీకేశన్ వలిశెయ్య

ముత్తన్న వెణ్ ముఱువల్ శెయ్యవాయుమ్
ములైయు మళ్గు కళ్గిన్దేన్ నాన్
కొత్తలర్ కావిల్ మణిత్తడమ్ కణ్పడై
కొళ్ళు మిళఙ్గుయిలే యెన్
తత్తువనై వర క్కూకిత్తయాకిల్
తలైయల్లాల్ కైమ్మాఱిలేనే.

టీక: కొత్తు= (పూల) గుత్తులు, అలర్= వికసించు, కావిల్= తోటలో, మణి= అంద మగు, తడమ్= స్థలమున, కణ్పడై కొళ్ళుమ్= నిద్రించునట్టి, ఇళమ్ కుయిలే= ఓలేత కోకిలా, ఎత్తి శైయుమ్= అన్ని దిక్కులందును, అమరర్= (బ్రహ్మాది)= దేవతలు, పణిన్దు= నమస్కరించి, ఏత్తుమ్= స్తుతించు, ఇరుడీ కేశన్= హృషీకేశుడు, వలిశెయ్య= (తన్ను చూపక) బాధింపగా, నాన్= నేను, ముత్త+ అన్న= ముత్తెము కెనయగు, వెళి= వెలి, (తెల్లని) ముఱవల్= మందహాసమును, శెయ్య= ఎఱ్ఱని, వాయుమ్= అధరము యొక్కయు, ములైయుమ్= స్తనముల యొక్కయు, అళకు= సౌందర్యమును, అళిన్దేన్= పోగొట్టుకొన్నాను, ఎన్= నాకు, తత్తువనై= సత్తాహేతువగు రంగనాథుని, వర= (నా వద్దకు) వచ్చునట్లు, కూవాయ్= పిలిచినచో, తలై+అల్లాల్= శరను వంచి ప్రణమిల్లుట తప్ప. కైమ్మాఱిలేనే= వేరు ప్రత్యుపకారము చేయజాలను.

వివ: శ్రీ విల్లిపుత్తూరులోని యుద్యానవాటికలో వివిధ పుష్పజాతులు వికసించి చూపరులకు మిగుల మనోహరముగా నుండును. ఇట్టి చోట సుఖముగా నిద్రించు భాగ్య మబ్బినది గదా నీకు చిలుకా! బ్రహ్మాది దేవతలుగూడ స్తుతించు హృషీకేశుడు నాకు కనుపించకపోయినందున, నా మందహాసము మటుమాయ మయినది. నా యరుణాధరముల రక్తిమ రూపు మాసినది,

నా వక్షోజములు గూడ బిగువు తప్పినవి. ఇట్టి నాకు సత్తా హేతువగు శ్రీరంగనాథుని చూపగలిగినచో శిరసా ప్రణమిల్లుట తప్ప, నీకు నేను ప్రత్యుపకార మేమియును చేయగల శక్తి నాకు లేదు సుమా!

సీతాదేవికూడ ఆంజనేయున కిట్లే తన కృతజ్ఞత తెల్పెను గదా! ...... "దీనికిఁ బ్రత్యుపకార మేమియున్ దవిలి యొనర్పజాల వసుధాస్థలి వర్ధిలు బ్రహ్మకల్పముల్."

7. పొఙ్గియ పాఱ్కడల్ పళ్లికొళ్వానై
ప్పుణర్వతో రాశైయినాలెన్
కొఙ్గై కిళర్ న్దు కుమైత్తు క్కుతుకులి
త్తావియై యాకులమ్ శెయ్యుమ్
అఙ్గుయిలె యున క్కెన్న మఱైన్దుఱై
వాళియుమ్ శఙ్గుమొణ్ తణ్డమ్
తఙ్గియ కైయవనై వరక్కూవిల్ నీ
నీ శాలత్తరుమమ్ పెఱుతి.

టీక: అమ్= అందమైన, కుయిల్= కోకిల, పొఙ్గియ= పొంగిన, పాఱ్కడల్= పాలకడలిలో, పళ్ళికొళ్వానై= శయనించిన వానితో, పుణర్వతు= సంశ్లేషించుటయను, ఓర్= ఒక, ఆశైయి నాలే= ఆశతో, ఎన్= నా, కొఙ్గై= స్తనములు, కిళర్న్దు= బలిసి, కుమైత్తు= బాధించి, కుతుకులిత్తు= కుతూహలము కల్గించి, ఆవియై= (నా) ప్రాణమును, ఆకులమ్ శెయ్యుమ్= వ్యాకుల పరచుచున్నవి. మఱైన్దు= (నా) కన్నుకప్పి. ఉఱైవు= నివసించినచో, ఉనక్కు= నీకు, ఎన్న= ఏమి (లాభము!) ఆళియుమ్= చక్రమును, శఙ్గుమ్= శంఖమును, తఙ్గియ= అమరిన, కై+అవనై= శ్రీహస్తములు కలవానిని, వర= (నా వద్దకు) వచ్చునట్లు, కూనిల్= పిలిచినచో నీ= నీవు, శాల= చాల, తరుమమ్= ధర్మము, పెఱుతి= చేసినదాన వగుదువు.

వివ: ఓ కోకిలమా! ఉల్లోలమగు క్షీరసాగరమున శయనించిన భగవంతుని సమాగమము కోరిన నా పీనవక్షోజములు పతిసంయోగ కుతూహలముతో నా ప్రాణములు తీయుచున్నవి. ఈ స్థితిలో నీవు నీ కన్నులు గప్పి ఎచ్చట నున్నావు ఇది యుక్తమా? శంఖచక్రాలంకృత కరుడైన భగవంతుని పిలచి ధర్మాత్ముడ వనిపించుకొనుము.

8. శార్ఙమ్ వళైయ వలిక్కుమ్ తడక్కై
చ్చతురన్ పొరుత్త ముడైయన్
నాఙ్గ ళెమ్మిలిరు న్దొట్టియ కచ్చఙ్గమ్
నాన మనను మఱితుమ్
తేఙ్గని మామ్పొழిల్ శెన్దళిర్ కోతుమ్
శిఱు కుయిలే తిరుమాలై
ఆఙ్గు విరై న్దొల్లై క్కూకిత్తియాకి
లవనై నాన్ శెయ్వన కాణే.

టీక: తేమ్= తియ్యని, కని= పండ్లుగల, మా= మామిడిచెట్ల యొక్క, పొళిళ్= తోటలోని(ఫలములు తిని) శెమ్= ఎర్రని, తళిర్= చివుళ్ళను, కోతుమ్= మేయునట్టి, శిఱు= చిరు, కుయిలే= కోకిలా, శార్ఙమ్= శార్ఙధనుస్సు, వళైయ= వలయాకారముగ, వలిక్కుమ్= వంచగల, తడమ్= విశాలమగు, కై= చేతులతో, శతురన్= చతురుడైన, పొరుత్త ముడైయన్= స్నేహగౌరవము గల రంగనాథుడును, నాఙ్గళ్= మేమును, ఎమ్మిల్= (దంపతులమగు) మాలో, ఇరున్దు= (కోపించి) ఉండి, ఒట్టియ= చేసిన, కచ్చఙ్గమ్= వ్యవస్థను, నానుమ్= నేనును, అవనుమ్= ఆతతును, అఱితుమ్= తెలిసికొన్నాము (కాన నీవు), ఆఙ్గు= అచటికి (వెళ్ళి) తిరుమాలై= శ్రియఃపతిని, విరైన్దు=

(నా వద్దకు) పరుగెత్తి వచ్చునట్లు, ఒల్లై= త్వరగా, కూకిత్తియాకిల్= పిలువ గలిగినచో, (తర్వాత) నాన్= నేను, అవనై= వాని యెడ, శెయ్‌వన= చేయు (పనులను) కాణ్= చూడగలవు.

వివ: మామిడితోటలో ప్రవేశించి వగరెక్కిన చివుళ్ళుమెక్కి మత్తెక్కిన ఓ కోకిలా, శార్ఙ్ధనురాకర్షణలో నిపుణుడైన మాధవుడు ఆశ్రితులపై తనకుగల ప్రీతినిగూడ నిలుపుకొనగలవాడే. మా దంపతులము చేసికొన్న ప్రణయ వ్యవస్థ మాకు మాత్రమే తెలియును. కాన నీవు నా ప్రియుడు నా వద్దకు వెంటనే వచ్చు నుపాయము చేసినచో తర్వాత నేనేమి చేయుదునో నీవే చూడగలవు.

9. పైజ్గీళివణ్ణన్ శిరీతర నెన్బతోర్
పాశ త్తకప్పట్టిరున్దేన్,
పొజ్గొళి వణ్డిరైక్కుమ్ పొళిల్ వాళ్
కుయిలే కుఱిక్కొణ్డితు నీకేళ్
శజ్గొడు శక్కరత్తాన్ వర క్కూవుతల్
పొన్ వళై కొణ్డు తరుతల్
ఇజ్గుళ్ళ కావినిల్ వాళ క్కరుతి
లిరణ్డ త్తొన్డ్రేల్ తిణ్ణమ్ వేణ్డుమ్.

టీక: పొజ్గు= అధిక మైన, ఒళి= కాంతి గల, వణ్డు= తుమ్మెదలు, ఇరైక్కుమ్= ధ్వని చేయు, పొళిల్= తోటలో, వాళ్= నివసించు, కుయిలే= కోకిలా, నీ= నీవు, ఇతు= ఇది (నే చెప్పు విషయము), కుఱి+కొణ్డు= గుఱికలిగి (శ్రద్ధతో) కేళ్= వినుము. (నేను) పై= అందమైన, కిళి= చిలుకయొక్క, వణ్ణన్= రంగుగల, శిరీతరన్+ఎన్బతు= శ్రీధరుడు అను, ఓర్= ఒక, పాశత్తు=

పాశమున (వలలో). ఆకప్పట్టు= చిక్కుకొని, ఇరున్దేన్= ఉన్నాను, ఇఙ్గు= ఇచట, ఉళ్ళ= ఉన్న, కావినిల్= తోటతో, వాళ= (నీవు) ఉండవలెనని, కరుతిల్= తలచినచో, శఙ్గొడు= పాంచజన్యమును, శక్కరత్తాన్= చక్రమును గూడ గలవాడు, వర= వచ్చునట్లు, కూవుతల్= కూయుము, (అట్లు కానిచో) పొన్= అందమగు, వళైయై= (అతని) కరకంకణములను, కొణ్డు= తెచ్చి, తెచ్చి, తరుతల్= ఇమ్ము. ఇరణ్డత్తు= ఈ రెంటిలో, ఒన్రు= ఒక (పని), తిణ్ణమ్= దృఢముగా, వేణ్డుమ్= (చేయ) వలెను.

వివ: ఉజ్జ్వలవర్ణముగల తుమ్మెదల ఝుంకారముతో నొప్పారు తోటలో నివసించు కోకిలా! నే చెప్పబోవు దానిని శ్రద్ధగా నాలకింపుము. అందమైన చిలుకవంటి రంగు గల శ్రియఃపతి యనునొక వలలో నేను చిక్కుకొన్నాను. ఈ తోటలో నీ వుండదలచినచో ఆ చక్రధారి నా వద్దకు వచ్చునట్లు మధురముగా కూయుము. అట్లు కానిచో ఆయనయొక్క కర కంకణమును తెచ్చి యిమ్ము. ఈ రెంటిలో ఏదో ఒక పని నీవు చేయక తప్పదు సుమా!

10. **అన్రులక మళన్దానై యుక**
న్దడిమైక్క ణవన్ వలిశెయ్య
త్తెన్రలుమ్ తిఙ్గళు మూడఱు
త్తెన్నైనలియుమ్ ముఱైమై యఱియేన్,
ఎన్రు మిక్కావి లిరున్దిరు
న్దెన్నై త్తతత్తాతే నీయుమ్కుయిలే,
ఇన్రు నారాయణనై వరక్కూవాయే
లిఙ్గుత్తునిన్రుమ్ తురప్పన్.

టీక: అన్రు= నాడు, ఉలకమ్= లోకము (ల)ను, అళన్దానై= (విజృంభించి) కొలిచిన వానిని, ఉకన్దు= ఆశించి, అడిమైక్కణ్= కైంకర్య విషయమున,

అవన్= అతడు, వలి= పలు మోసములు, శెయ్య= చేయునపుడు, తెన్ఱలుమ్= దక్షిణవాయువును, తిజ్గళుమ్= పూర్ణచంద్రుడును, ఊడఱుత్తు= నడుమ చొచ్చి, ఎన్నై= నన్ను, నలియుమ్= బాధించు, ముఱైమై= పద్ధతిని, అఱియేన్ (ఇదమిత్థముగ) తెలిసికొనలేకున్నాను, నీయుమ్= (వారివలె) నీవును, ఎన్ఱుమ్= ఎల్లపుడును, ఇక్కావిల్= ఈ తోటలో, ఇరున్దు+ఇరున్దు= ఉండియుండి, ఎన్నై= (అసలే బాధపడు) నన్ను, తతర్తాతే= ఇంకను బాధింపకుండ, ఇన్ఱు= ఇపుడే, నారాయణనై= నారాయణుని, వర= (నా వద్దకు) వచ్చునట్లు, కూవాయేల్= పిలువక పోయిన. (నిన్ను) ఇఙ్గుత్తునిన్నుమ్ = ఇటనుండి, తురప్పన్= పారద్రోలెదను.

వివ: బలిచక్రవర్తి గర్వ మడచుటకై విజృంభించి ముల్లోకములను కొలిచిన వాని కైంకర్యము చేయ నే నాశపడుచున్నాను. కాని విచిత్ర మేమన ఆ మహాబలియెడ చూపిన కపటమునే ఆ స్వామి నా యెడగూడ పన్ను చున్నాడు. మలయానిలము పూర్ణచంద్రుడును గూడ ఆయనకు తోడై నన్ను వియోగవ్యథ పాలుచేయుచున్నారు. దీనికి కారణము ఎంత యాలోచించి చూచినను నాకు తెలియుట లేదు. నాతో సదా ఈ వనమున నివసించు నీవు గూడ నన్ను బాధించుచుండుట యేమి న్యాయము? నేడు నారాయణుని రమ్మని నీవు పిలువనిచో నీ తోటనుండి నిన్ను వెడలగొట్టుట తప్పదు సుమా!

11. విణ్ణుఱ నీణ్డడి తావి యమైన్దవై
వేఱ్కణ్ మడన్దై విరుమ్బి,
క్కణ్ణుఱ వెన్కడల్ వణ్ణవై క్కూవు
కరుఙ్గుయిలే యెన్ఱ మాత్తమ్,
పణ్ణుఱు నాన్మఱైయోర్ పుతువై మన్నన్
పట్టర్ పిరాన్ కోతైశొన్న,
నణ్ణుఱు వాశకమాలై వల్లార్
నమోనారాయణాయ వెన్బారే.

ఆణ్డాళ్ తురువడికళే శరణమ్.

టీక: వేర్= వేలాయుధము వంటి, కణ్= కన్నుల (చూపుల)తో, మడన్దై= స్త్రీత్వపూర్తి గలిగి, పణ్డుఱు= స్వరప్రధానమైన, నాన్మఱైయోర్= చతుర్వేదవేత్తలును (నివసించునట్టి), పుత్తువై= శ్రీవిల్లిపుత్తూరుకు, మన్నన్= నిర్వాహకుడైన, పట్టర్‌పిరాన్= పెరియాళ్వారుల (పుత్రికయగు), కోదై= గోదాదేవి, విణ్= పరమాకాశపర్యంతము, ఉఱ= వ్యాపించు, నీణ్డు= పొడవైన, అడి= పాదములతో, తావియ= కొలిచిన, మైన్దనై= సర్వసమర్థుని, విరుమ్బి= సంశ్లేషింపదలచి, కడల్= సముద్రమువంటి, వణ్ణనై= రంగుగల వానిని, ఎన్= నా యొక్క, కణ్+ఉఱ= కన్నులకు విషయ (నేత్రగోచర) మగు నట్లుగా, కూవు= కూయవలెను, ఎన్ఱ= అని, మాత్తమ్= పాశురములుగా, శొన్న= పల్కినదై, నణ్+ఉఱు= బాగుగ (భగవద్విషయమును) తెలియజేయ గల, వాశకమ్+మాలై= వచన మాలికను, వల్లార్= అభ్యసించగలవారు, నమో నారాయణాయ+ఎన్బారే= (పరమపదమున) నారాయణునకు నమస్కారము అని పల్లాండు పాడగలరు.

వివ: గోదాదేవి బల్లెమువలె ఇతరులకు గ్రుచ్చుకొను చూపులు గలది. చతుర్వేదవిదులగు ద్విజోత్తములు నివసించు శ్రీవిల్లిపుత్తూరులో పెరియాళ్వారుకు పుత్రికగా అవతరించినది. భూమ్యాకాశములను కొలిచినట్టి త్రివిక్రముని సంశ్లేషింపగోరి ఆ సాగర నీలవర్ణుని నా వద్దకు వచ్చునట్లు మధురకూజితము చేయవలెను అని కోకిలను గూర్చి ఆమె యీ దశకమున పాడినది. ద్రావిడగాథా రూపమున భగవద్గుణానుసంధాన ప్రధానముగా ఆమె కూర్చిన ఈ వాఙ్మాలను అభ్యసించినవారు పరమపదము చేరి శ్రీమన్నారా యణుని విషయముగా పల్లాండు పాడుచు అటనే నిత్యనివాసము చేయగలరు.

ఆండాళ్ శ్రీచరణములే శరణము

***

ఆరవ తిరుమొళి: వారణమాయిరమ్.

అవ: గోదాదేవి ప్రియునితో జరిగిన తన స్వప్న సమాగమము నిట్లు వర్ణించుచున్నది. ఇది వైష్ణవులు పాణిగ్రహణోత్సవములలో పాడుదురు.

***1. వారణ మాయిరఞ్జూ ఴ వలఞ్జెయ్తు**
నారణనమ్బి నడక్కిన్గా నెన్టెతిర్,
పూరణపొఱ్కుడమ్ వైత్తుప్పుర మెఙ్గుమ్,
తోరణమ్ నాట్ట క్కనా క్కణ్ణేన్ తో ఴీ నాన్.

టీక: తోళీ= చెలీ! నారణన్= నారాయణుడైన (సర్వ జీవరాసులకు నెలవైన), నమ్బి= (సౌలభ్యగుణ) పూర్ణుడు (కృష్ణుడు). ఆయిరమ్= వెయ్యి, వారణమ్= వారణము (ఏనుగు)లు, శూళ= చుట్టు కొని యుండగా, వలమ్ శెయ్తు= ప్రదక్షిణముగా, నడక్కిన్ఱాన్+ఎన్ఱు= నడచివచ్చుచున్నాడని, ఎతిర్= (ఆ స్వామి) కెదురుగా, పొన్= సువర్ణమయమైన, పూరణమ్+కుడమ్= పూర్ణకుంభములు, పుణమ్+ఎఙ్గుమ్= ఎదుట నంతట, వైత్తు= ఉంచి, తోరణమ్= తోరణస్తంభములు, నాట్ట= నాటుచున్నట్లు, నాన్= నేను, కనా+కణ్డేన్= కలగంటిని.

వివ: ఓ సఖీ! నేనిట్లు కల గన్నాను. సమస్తజీవులకు అంతర్యామియై సౌలభ్యగుణపూర్ణుడగు శ్రీకృష్ణుడు, వెయ్యి వారణములతో ప్రదక్షిణముగా ఈ నగరమున నూరేగుచు వచ్చుచున్నాడు. ఆ స్వామి కెదురుగా సువర్ణ పూర్ణకుంభము లుంచి తోరణస్తంభములు నాటుచున్నారు.

2. నాళై వతువై మణమెన్ఱు నాళిట్టు
ప్పాళై కముకు పరిశుడై ప్పన్దఱ్కీఴ్
కోళరి మాతవన్ కోవిన్దనెన్బానోర్,
కాళై పుకుత క్కనా క్కణ్డేన్ తోఴీ నాన్.

టీక: తోళీ= ఓ చెలీ! నాళై= రేపు, వతువై= వధువుకు, మణమ్= వివాహము, ఎన్ఱు= అని, నాళ్= ముహూర్తము, ఇట్టు= ఇడి, (నిశ్చయించి) పాళై= మట్టలతో, కముకు+ఉడై= క్రముక (పోక) వృక్షములు కట్టిన, పరిశు= సొగసు, ఉడై= గల, పన్దల్+కీళ్= పందిరిక్రింద, కోళ్= బలము గల, అరి=హరి (సింహము) వంటి, మాతవన్= మాధవుడు (పరమ రసికుడైనవాడు), కోవిందన్+ ఎన్బాన్= గోవుల గాపాడుటయే వృత్తి గాగల, ఓర్= ఒక, కాళై= యువకుడు, పుకుత= ప్రవేశించినట్లు, నాన్= నేను, కనాక్కణ్డేన్=కలగన్నాను.

వివ: రేపు పెండ్లికి ముహూర్తము పెట్టి మా పెద్దలు పెండ్లి పందిరికి పోకచెట్లు కట్టి అలంకరింపగా గోరక్షకుడైన శ్రీకృష్ణుడు అట ప్రవేశించినట్లు నేను కల గంటిని. ఆ యువకుడు సుందరుడగుట మాత్రమేగాక సింహ విక్రముడుగూడ నగుట విశేషము.

3. ఇన్దిర నుళ్ళిట్ట తేవర్కుழా మెల్లామ్
వన్దిరు న్దెన్నై మకళ్ పేశి మన్దిరిత్త,
మన్దిరక్కోడి యుడుత్తి, మణమాలై
అన్దరి శూట్ట క్క నా క్కణ్డేన్ తోழీ నాన్.

టీక: తోళీ= ఓ చెలీ! ఇన్దిరన్+ఉళ్ళిట్ట= ఇంద్రుడు లోనుగాగల తేవర్= దేవతల, కుళామ్= గుంపు, ఎల్లామ్= అంతయును, వన్దు= (భూమికి నడచి) వచ్చి, ఇరున్దు= (శ్రద్ధతో) ఉండి, ఎన్నై= నన్ను, మకళ్= పెండ్లి కుమార్తెగా, పేశి= మాట్లాడి, మన్దిరిత్తు= మంత్రించి, (తమలో తామాలోచించుకొని) అన్దరి= ఆడుబిడ్డ, (భర్త సోదరి) దుర్గ, మన్దిరమ్+కోడి= మంత్రించిన వస్త్రములు (పసుపు బట్టలు) ఉడుత్తి= కట్టబెట్టి, మణమ్+

మాలై= కల్యాణ (పుష్ప) మాలికను. శూట్ట= (నాకు) చుట్టినట్లు, నాన్ కనాక్కణ్డేన్= నేను కలగన్నాను.

వివ: ఇంద్రాది దిక్పాలు రందరును శ్రీ మహావిష్ణువుతో నా కల్యాణము చేయింప మా యింటికి వచ్చినారు. మా తండ్రిగారితో కేశవునకు నన్నిచ్చునట్లు ఆలోచనలు చేసినారు. తర్వాత మా ఆడుబిడ్డ దుర్గాదేవి పసుపుబట్టలతో పూలమాలలతో నన్ను అలంకరించినది.

4. నాత్తిశై త్తీర్తజ్గొణర్న్దు నని నల్కి,
ప్పార్పనచ్చిట్టర్ కళ్ పల్లా రెడుత్తేత్తి,
పూప్పునై కణ్ణి ప్పునితనో డెన్ఱన్నై,
క్కాప్పు నాణ్ కట్ట క్కనా క్కణ్డేన్ తో *ழி*నాన్.

టీక: తోళీ= చెలీ, పార్పన+ శిట్టర్కళ్= బ్రాహ్మణశ్రేష్ఠులు, పల్లార్= పలువురు, నాల్+తిశై= నలుదిక్కుల నుండు, తీర్తమ్= తీర్థములు, కొణర్న్ద= కొనివచ్చి, నని= బాగుగా, నల్కి= ప్రోక్షించి, ఎడుత్తు= (గొంతు) ఎత్తి= స్తుతించి, (మంగళాశాసనము చేసి) పూ= (వివిధ) పుష్పములతో, పునై= అలంకరింపబడిన, కణ్ణి= మాలిక గల, పునితన్+ఓడు= పునీతు (డగుకృష్ణు) నిచే, ఎన్ఱన్నై= నాకరమున, కాప్పునాణ్= కంకణసూత్రమును, కట్ట= కట్టించి నట్లునాన్ కనాక్కణ్డేన్= నేను కలగంటిని.

వివ: ద్విజవర్యులు చాలమంది దశదిశలనుండి పవిత్రనదీ తీర్థము కొని తెచ్చి పలుమారు మమ్ము ప్రోక్షించి శ్రావ్యకంఠములతో మంగళాశాసనము చేసిరి. తర్వాత వివిధ పుష్పరమ్యమాలికను ధరించియుండు మాధవునిచే నాకరమున కంకణము కట్టించిరి.

5. కతిరొళి తీపమ్ కలశముడ నేన్ది
చ్చతిరిళ మజ్గైయర్ తామ్ వన్దెతిర్ కొళ్ళ

మతురైయాన్ మన్న వడినిలై తొట్టెఙ్గుమ్
అతిర ప్పుకుత క్కనా క్కణ్డేన్ తోళీనాన్.

టీక: తోళీ= చెలీ, శతిర్= చాతుర్యమును, ఇళమ్= లే(బ్రాయమును గల, మజ్లైయర్ తామ్= యువతులగు పుణ్యస్త్రీలు, కతిర్= సూర్యునివంటి, ఒళి= తేజస్సుగల, దీపమ్= దీపముగల, కలశమ్= (సువర్ణ) కలశములను, ఉడన్+ఏన్ది= చేతులతో దాల్చి, వన్దు= వచ్చి, ఎతిర్కొళ్ళ= ఎదురుకొనగా, మతురైయార్= మధురావాసులకు, మన్నన్= ప్రభువు (శ్రీకృష్ణుడు), అడినిలై= (తన) పాదుకలను, తొట్టు= ((ప్రక్కవారికి) ఇచ్చి, ఎఙ్గుమ్= (భూమి) అంతయును, అతిర= అదరగా, పుకుత= (నడచి) వచ్చుచున్నట్లు, నాన్ కనాక్కణ్డేన్= నేను కలగంటిని.

వివ: బుద్ధిచతురలును, సుందరలును నగు పుణ్యస్త్రీలు, సూర్యతేజము గల సువర్ణ దీపకలశముల నెత్తుకొని యణకువతో నెదురురాగా ఉత్తర మధురాపతి శ్రీకృష్ణుడు తన పాదుకలను ప్రక్కవారి కిచ్చి భూమి యదరు నట్లు కల్యాణవేదిక వద్దకు వచ్చినట్లు నేను కలగంటిని.

6. మత్తళ జ్గొట్ట వరి శఙ్గమ్ నిన్డూత
ముత్తుడై త్తామమ్ నిరై తాళ్ న్ద పన్దల్కీళ్
మైత్తునన్ నమ్బి మతుశూతన్ వన్దెన్నై
కైత్తలమ్ కుత్తక్క నాక్కణ్డేన్ తోళీనాన్.

టీక: తోళీ= చెలీ, మత్తళమ్= మర్దళము (మద్దెల)లు, కొట్ట= కొట్ట (వాయింప)గా, వరి= రేఖలు గల, శఙ్గమ్= శంఖము, నిన్డు= నిలచి, ఊత= ఊదగా, ముత్తుడై+తామమ్= ముత్యాలదామ (హార) ముల, విరై= వరుసలు, తాళ్న్ద= వ్రేలాడు, పన్దల్ కీళ్= పందరిక్రింద, మైత్తునన్= మేనరికపు బంధుత్వముగల, నిమ్బి= (గుణ) పూర్ణుడైన, మతుశూతన్=

మధు సూదనుడు, వన్దు= వచ్చి, ఎన్నై= నన్ను (నా) కై + తలమ్= కరతలమును, పత్త= పట్టుకొన్నట్లు, నాన్ కనాక్కణ్డేన్= నేను కలగంటిని.

వివ: మృదంగములు దివ్యశంఖములు మ్రోగగా ముత్యాలహారములు తలకు తగులునట్లు వేసిన పందిరిలో నాకు మేనబావయగు శ్రీకృష్ణుడు తానే వచ్చి నా పాణిగ్రహణము చేసికొనెను.

7. వాయ్ నల్లార్ నల్ల మఱై యోతి మన్దిరత్తాల్,
పాశిలై నాణల్ పడుత్తు ప్పరితి వైత్తు,
క్కాయ్ శిన మాకళి అన్నా నెన్కా ప్పత్తి,
త్తీవలమ్ శెయ్య క్కనా క్కణ్డేన్ తోழீనాన్.

టీక: తోళీ= చెలీ! వాయ్నల్లార్= మంచికంఠస్వరము గలవారు, నల్ల= మంచి, మఱై= వేదములు, ఓతి= చదివి, మన్దిరత్తాల్= ఆ యా మంత్రములతో, పాశు= పచ్చని, ఇలై= ఆకులు గల, నాణల్= దర్భలను, పడుత్తు= (అగ్నికి చుట్టును) పఱచి, పరిపరిధులను, వైత్తు= వేసి, కాయ్= మిక్కిలి, శినమ్= కోపము గల, మా= మదించిన, కళిఱు అన్నాన్= గుణమును బోలిన (కృష్ణుడు), ఎన్= నా, కై= చేయి, పత్తి= పట్టుకొని, తీ= అగ్నిని, వలమ్‌శెయ్య= ప్రదక్షిణము చేసినట్లు, నాన్ కనాక్కణ్డేన్= నేను కలగంటిని.

వివ: ద్విజశ్రేష్ఠులు శ్లాఘ్యకంఠములతో వేదాధ్యయనము చేయుచు తగిన మంత్రములు పలుకుచు పచ్చని దర్భలను అగ్నిచుట్టును పరచిరి. తర్వాత అగ్నిలో సమిధలుంచి హోమము చేయసాగిరి. అప్పుడు మదగజమును బోలిన శ్రీకృష్ణుడు తన దృఢహస్తముతో నా పాణిగ్రహణము చేసి హోమ గుండమునకు ప్రదక్షిణము చేసెను.

8. ఇమ్మైక్కు మేழ்ழ్ పిఱవిక్కుమ్ పత్తావాన్,
నమ్మై యుడైయవన్ నారాయణన్ నమ్బి,
శెమ్మై యుడైయ తిరుక్కైయాల్ తాళ్ పత్తి
అమ్మి మితిక్క క్కనా క్కణ్డేన్ తోழிనాన్.

టీక: ఇమ్మైక్కుమ్= ఈ జన్మకును, ఏళేశు పిఱవిక్కుమ్= ఏడేడు జన్మముల కును (సర్వదా), పత్తావాన్= తోడునీడయును, నమ్మైయుడైయవన్= మనకు స్వామియును, నమ్బి= పూర్ణుడును, నారాయణన్= నారాయణుడును నగు కృష్ణుడు, శెమ్మై= ఎరుపును, ఉడైయ= కలిగిన, తిరు+కై+ఆల్= (తన) శ్రీ హస్తముతో, తాళ్= (నా) పాదము, పత్తి= పట్టుకొని, అమ్మి= సన్నికల్లును, మితిక్క= త్రొక్కించినట్లు, నాన్ కనాక్కణ్డేన్= నేను కలగంటిని.

వివ: సదా తోడునీడగా మనలను కాపాడుచుండువాడును, సృష్టిస్థితి కారకుడును, శ్రీమన్నారాయణస్వరూపుడును నగు శ్రీకృష్ణుడు తన కరముతో నా పాదము పట్టుకొని నాచే సన్నికల్లు తొక్కించి నాతో ఏడడుగులు వేసెను.

9. వరి శిలై వాణ్ ముక త్తెన్నై మార్ తామ్ వన్దిట్టు
ఎరి ముకమ్ పారి త్తెన్నై మున్నే నిఱుత్తి
అరిముక నచ్చుతన్ కైమే లెన్కై వైత్తు
పొరి ముక న్దట్ట క్కనా క్క ణ్డే తో ழீ నాన్

టీక: తోళీ= ఓ చెలీ! వరి= అందమైన, శిలై= విల్లు వంటి నొసలును, వాళ్= ప్రకాశించు, ముకత్తు= ముఖమును గల, ఎన్=నా, ఐమ్మార్తామ్= అన్నదమ్ములు, వన్దిట్టు= వచ్చి, ఎరిముగమ్= అగ్నిముఖమును, పారిత్తు= సేవించి, ఎన్నై= నన్ను, మున్నే= ముందు, నిఱుత్తి= నిలువబెట్టి, అరిముకన్= హరి(సింహ) ముఖుడగు, అచ్చుతన్= అచ్యుత (శ్రీకృష్ణ) నియొక్క కైమేల్= చేతి మీద, ఎన్ కై= నా చేయి, వైత్తు= వేసి (ఉంచి), పొరి= బొరుగు

(పేలా) లను, ముకన్దు= ఎత్తి, అట్ట= అగ్నిలో నుంచినట్లు, నాన్ కనాక్కణ్డేన్= నేను కలగంటిని.

వివ: సొగసైన వింటివంటి నొసళ్ళతో నొప్పుచు ప్రకాశించు ముఖములతో నా సోదరులందరును వచ్చి అగ్ని ముఖమున కెదురుగ సిగ్గుతో వెనుక నున్న నన్ను ముందు నిలిపిరి. తర్వాత సింహపరాక్రముదును భక్తుల నెట్టి స్థితిలోను వదలనివాడును నగు శ్రీకృష్ణుని చేయి నా చేతనుంచిరి. మా దంపతులము బొరుగుల నెత్తి యగ్నిలో వైచితిమి.

10. కుఙ్కుమ మప్పి క్కుళిర్ శాన్దమ్ మట్టిత్తు,
మఙ్గలవీతి వలమ్ శెయ్తు మణనీర్
అఙ్గ వనోదు ముడన్ శె న్ఱఙ్గానైమేల్
మఞ్జన మాట్టక్కనా క్కణ్డేన్, తో *ழீ*నాన్

టీక: తోళీ= చెలీ! కుఙ్కుమమ్= కుంకుమ, అప్పి= (శరీరమున) అలది, కుళిర్= చల్లని, శాన్దమ్= చందనము, మట్టిత్తు= పట్టించి, మణమ్+నీర్= వసంతజలమును, మఙ్గలమ్= (వివాహ) మంగళమునకై (అలంకరింపబడిన) వీతి= వీథులందు, వలమ్= ప్రదక్షిణము, శెయ్తు= చేసి (వచ్చి), అఙ్గు= ఆ వీథిలో, ఆనైమేల్= ఏనుగుమీద (ఉండు), అవన్+ఓడుమ్= ఆ కృష్ణునితో కూడ, శెన్ఱు= పోయి, అఙ్గు= అప్పుడు, ఉడన్= (వానితో) గూడ, మఞ్జనమ్= వసంతములు, ఆట్ట= ఆడినట్లు, నాన్ కనాక్కణ్డేన్= నేను కలగన్నాను.

వివ: కుంకుమపొడి దేహమున అలది దివ్యచందనము రాచుకొని వసంత జలముతో కలయంపి జల్లిన వీథులందు ప్రదక్షిణముగ గజారూఢులమై

వచ్చినాము. ఆ శ్రీకృష్ణునితో తర్వాత వసంతము లాడినట్లు నేను కల గన్నాను.

***11. ఆయనుక్కాక త్తాన్ కణ్డ కనావినై,**
వేయర్ పుక ழ் విల్లిపుత్తూర్‌కోన్ కోతైశొల్,
తూయ తమిழ் మాలై యీ రైన్దుమ్ వల్లవర్,
వాయు నన్మక్కళై పెత్తు మక్కிழ் వరే.

ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్.

టీక: వేయర్= వేదవేత్త (లగు శ్రీవైష్ణవు) లచే, పుకళ్= సుతింపబడు, విల్లిపుత్తూర్= శ్రీ విల్లి పుత్తూరు వారికి, కోన్= నిర్వాహకులగు పెరియాళ్వారుల పుత్రికయగు) కోతై= గోదాదేవి, ఆయనుక్కు= గోపకులమున నవతరించిన కృష్ణునకు, ఆక= (అనన్యార్హురాలు) గా, తాన్= తాను, కణ్డ= కన్న, కనావినై= కలను, శొల్= పల్కినదై, తూయ= పవిత్ర మగు, తమిళ్ మాలై= తమిళభాషా రూపమాలిక యగు ఈర్+ఐన్దుమ్= రెండు అయిదు (పదిపాశురము)లను. పల్లవర్= అనుసంధింపగలవారు, వాయుమ్= (తమ మనస్సుకు) ఇంపగు, నల్= మంచి, మక్కళై= పుత్రులను (శిష్యులను), పెత్తు= పొంది, మకిళ్వర్= ఆనందింపగలరు.

వివ: శ్రీ వైష్ణవులు సదా వినుతించు పెరియాళ్వారుల పుత్రిక ఆండాళ్. యాదవకుల దీపమగు శ్రీకృష్ణునికే ధర్మపత్ని యగునట్లు తాను కన్న కలను విశుద్ధము మృదుమధురమును అగు ద్రావిడభాషలో ఆమె అనుగ్రహించినది. దీనిని సదా కంఠస్థమాలికగ దాల్చువారు విధేయులగు బిడ్డలను శిష్యులను పొందగలరు. కన్యలు పఠించినచో కృష్ణునివంటి వరుని, పురుషులు పఠించినచో విష్ణుచిత్తుల వలె భగవదనన్యార్హు లగు బిడ్డలను పొందగలరు.

ఆండాళ్ శ్రీ చరణములే శరణము.

***

ఏడవ తిరుమొళి: కిరుప్పూరమ్ నాఱుమో

అవ: ఇందు గోదాదేవి స్వామి హస్తమున ధరించు పాంచజన్యముతో నిట్లు సంభాషించుచున్నది ---

***1. కరుప్పూరమ్ నాఱుమో కమలప్పూ నాఱుమో,
తిరుప్పవళ చ్చెవాయ్ తాన్ తిత్తి త్తిరుక్కుమో,
మరు ప్పొశిత్త మాతవన్ఱనన్ వాయ్చ్చువైయుమ్ నాత్తముమ్,
విరుప్పుత్తు క్కేట్కిన్ఱేన్ శొల్లాழிవెణ్ శఙ్గే**

టీక: అళి= గంభీరమై, వెళ్= తెల్లని, శఙ్గే= ఓ శంఖమా! మరుప్పు= (కువలయాపీడము యొక్క) దంతమును, ఒశిత్త= విరచి (దానిని చంపిన) మాతవన్ఱన్= శ్రియఃపతి (యగు సర్వేశ్వరుని) యొక్క, వాయ్= అధరముయొక్క, శువైయుమ్= రసమును, నాత్తముమ్= పరిమళమును, విరుప్పుత్తు= అనుభవింప గోరి, కేట్కిన్ఱేన్= అడుగుచున్నాను. తిరు= (సౌందర్య) శ్రీగల, పవళమ్= పవడము వంటి, శెమ్= ఎఱ్ఱని, వాయ్తాన్= క్రీబెదవి, కరుప్పూరమ్= పచ్చకర్పూరము వలె, నాఱుమో= పరిమళించునా? (లేక) కమలమ్+పూ= ఎఱ్ఱదామర పుష్పమువలె, నాఱుమో= పరిమళించునా (దాని రుచి) తిత్తిత్తి రుక్కుమో= మధురముగా నుండునా? శొల్= చెప్పుమా.

వివ: ఓ గంభీరమగు తెల్లని పాంచజన్యమా! కువలయాపీడమను మద గజముయొక్క దంతము నూడబెరికి దానిని చంపిన మహాబలవంతు డయిన శ్రీకృష్ణుడు అధరముయొక్క రుచి యెట్లుండునో తెలుపుము. ఆయన ప్రవాళాధరము పచ్చకప్పురపు పరిమళములు వెదజల్లునా? లేక యెఱ్ఱదామర యొక్క సుగంధము దానినుండి వెలువడునా? ఆ యధరము సుధామధుర ముగా నుండునా?

**2. కడలిల్ పిఱన్దు కరుతాతు, పఞ్జశన
నుడలిల్ వళర్న్దు పోయూ ఱ్ఱియాన్ కైత్తల
త్తిడరిల్, కుడియేఱి త్తీయ వశురర్,
నడలైప్పడ ముఴఙ్గుమ్ తోత్తత్తాయ్ నఱ్చఙ్గే**

టీక: కడలిర్= (పాల) కడలిలో, పిఱన్దు= పుట్టి, పఞ్చశనన్= పంచజను డను రాక్షసుని యొక్క, ఉడలిల్= ఒడలిలో, వళర్న్దు= వృద్ధి చెంది కరుతాతు= (ఆ విషయము) తలవకుండ, పోయ్= అక్కడ నుండి పోయి, ఊళియాన్= కాలాధిపతి (సర్వేశ్వరుని) యొక్క కై+తలమ్+ఇడరిల్= కరతల మను ప్రదేశమున, కుడియేఱి= ఎక్కి, (అమరి) తీయ= దుష్టులైన, అశురర్= అసురులు నడలై+పడ= గడగడ లాడునట్లు, ముళఙ్గుమ్= ధ్వనించునట్టి, తోత్తత్తాయ్= అందముగల, నల్+శఙ్గే= మంచిశంఖమా, (నా మాటకు బదులు చెప్పుము).

వివ: నీవు పాలకడలితో పంచజను డను రాక్షసుని ఒడలిలో పెరిగినావు, అది తలచకుండ ఆ స్థలము వదలి సర్వేశ్వరుని శ్రీ హస్తము నలంకరించి దుష్టరాక్షసులగుండె లవియునట్లు పర్జన్యఘోషము చేయు నో పాంచ జన్యమా! నాకు సమాధాన మిమ్ము.

**3. తడవరైయిన్ మీతే శరఱ్కాల చ్చన్దిరన్,
ఇడైయువావిల్ వన్దెఱ్ఱున్దార్ పోల్, నీయుమ్
వడమతురైయార్ మన్నన్ వాశుతేవన్ కైయిల్,
కుడయేఱి వీత్తిరున్దాయ్ కోల ప్పెరుమ్ శఙ్గే.**

టీక: కోలమ్= అందమును, పెరుమైయుమ్= పేర్మియును గల, శఙ్గే= శంఖమా, శరఱ్కాలమ్= శరత్కాలమున, శన్దిరన్= (పూర్ణ) చంద్రుడు,

ఉవాఇడైయిల్= పున్నమినాడు, తడమ్= పెద్ద, వరైయిన్ మీతు= ఉదయగిరిని, కిట్టి= సమీపించి, ఎళున్దాల్+పోల్= ఉదయించినట్లు, నీయుమ్= నీవుగూడ; వడమతురైయార్= ఉత్తరమధురావాసులకు, మన్నన్= ప్రభువై, వాసుతేవన్= వాసు దేవుని యొక్క, కైయిల్= చేతిలో, కుడియేఱి= అమరి, వీత్తిరున్దాయ్= గొప్పఠీవితో నున్నావు.

వివ: అందమున ఘనతయునుగల ఓ శంఖమా! శరత్కాలమున పూర్ణ చంద్రుడు పూర్ణమి నా డుదయగిరిశిఖరమున పొడమినట్లే నీవును ఉత్తర మధురాపతియగు వాసుదేవుని శ్రీహస్తమున మిక్కిలి ఠీవితో ప్రకాశించు చున్నావు గదా!

4. శన్దిరమణ్డలమ్పోల్ తామోతరన్ కైయిల్,
అన్దర మొన్ఱిన్ఱి యేఱి యవన్ శెవియిల్,
మన్దిరమ్ కొళ్వాయే పోలుమ్ వలమ్బురియే,
ఇన్దిరను మున్నోడు శెల్వత్తు క్కేలానే.

టీక: శన్దిరమణ్డలమ్+పోల్= చంద్రమండలము వలె, తామోతరన్= దామోదరుని, కైయిల్= హస్తమున, అన్దరమ్+ఒన్ఱు+ఇన్ఱి= ఒక క్షణము గూడ ఎడబాటు లేక, ఏఱి= ఇమిడి యుండి, అవన్= వాని, శెవియిల్= చెవిలో, మన్దిరమ్ కొళ్వాయే పోలుమ్= రహస్యము పల్కువానివలె నుండు, వలమ్బురియే= ఓ వలమురి శంఖమా! ఇన్దిరనుమ్= దేవేంద్రుడును, శెల్వత్తుక్కు= సంపదకు వలె కట్టు సందర్భమున, ఉన్నోడు= నీతో, ఏలాన్= సమానము కాలేదు.

వివ: దామోదరుని చేతిని ఒక్కక్షణము గూడ వదలకుండ నుండి చంద్రునివలె తెల్లని కాంతితో ప్రకాశించుచు నీవు అతని చెవిలో ఏవో రహస్యములు

పల్కుచున్నట్లున్నావే? ఇట్టి ఘనత గరీల నీ యీ స్నేహసంపద దేవేంద్రున కేదీ?

5. **ఉన్నోడుడనే యొరు కడలిల్ వాళ్వారై**
ఇన్నా రినైయా రెన్టెణ్ణు వా రిల్లై కాణ్
మన్నాకి నిన్ఱ మతుశూతన్ వాయముతమ్
పన్నాళు ముణ్గిన్ఱాయ్ పాఞ్జ శన్నియమే.

టీక: పాఞ్చశన్నియమే= ఓ పాంచజన్యమా! ఒరు కడలిల్= ఒక సముద్రమున, ఉన్నోడు+ఉడనే= నీతో గూడ, వాళ్వారై= వర్తించువారిని, ఇన్నార్= ఇట్టి (స్వరూపము గల) వారు అని. ఎణ్ణువార్= తలచువారు, ఇల్లైకాణ్= లేరు గదా, మన్నాకి= సర్వనిర్వాహకుడుగా, నిన్ఱ= నిలచిన, మతుశూతన్= మధుసూదనుని, వాయ్+అముతమ్= అధరామృతమును, పల్నాళుమ్= పలు (ఎల్ల) కాలమును, ఉణ్గిన్ఱాయ్= భుజించుచున్నావు గదా! శొల్= చెప్పుము.

వివ: క్షీరసాగరమున నీతో బుట్టిన వస్తువులు చాల కలవు. కాని వానిని ఎవ్వరును ఎప్పుడును తలవరు గదా! మధుసూదనుని యధరామృతము ఎల్లకాలమును గ్రోలు భాగ్యము బడయగల్గిన నీ వెంత గొప్పదానవు?

6. **పోయ్ త్తీర్తమాడా తేనిన్ఱ పుణర్ మరుతమ్,**
శాయ్ త్తీర్తాన్ కైత్తలత్తే యేఱి కుడికొణ్డు,
శేయ్ త్తీర్తమాయ్ నిన్ఱ శెఙ్గణ్మాల్ తన్నుడైయ,
వాయ్తీర్తమ్ పాయ్ న్దాడవల్లాయ్ వలమ్బురియే.

టీక: పోయ్= (బహుదూరము) పోయి, తీర్త్తమ్= (గంగాది) తీర్థములందు, ఆడాతే= నీరాడకుండ, నిన్ఱ= (రాక్షసావిష్టమై) నిలచిన, పుణర్= జత గలసిన, మరుతమ్= మద్దిచెట్లను, శాయ్త్తు= పడగొట్టి, ఈర్త్తాన్= ఈడ్చుకొని

పోయిన కృష్ణుని, కై+తలత్తు= శ్రీహస్తమున, ఏఱి= ఉండి, కుడికొణ్డు= నివసించుచు, శేయ్= మిక్కిలి, తీర్తమ్+ఆయ్= పావనమై, నిన్ఱ= నిలచిన, శెజ్గణ్ మాల్ తన్నుడైయ= పుండరీకాంక్షుడగు కృష్ణుని, వాయ్తీర్త్తమ్= అధరామృతమును, పాయ్న్దు= ఆస్వాదించి, ఆడవల్లాయ్= స్నానమాడ గలిగిన, వలమ్బురియే= ఓ పాంచజన్యమా! శొల్= చెప్పుము.

వివ: బహుదూరము పోయి గంగాది తీర్థములందు స్నానమాడు శ్రమ అక్కరలేకుండ మద్దిచెట్లును కూల్చి ఈడ్చుకొనిపోయిన కృష్ణుని చేతిలో నిలచియుండి అతని పవిత్రమైన అధరామృతమును పానము చేయుచు దానిలో స్నానమాడు ఓ పాంచజన్యమా! నాకు సమాధానమిమ్ము. శంఖమున బోసినగాని తీర్థము కాదుగదా!

7. శెజ్గమల నాణ్మలర్ మేల్ తేనుకరు మన్న మ్పోల్
శెజ్గట్కరు మేని వాశుతేవనుడైయ
అజ్గైత్తల మేఱి యన్నవశమ్ శెయ్యుమ్
శజ్గరైయా వున్ శెల్వమ్ శాల వ౺ కియతే.

టీక: నాళ్= అపుడే వికసించిన, శెమ్+కమలమ్= ఎఱ్ఱదామర యొక్క మలర్మేల్= పూవు మీద, తేన్= మధువును, నుకరుమ్= పానము చేయు, అన్నమ్+పోల్= హంసవలె, శెమ్= ఎఱ్ఱని, కణ్= కన్నులను, కరు= నల్లని, మేని= మేనును గల, వాసుతేవనుడైయు= వాసుదేవునియొక్క అమ్= అందమైన, కైత్తలమ్+ ఏఱి= హస్తతలమున నిలచి, అన్నవశమ్ శెయ్యుమ్ శయనించు, శఙ్గు+అరైయా= ఓ శంఖరాజమా, ఉన్= నీ, శెల్వమ్= సంపద, శాల= చాల, అళకియతు= అందమైన గదా! శొల్= పల్కుము!

వివ: అపుడే వికసించిన కమలముపై కూర్చొని మధువు త్రావు రాజ హంసను తలపించునట్లున్నావు నీవు. నీలమణిని బోలిన యా పద్మాక్షుని కరతలమున శయనించు నో శంఖమా! నీ విభవము లోకోత్తరము గదా!

8. ఉణ్బతు శొల్లి లులకళన్దాన్ వాయముతమ్,
కణ్పడై కొళ్ళిల్ కడల్వణ్ణన్ కైత్తలత్తే
వణ్ పడైయా రున్మేల్ పెరుమ్ పూశల్ శాత్తు కిన్దార్
పణ్బల శెయ్ కిన్దాయే పాఞ్జశన్నియమే.

టీక: పాఞ్చశన్నియమే= ఓ పాంచజన్యమా! ఉణ్బతు= (నీ) ఆహారమును, శొల్లిల్= పేర్కొన్నచో, ఉలకు+అళన్దాన్= లోకమును కొలిచిన వానియొక్క వాయ్+అముతమ్= అధరామృతము, కణ్బడై= నిద్రించుట, కొళ్ళిల్= చెప్ప బూనినచో, కడల్= సాగరమువంటి, వణ్ణన్= (శరీర) వర్ణము గలవాని, కై+తలత్తు= శ్రీహస్తమును; పెణ్బడైయార్= (ఆ యధరామృతపానాసక్తలగు) స్త్రీలందరును, ఉన్మేల్= నీ మీద, పెరుమ్+పూశల్= మహాయుద్ధము చేయునట్లు, శాత్తుకిన్దార్= చేయెత్తి పిలుచుచున్నారు. పణ్+పల= అన్యాయములు చాల, శెయ్కిన్దాయ్= చేయుచున్నావు గదా!

వివ: ఓ పాంచజన్యమా! నీ యాహారమా త్రివిక్రముని యధరామృతము. నిద్రయా సాగరనీలవర్ణుని పాణితలమున; ఆ యధరామృతము నాశించు కన్యకలు నీతో కలహించుటకో యనునట్లు చేతులు చాచుకొని నీ మీదకు వచ్చుచున్నారు. నీవు చేయునది చాల అన్యాయము సుమా!

9. పతినాఆా మాయిరవర్ తేవిమార్ పార్త్తిరుప్ప,
మతువాయిల్ కొణ్డాపోల్ మాతవన్తన్ వాయ ముతమ్
పొతువాక వుణ్బతనై ప్పుక్కు నీయుణ్డక్కాల్
శితైయారో వున్నోడు శెల్వప్పెరుమ్ శఙ్గే.

టీక: పెరుమ్= గొప్ప, శెల్వమ్= (భగవదనుభవ మను) సంపద గల, శజ్గే= ఓ శంఖమా! తేవిమార్= (నీకు) భార్యలైన, పతినారామ్+ఆయిరవర్= పదునారువేల గోపికలును, మతు= అమృతమును, వాయిల్కొణ్డాప్పోల్= భుజించినట్లు, పార్త్తు+ఇరుప్ప= (వానిని భుజింపదగిన కాలమునకై) చూచుచు (వేచి) ఉండగా, పొతువు+ఆక= సర్వసాధారణముగా, ఉణ్బతు= భుజింపదగిన, మాతవన్టన్= శ్రియఃపతియొక్క, వాయ్+అమృతత్తై= అధరామృతమును, నీ= నీవు (మాత్రమే), పుక్కు= ప్రవేశించి, ఉణ్డక్కాల్= భుజించినచో, ఉన్నోడా= నీతో, శితైయారో= (కృష్ణుని ప్రేమించిన స్త్రీలు) కలహ మాడరా?

వివ: భగవదనుభవమను స్పృహణీయసంపదగల ఓ పాంచజన్యమా! శ్రీకృష్ణుని భార్యలగు పదునారువేల గోపికాస్త్రీలును అమృతము భుజించి నట్లుగా ఆయనయొక్క యధరామృతము గ్రోలు నవకాశమునకు వేచి యుండగా, నీవు నడుమనే ప్రవేశించి దానిని భుజించినచో వారు నీతో కలహింపక మానగలరా? నీ యీ భాగ్యమున కెవ్వ రసూయ చెందరు?

10. పాఞ్జ శన్నియత్తైప్పఱ్బనాకునోడుమ్,
వాయ్న్ద పెరుమ్ శుత్తమాక్కియ వొణ్ పుతువై
ఏయ్న్ద పుకழ் పట్టర్ పిరాన్ కోతై తమిழ் రైన్దుమ్
ఆయ న్దేత్తవల్లారవరు మణుక్క రే.

ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్.

టీక: పాఞ్చశన్నియత్తై= పాంచజన్యమునకు, పఱ్బనాపన్+ఓడుమ్= శ్రీపద్మనాభునితో, వాయ్న్ద= ఆత్మీయమైన, పెరుమ్= గొప్ప, శుత్తమ్= చుట్టరికమును, ఆక్కియ= కల్పించిన, ఒణ్= రమ్యమయిన, పుతువై= శ్రీవిల్లిపుత్తూరులో, ఏయ్న్ద= మంచి, పొరున్దియ= కీర్తి గల, పట్టర్పిరాన్=

విష్ణుచిత్తుల (పుత్రిక) కోతై= ఆండాళ్. (అనుగ్రహించిన) తమిళ్= ద్రవిడభాషలో నున్న, ఈర్+ఐన్దుమ్= ఈ పది పాటలను, ఆయ్న్దు= (మనసా) అను సంధించి (పలికి), ఏత్తవల్లార్+అవర్= స్తుతింపగలవారు, అణుక్కర్= (ఆ స్వామికి) సన్నిహిత లగుదురు.

వివ: పాంచజన్యమునకును పద్మనాభునకును మంచి చుట్టరికము ఋజువు చేసినది శ్రీవిల్లిపుత్తూర పెరియాళ్వారుల పుత్రికగా నవతరించిన గోదాదేవి. ద్రవిడభాషలో నున్న యీ పది పాశురములను త్రికరణశుద్ధిగా చదివి ఆ పాంచజన్యధరుని స్తుతించువారు ఆతని కత్యంత సన్నిహితులగుటలో అణు మాత్రము సందియము లేదు.

ఆండాళ్ శ్రీచరణములే శరణము

***

ఎనిమిదవ తిరుమొళి: విణ్ణీలమేలాప్పు.

అవ: నీలఘనశ్యాము డగు శ్రీవేంకటనాథునకు తన విరహవార్త నెరిగించి తోడి తెమ్మని శ్రావణమేఘములను గోదాదేవి ప్రార్థించుచున్నది--

***1. విణీలమేలాప్పు విరిత్తాప్పోల్ మేకజ్గాళ్,**
తెణ్ణీర్ పాయ్వేఙ్గడత్తెన్దిరుమాలుమ్ పోన్దానే,
కణ్ణీర్గళ్ ములైక్కువట్టిల్ తుళిశోర చ్చోర్వేనై,
ప్పెణ్ణీర్మై యీడ *ళి* క్కు మితు తమక్కోర్ పెరుమైయే.

టీక: విణ్= ఆకసము (అంతయును), నీలమ్+మేలాప్పు= నీలపు చాందినీగుడ్డ, విరిత్తాల్+పోల్= పరచినట్లు (వ్యాపించియున్న), మేకజ్గాళ్= మేఘములారా! తెళ్+నీర్= తెలినీరు (స్వచ్ఛజలము), పాయ్= పారునట్టి, వేఙ్గడత్తు= తిరుపతిలోని, ఎన్= నా, తిరుమాలుమ్= శ్రియఃపతికూడ, పోన్దానే= (మీతో)= వచ్చెనా యేమి? ములై+కువట్టిల్= కుచాగ్రమున, కణ్నీర్గళ్= కన్నీరు, తుళిశోర= ప్రవహించునట్లు, శోర్వేనై= దుఃఖించుచున్న నా యొక్క, పెణ్+నీర్మై= స్త్రీ స్వభావమును, ఈడు+అళిక్కుమ్+ ఇదు= బాధించుట యను నిది, తమక్కు= వారికి, ఓర్= ఒక, పెరుమైయే= గొప్పదనమా!

వివ: ఆకసమంతటను నీలవితానమువలె వ్యాపించిన ఓ శ్రావణ మేఘములారా! అన్ని వైపులను స్వచ్ఛపుణ్యతీర్థములతో నిండియందు వేంకటాచలమున నివసించు మా స్వామి, సమానలగు మీతో విచ్చేసిరా యేమి? కన్నీరు కుచాగ్రములపై జారగా పలవించుచున్న యీ యబల నిట్లు పీడించుట తగునా? ఇది యాతనికి ప్రతిష్ఠాకరమా!

**2. మాముత్తనితి శొరియుమ్ మాముకిల్ కాళ్, వేఙ్గడత్తు
చ్చామత్తిన్ నిఱజ్గొణ్డతాళాళన్ వార్తై యెన్నే,
కామత్తీయుళ్ పుకున్దు కతువప్పట్టు, ఇడైక్కఙ్గుల్
ఏమత్తోర్ తెన్డలుక్కిఙ్గిలక్కాయ్ నానిరుప్పేనే.**

టీక: మా= గొప్ప, ముత్తమ్= ముత్తెములు, నితి= బంగారమును, శొరి యుమ్= వర్షించు, మాముకిల్గాళ్= కాలమేఘములారా! వేఙ్గడత్త= వేంకటాచలమున నున్న, శామత్తిన్+నిఱమ్+కొణ్డ= నీలవర్ణము గల, తాళాళన్= శరీరము గల స్వామియొక్క, వార్తై= వార్త, ఎన్నే= ఏమైన గలదా? కామమ్+తీ= కామాగ్ని, ఉళ్= లోన, పుకున్దు= ప్రవేశించి, కతుపప్పట్టు= దహింపగా, (దానిచే బాధపడి) కఙ్గుర్= రాత్రియందు, ఇడై+ఏమత్తు= నడుజామున, ఓర్= ఒక, తెన్డలుక్కు= దక్షిణవాయువుకు, నాన్= నేను, ఇలక్కు+ఆయ్= లక్ష్యమై, ఇఙ్గు= ఇచ్చట, ఇరుప్పేనో= (ఎట్లు) ఉండగలనో (గదా)

వివ: ఓ వర్షాకాలమేఘములారా! విలువగల ముత్యములను బంగారమును యాచకులు కోరకుండగనే వర్షించు పరమోదారస్వభావము గదా మీది. కామాగ్ని నన్ను కాల్చివేయుచున్నది. రాత్రులందు మలయ మారుతము గూడ నా విరహాగ్నికి సహాయపడుచున్నది. శ్రీవేంకటాచలవాసియగు నా నీలవర్ణుని సమాచారము మీ కేమైన తెలియునా? మీ పాదముల నంటి ప్రార్థించుచున్న నా కొక్కమాట నా స్వామిని గూర్చి చెప్పరాదా?

**3. ఒళివణ్ణమ్ వళై యుఱక్కత్తోడివై యెల్లామ్,
ఎళిమైయాలిట్టెన్నై యీ డఴియప్పోయినవాల్,
కుళిరువి వేఙ్గడత్తెన్ కోవిన్దన్కుణమ్పాడి,
అళియత్తమేకఙ్గాళావి కాత్తిరుప్పేనే.**

టీక: అళియత్త= (కృపారసము) వర్షించు, మేకజ్గాళ్= మేఘములారా, ఒళి= (శరీర) కాంతియును, వణ్ణమ్= వర్ణమును, వళై= వలయములను, శిన్దై= మనస్సును, ఉఅక్కమ్+ఓడు= నిద్రతో గూడ, ఇవై+ఎల్లామ్= ఇవి అన్నియును, ఎళిమైయాల్= నా ఓర్పు కారణముగా, ఎన్నై= నన్ను, ఇట్టు= ఉపేక్షించి, ఈరు= నా ప్రావీణ్యము, అళియ= నశించునట్లు, పోయిన= (వదలి) పోయినవి, ఆల్= అయ్యో, కుళిర్= చల్లని, ఆరువి=సెలయేళ్ళతో (నిండిన), వేంగడత్తు= వేంకటాచలమున నున్న, ఎన్= నా, కోవిందన్= గోవిందుని, కుణమ్= (కల్యాణ) గుణములను, పాడి= (చక్కగా) పాడి (అదే ధారకముగ) ఆవి= ప్రాణములను, కాత్తు+ఇరుప్పేనే= కాపడుకొనుట నాకు సాధ్యమా?

వివ: ప్రియవియోగక్లేశముచే నా శరీరకాంతి తగ్గినది, ఒడలు పాలి పోయినవి. కరకంకణములు వదులయినవి. మనస్సు శిథిలమైనది. నిద్రకును నాకును చుక్కెదు రయినది. సహనము నశించినందున నేను పడు కష్టమును మీ కెట్లు తెలియజెప్పగలను! విశ్లేషకాలమున నాపతి కల్యాణగుణములను కీర్తించుచు ప్రాణము లెట్లో నిలుపుకొనవలెనన్నను మనోధైర్యము నశించిన యీ సమయమున నా కిది సాధ్యపడునా!

4. మిన్నాకత్తె ళుకిన్ఱ మేకజ్గాళ్, వేజ్గడత్తు
త్తన్నాక తిరుమజ్గైయశీర్ మార్వర్కు,
ఎన్నాకత్తిళజ్గొజ్గై విరుమ్బిత్తామ్ నాడోఱుమ్,
పొన్నాకమ్ పుల్కుతఱ్కెన్ పురివుడైమై శెప్పుమినే.

టీక: ఆకత్తు= శరీరమున, మిన్= మెరుపుతీగలు, ఎళుకిన్ఱ= ప్రకాశించు చున్న, మేకజ్గాళ్= మేఘములారా, ఎన్= నా, ఆకత్తు= ఱొమ్మున (ప్రభవించిన) ఇళమ్= లేత, కొజ్గై= స్తనములను, తామ్= తాను (నా పతి)

విరుమ్బి= ఆశించి, పొన్+ఆకమ్= శ్లాఘ్యమైన వక్షఃస్థలముతో, పుల్ కుతర్క్కు= గాఢముగా కౌగిలించుకొనవలె నని, నాళ్+తోరుమ్= ఎల్లకాలమును, ఎన్+వురి+ఉడైమై= నా కాశయుండు పద్ధతిని, వేఙ్గడత్తు= తిరుమలలో, తన్= తన, ఆకమ్= దేహమున, తిరుమఙ్గై= శ్రీలక్ష్మీ, తఙ్గియ= వేంచేసియుండు, శీర్= అదృష్టముగల, మార్వర్కు= ఱొమ్ముగల శ్రియః పతికి, శెప్పుమిన్= (దయతో) చెప్పండి.

వివ: ఎల్లప్పుడును మెఱపుతీగలతో గూడి సుఖానుభవమునందు మేఘములారా! ఱొమ్మున క్రొత్తగా ప్రభవించిన కుచముల ప్రాభవమున కాశించి నా ప్రాణేశ్వరుడు తన విశాలసుందర వక్షఃస్థలముతో నన్ను గాఢముగా నాలింగనము చేసికొను గాక! ఈ విధముగా సదా నే పడుతున్న తహతహను ఉరమున శ్రీమహాలక్ష్మిని ధరించి వేంకటాచలమున విహరించుచుండు నా పతికి దయతో నివేదింపుడు.

ఇట ఈ పద్యము ప్రకరణోచితము గదా--

శ్లో॥ శ్రీయను మించు మించొలయ నేవకచాతకలోక మోదసం
ధాయకుఁడైయుదారకరుణారసవృష్టి దురాపతాపముల్
వాయఁగఁ జేయుచున్ సకలవాంఛితసస్యము లుల్ల సిల్లఁగాఁ
జేయుచు వేంకటాద్రి నివసించు ఘనుం డిడు మాకు భద్రముల్

5. వాన్ కొణ్డు కిళర్న్దు ఎళున్దమాముకిల్ కాళ్, వేఙ్గడత్తు
త్తేన్కొణ్డమలర్ శితఱత్తిరణ్డేఱిప్పొ ళివీర్గాళ్,
ఊన్కొణ్డవళ్ళుకిరా లిరణియనైయుడలిడన్దాన్,
తాన్కొణ్డశరివళైగళ్ తరుమాకిల్ శాత్తుమినే.

టీక: వేఙ్గడత్తు= వేంకటాచలమున, తేన్కొణ్డ= మకరందము నిండిన, మలర్= పుష్పములను, శితఱ= వెదజల్లునట్లు, తిరణ్డు+ఏఱి= గుంపులుగా వ్యాపించి, పొళివీర్కాళ్= వర్షించుచు, వాన్కొణ్డు= ఆకాశమును, కిళర్న్దు= కబళించుచు, ఎళున్ద= వ్యాపించిన, మా ముకిల్కాళ్= నీలమేఘములారా! ఊన్కొణ్డ= దృఢములై, వళ్= తీక్ష్ణములైన, ఉకిరాల్= గోళ్ళతో, ఇరణియనై= హిరణ్యకశిపుని, ఉడల్= శరీరమును, ఇడన్దాన్= చీల్చినట్టి, తాన్= ఆ శ్రియఃపతి, కొణ్డ= (నా వద్ద) తీసికొనిన (అపహరించిన) శరివళైగళ్= చేతి గాజులను, తరుమ్+ఆకిల్= (తిరిగి) ఇచ్చు నేని, శాత్తుమిన్= (నా అవస్థ వారికి) తెలుపుడు.

వివ: గుంపులు గుంపులుగా చేరి ఆకాశమున విహరించుచుండు మేఘము లారా! మీ వానచినుకులలో మకరందము కురియుచున్నది. మీరు కరుణోదారులుగాన తీక్ష్ణమైన నఖాగ్రములతో హిరణ్యకశిపుని ఱొమ్మును చీల్చి లోకములు కాపాడిన స్వామికి నా యవస్థ తెలుపుడు. తన వియోగ భారముచే నా శరీరము మిక్కిలి చిక్కిపోయినది. అందుచే నా చేతిగాజులు తీసివేయవలసి వచ్చినది. వానిని మరల నేను ధరించునట్లు అనుగ్రహింపు మని నా స్వామికి మనవి చేయుడు.

6. శలఙ్గొణ్డు కిళర్ న్దెళున్దతణ్ ముకిల్ కాళ్, మావలియై
నిలఙ్గొణ్డాన్ వేఙ్గడత్తై నిరన్దేఱి పొళివీర్గాళ్,
ఉలఙ్గుణ్డ విళఙ్గనిపో లుళ్ మెలియప్పుకున్దు, ఎన్నై
వలఙ్గొణ్డ నారణ ఱ్కెన్వడలైనోయ్ శెప్పుమినే.

టీక: శలమ్= (సముద్ర) జలమును, కొణ్డు= (పీల్చు) కొని, కిళర్న్దు+ఎళున్దు= ప్రకాశించుచు, ఎగిరిన, తణ్= చల్లని, ముకిల్ కాళ్=

మేఘములారా! మావలియై= మహాబలి (చక్రవర్తి) నుండి, నిలమ్= భూమిని, కొణ్డాన్= తీసుకొన్న (వామనుడు నివిసించు), వేఙ్గడత్తు= వేంకటాచలమున, నిరన్దు= వ్యాపించి, ఏఱి= (శిఖరముల పైకి) ఎక్కి, పొళివీర్కాళ్= వర్షించుచున్న మేఘములారా! ఉలఙ్గు= దోమలచే, ఉణ్డ= తినబడిన, విళమ్+కనిపోల్= వెలగపండువలె, ఉళ్= ఉల్లము, మెలియ= పీడింపబడునట్లు, పుకున్దు= (నా మదిని) ప్రవేశించి,ఎన్నై= నా యొక్క, నలమ్= వివేకమును, కొణ్డ= అపహరించిన, నారణర్క్కు= శ్రీమన్నారాయణునకు, ఎన్= నా, నడలై= బాధాకరమగు, నోయ్= వ్యాధిని, శెప్పుమిన్= దయతో చెప్పండి.

వివ: మేఘములారా! మీ దేహకాంతియు చల్లని స్వభావమును స్పృహణీయ ములు. దేవతలకై భిక్షను కోరి బలిచక్రవర్తి వద్దకు శ్రమపడి వెళ్ళినవారు గదా సర్వేశ్వరుడు. తన నొక్కనినే త్రికరణశుద్ధిగా నమ్మి భగవదేవకార్యనై యుండు నా కార్యము మీరాయన వద్దకు పోయి నెరవేర్పజాలరా! దోమలు వెలగపండున ప్రవేశించి అందలి రసమంతయు పీల్చి వేయునట్లు నా నాథుడు నాకు తెలియకుండగనే యెదలో చేరి నా సర్వస్వము నపహరించినారు. అట్టివారికి నా దురవస్థ తెలిపి అతని నా వద్దకు కొనితెండు.

**7. శఙ్గమా కడల్ కడైన్దాన్ తణ్ ముకిల్ కాళ్, వేఙ్గడత్తు
చ్చెఙ్గణ్ మాల్ శేవడిక్కీழ் డివీ ழ్చ్చివిణ్ణప్పమ్,
కొఙ్గైమేల్ కుఙ్గుమత్తిన్ కుழమ్బు ழియ ప్పుకున్దు, ఒరునాళ్
తఙ్గుమే లెన్నావి తఙ్గు మెన్నురైయీరే.**

టీక: శఙ్గమ్= శంఖములు గల, మా= గొప్ప, కడల్= సముద్రమును, కడైన్దాన్= మథించిన వానియొక్క, వేఙ్గడత్తు= శ్రీ వేంకటాచలమందున్న,

తణ్= చల్లని, ముకిల్కాళ్= మేఘములారా. శెమ్+కణ్+మాల్= ఎఱ్ఱ (తామరపూవుల వంటి) నేత్రములు గల శ్రియఃపతియొక్క, శే+ అడి+కీళ్= ఎఱ్ఱని శ్రీపాదముల క్రింద (వద్ద), అడివీళ్చ్చి= దాసురాలియొక్క, విణ్ణప్పమ్= విన్నపము (ఇది), కొఙ్గైమేల్= (నా) కుచములపై నున్న) కుఙ్గుమత్తిన్= కుంకుమయొక్క, కుళమ్బు= పంకము, అళియ= (పూర్తిగా) చెరిగి పోవునట్లు, ఒరునాళ్= ఒక్కరోజు (అయినను), పుకున్దు= (నా నాథుడు) వచ్చి, తఙ్గుమ్+ ఏల్= సంశ్లేషించినచో, (అప్పటికి), ఎన్+ఆవి= నా ప్రాణము, తఙ్గుమ్+ ఎన్ఱు= నిలచుచు అని, ఉరైయీర్= (ఆయనతో) చెప్పుడు.

వివ: ఓ నీలమేఘములారా! శంఖపూర్ణమగు మహాసాగరమును మథింపగా లభించిన అమృతము నిచ్చి దేవతలను కాపాడిన శ్రీనాథునకు విహారపర్వత మగు తిరుమలలో నివసించు భాగ్యము పొందినవారు గదా మీరు! ఆయన దివ్య శ్రీచరణసన్నిధిని దాసురాలి యీ విన్నపమును మనవి చేయుడు -- "కుచసీమ నలదియుండు కుంకుమంతయు చెదరునట్లు మీరు సమాగమము చేసిననే గాని ఆమె ప్రాణములు నిలువవు సుడీ!"

8. **కార్ కాల త్తై ళుకిన్ఱ కార్ముకిల్ కాళ్ వేఙ్గడత్తు**
పోర్ కాల త్తై ళు న్దరుళి ప్పొరుతవనార్ పేర్ శొల్లి
నీర్ కాల త్తెరుక్కినమ్ పళువిలైపోల్ వీళ్ వేనై
వార్కాల త్తొరునాళ్ తమ్వాశకమ్ తన్దరుళారే.

టీక: కార్+కాలత్తు= (వాన) కారు కాలమున, వేఙ్గడత్తు= శ్రీ వేంకటా చలమున, ఎళుకిన్ఱ= సేవ నిచ్చు, కార్ముకిల్కాళ్= కారుమొగిలులారా! పోర్కాలత్తు= యుద్ధకాలమున, ఎళున్దరుళి= (యుద్ధభూమిలో) ఉండి, పొరుతవనార్= (యుద్ధము చేసి) జయించినవాని (శ్రీరామచంద్రుని) యొక్క

పేర్= పేర్లను, శొల్లి= పలికి, నీర్కాలత్తు= వర్షాకాలమున, ఎరుక్కినమ్= జిల్లేడు చెట్టునుండి, పళవిలైపోల్= పండుటాకువలె, వీళౌవేనై= రాలిపోవనున్న నాకు, వార్కాలత్తు= ఈ దీర్ఘకాలమున, ఒరునాళ్= ఒక రోజైనను, తమ్= తమ, వాళకమ్= నోటిమాటను, తన్దు= ఇచ్చి, (చెప్పి) అరుళారే= వారి నిట పంప ననుగ్రహింపరా!

వివ: వర్షఋతువును వేంకటాద్రిని నివసించు మేఘములారా! యుద్ధమున శత్రువులను వధించి విజయము గాంచిన శ్రీరాముని నామములు కీర్తించుచు తద్వియోగభారమును సహింపలేక పండుజిల్లేడాకువలె రాలి పడిపోవ సిద్ధముగా నున్నాను. ఇట్టి నా విషయము వారివద్ద విన్నవించి పుణ్యము కట్టుకొనుడు.

9. **మతయానైపో లెళున్ద మాముకిల్ కాళ్ వేఙ్గడత్తై**
పతియాక వాళ్ వీర కాళ్ పామ్బణైయాన్ వార్తై యెన్నే
కతియెన్టు న్దా నావాన్ కరుతా తోర్ పెణ్ కొడియై
వళై శెయ్తా నెన్నుమ్ సొల్ వైయకత్తార్ మతి యారే.

టీక: వేఙ్గడత్తై= వేంకటాచలమును, పతి+ఆక= వాసముగా చేసికొని, వాళ్వీర్గాళ్= ఉజ్జీవించుచు, మతమ్+యానై+పోల్= మదగజమువలె, ఎళున్ద= ఉన్నతముగ వ్యాపించిన, మాముకిల్కాళ= గొప్ప మేఘము లారా, పామ్బు+ అణైయాన్= పాము పడకగా గలిగినవాని, వార్తై= వార్త, ఎన్నే= ఇట్లు (అసత్యము) అయినదే, తాన్= ఆ సర్వేశరుడే, ఎన్టుమ్= సదా, కతి= గతి, ఆవాన్= అయి యుండియును, ఓర్= ఒక, పెణ్కొడియై= బాలికను, వతై= వధ, శెయ్తాన్= చేసినాడు, ఎన్టుమ్= అను, శొల్= మాటను, వైయకత్తార్= భూమిలోనివారు, మతియారే= లెక్కింపరు గదా!

వివ: తిరుమలలో సదా నివసించు మేఘములారా! శేషశయ్యాగతుడైన నా పతిపలుకు వమ్మై పోయినదే. ఆశ్రితావనుడను బిరుదు దాల్చియుండి గూడ నాతడు తన స్వభావమును మరచి తన్నే గతిగా నమ్మిన యొక అబలను చంపివేసినాడు అను మాటను లోకులు నమ్మరుగదా.

***10. నాకత్తి నణైయానై నన్నుతలాళ్ నయన్దురైశెయ్,**
మేకత్తై వేఙ్గడక్కోన్ విడు తూతిల్ విణ్ణప్పమ్,
పోకత్తిల్ వழுవాత పుతువైయర్కోన్ కోతైతమిழ்
ఆకత్తువైత్తురైప్పా రవరడియా రాకువరే.

ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్.

టీక: పోకత్తిల్= (భగవంతుని) భోగానుభవమున, వళువాత= కొరతలేని, తనల్= మంచి, నుతల్+ఆళ్= నుదురుగల, పుతువైయర్కోన్= శ్రీవిల్లి పుత్తూరుకు స్వామి (యగు విష్ణుచిత్తుల) పుత్రిక, కోతై= గోద, నాకత్తిన్+ అణైయాన్= ఆదిశేషుడు శయ్యగా గల, వేఙ్గడమ్+కోనై= వేంకటాచలాధి పతిని, నయన్దు= ఆశపడి, ఉరై శెయ్= పలికిన, మేకత్తై= విజ్ఞాపనరూపమైన, తమిళ్= ఈ ద్రావిడవేద పాశురములను, అకత్తువైత్తు= హృదయమున (ఆపద్ధనముగా) ఉంచుకొని, ఉరైప్పార్ అవర్= అనుసంధించువారు, అడియార్= (శ్రియఃపతి) పాదదాసులు, ఆకువర్= కాగలరు.

వివ: గోదాదేవి మంచి ముఖలావణ్యము గలది. తైలధార వలె నవిచ్ఛిన్నముగా భగవద్గుణానుసంధానముచేయు విష్ణుచిత్తుల పుత్రిక. ఆ తల్లి శేషశాయి యగు శ్రీనివాసుని కలసికొనవలెనని యువ్విళులూరుచు మేఘముతో సందేశము పంపిన దీ దశకములో. దీనిని భక్తితో పఠించువారు తదంతరంగ కైంకర్యప్రవణులై అమందానందమున నోలలాడుచుందురు.

ఆండాళ్ శ్రీ చరణములే శరణము.

***

తొమ్మిదవ తిరుమొళి: శిన్దురచ్చెమ్బొడి.

అవ: వర్షమైన వచ్చినదిగాని ప్రియుడు రాలేదు, వర్షాకాలములో తిరుమాలిరుంజోలలో నింద్రగోపములు (ఆర్ద్రపురుగులు) మొదలైనవి సర్వత్ర ప్రత్యక్ష మయినవి. అపుడు విరహవేదన మరింత తీవ్రము కాగా తన వ్యథ నిట్లు ఆ తల్లి తెలియజేయుచున్నది--

*1. **శిన్దుర చ్చె మ్బొడిప్పోల్ తిరుమాలిరుఞ్జోలై యెఙ్గుమ్**
ఇన్దిరకోపఙ్గ ళేయెழுన్దుమ్ పరన్దిట్టన వాల్
మన్దరమ్ నాట్టి యన్ఱు మతుర క్కొழுమ్ శాఱు కొణ్డ
శున్దరత్తోళుడైయాన్ శుழు లైయిల్ నిన్ఱుయ్‌తుఙ్గొలో

టీక: తిరుమాలిరుమ్+శోలై+ఎఙ్గుమ్= తిరుమాలిరులజోల (కొండ) యంతటను, ఇన్దిరకోపఙ్గళ్= పట్టుపురుగులు, శెమ్= ఎర్రని, శిన్దురమ్+పోల్+సిందూర చూర్ణము వలె, ఎఝున్దు= (పైకి) లేచి, పరన్దు+ ఇట్టన= వ్యాపించినవి, అన్ఱు= నాడు, మన్దరమ్= మందర పర్వతమును, నాట్టి= సముద్రమున నిలిపి మథించి, కొళుమ్= మిగుల, మతురమ్= మధురమైన, శాఱు= (అమృత) రసమును, కొణ్డ= తీసి దేవతల కిచ్చిన, శున్దరమ్= సుందరమైన, తోళ్+ ఉడైయాన్= భుజములుగల స్వామియొక్క, శుళవైయిల్= (భుజ) వలయమున, నిన్ఱు= నిలచి (ఉండి), ఉయ్‌తుఙ్గొలో= జీవింపగలమా!

వివ: అయ్యో! ఈ వనాద్రి నామక ప్రాంతమందు నా ప్రియుని మధురాధరమును స్మరింపజేయు ఆర్ద్రపురుగులు రక్తసిందూరవర్ణమున నేల పైనంతట వ్యాపించి బాధించుచున్నవి. నాడు మందరమును సముద్రమున నుంచి తరచి యతిమధురమైన యమృతమును తీసి దేవతల కిచ్చిన సుందరబాహు

స్వామివారు నిర్మించిన యీ మాయాజాలమును తట్టుకొని నేనెట్లు జీవింపగలను!

2. **పోర్క్కళిఱు పొరుమ్ మాలిరుఞ్జోలై యమ్బూమ్ పుఱవిల్,**
తార్, క్కొడిముల్లైకళుమ్ తవళనకై కాట్టుకిన్ఱ,
కార్క్కొళ్ పడాక్కళ్ నిన్ఱు క ళ్ళరితి చ్చిరిక్క త్తరియేన్
ఆర్ క్కిడుకో తో ళ్ళీ యవన్ తార్ శెయ్త పూశలైయే.

టీక: పోర్= పోరుకు (సిద్ధమైన), కళిఱు= ఏనుగులు, పొరుమ్= (గుంపులుగా) విహరించు, మాలిరుఞ్జోలై= తిరుమాలిరుంజోలలో, అమ్= అందమై, పూ= పూచిన, పుఱవిల్= పార్శ్వములందు, తార్= పుష్పించిన, కొడిముల్లైకళుమ్= మొల్లతీగెలును, తవళమ్+ నకై= (ఆ స్వామియొక్క) చిరునగవును, కాట్టుకిన్ఱ= చూపు(స్మరింపజేయు), కార్కొళ్= నల్లని, పడాక్కళ్= అడవిపూవులు, నిన్ఱు= నిలచి(యుండి), కళరి+శితిక్క= జయసూచకముగా నవ్వగా, తరియేన్= నిలువలేకపోవుచున్నాను. తోళీ= చెలీ, అవన్= ఆ స్వామి (భుజము నలంకరించిన) తార్= మాల, శెయ్త= కల్గించిన, పూశలై= వ్యథను, ఆర్క్కు= ఎవరికి, ఇడుకో= చెప్పి మొఱపెట్టుకొందును.

వివ: ఈ దివ్యక్షేత్రమున యుద్ధోన్ముఖమైన ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరించుచున్నవి. ప్రాంతప్రదేశములందు చక్కగా పుష్పించిన మొల్ల తీగెలను, స్వామిమందహాసమును జ్ఞప్తికి తెచ్చు నీ వన్యపుష్పములును నన్ను చూచి జయసూచకముగా పెద్దనవ్వు నవ్వుచున్నట్లున్నవి. వానిని చూచి నేను నిలువలేకున్నాను. ఆయన భుజమున దాల్చిన మాలను చూచి ఎంత వ్యథ చెందినానో యెట్లు తెలియజేయగలను!

3. కరువిళై యొణ్మలర్గాళ్ కాయామలర్గాళ్, తిరుమా
లురువొళి కాట్టుకిన్ఱీ రెవక్కుయ్ వழிక్కొ న్ఱురైయీర్,
తిరువిళైయాడు తిణ్తోళ్ తిరుమాలిరుఞ్జోలైనమ్బి,
వరివళైయిల్ పుకున్దు వన్ది పత్తుమ్వழக్ కుళతే.

టీక: ఒళ్= అందమైన, కరువిళైమలర్= కాటుకపూవులారా, కాయామలర్ కళ్= అవిసెపూవులారా, తిరుమాల్= లక్ష్మికి భోగ్యుడైనవాని యొక్క ఉరు+ఒళి= (సురమ్య) రూపముయొక్క తేజస్సును, కాట్టుకిన్ఱీర్= చూపుడు, ఎనక్కు= నాకు, ఒన్ఱు= ఒకానొక, ఉయ్వళక్కు= ఉజ్జీవించు నుపాయ మును, ఉరైయీర్= (మీరు) పల్కుటలేదు, తిరు= శ్రీ(దేవి), విళైయాడు= క్రీడించునట్టి, తిణ్= విశాలమైన, తోళ్= భుజములు గలిగి, తిరుమాలి రుఞ్జోలై= ఆ పేరు గల దివ్యక్షేత్రమున నుండి, నమ్బి= (కల్యాణగుణ) పూర్ణులు (సుందరబాహు స్వామివారు) ఇల్= (మా) ఇంటిలో, పుకున్దు= ప్రవేశించి, వరివళై= (నా) అందమైన గాజులను, వన్ది= బలాత్కారముగ, పత్తుమ్= అపహరించుటలో, వళక్కు= న్యాయము, ఉళతో= కలదా?

వివ: ఓ కాకణాతసీపుష్పములారా! నా ప్రేమకు లక్ష్యభూతుడైన శ్రియః పతియొక్క దివ్యమంగళ దేహచ్ఛాయను మీరు నాకు చూపనిచో నే నెట్లు జీవించగలను? శ్రీమహాలక్ష్మికి నివాసస్థానమై విశాల దివ్యభుజములుగల యీ సుందరబాహుస్వామి బలాత్కారముగ నా యింట దూరి నా చేతిగాజు లపహరింప బూనుట న్యాయమేమో మీచే తెలుపుడు?

ఇట నామెశరీరకార్శ్యము ధ్వనితము.

4. పైమ్బొ ழிల్ వాழ் కుయిల్ కాళ్ మయిల్ కాళ్ ఒణ్కరువిళైకాళ్
వమ్బ క్కళఙ్గనికాళ్ వణ్ణప్పూవై నఱు మలర్గాళ్,

ఐమ్బెరుమ్ పాతకర్గాళ్ అణి మాలిరుఞ్జోలైనిన్ఱ,
ఎమ్బెరుమానుడైయ నిఱముఙ్గళు క్కెన్ శెయ్వతే.

టీక: ఐమ్+పెరుమ్+పాతకర్కాళ్= ఐదు గొప్పపాతకములారా! పై= విస్తరించిన, పొళిల్= తోటలో, వాళ్= వర్తించు, కుయిల్కాళ్= కోకిలలారా, మయిల్కాళ్= నెమిళులారా! ఒళ్= అందమైన, కరువిళైకాళ్= కాకణ పుష్పములారా; వమ్బ= ఎప్పుడో వికసించు, కళఙ్గనికాళ్= కలివె పండులారా, అళకియ= అందమైన, నఱు= పరిమళముగల, పూవైమలర్కాళ్= అతసీ కుసుమములారా, అణి= రమ్యమయిన, మాలిరుఞ్జోలై= తిరుమాలి మంజోలలో, నిన్ఱ= వేంచేసియున్న, ఎమ్బెరుమానుడైయ= మా స్వామియొక్క నిఱమ్= దివ్యశరీరవర్ణము, ఉఙ్గళుక్కు= మీకు, ఎన్శెయ్వతు = ఏమి ప్రయోజనకరము?

వివ: తిరుమాలిరుంజోలలో నాకు విరహవేదన చెలరేపు కోకిలలారా, నెమిళులారా! కాకణపుష్పములారా! కలివెపండులారా! అవిసె పువ్వులారా! ఆ నీలమేఘశ్యాముని వర్ణము ధరించినందున మీ కేమి లాభము కలుగుచున్నది? ఆ స్వామిరంగును ధరించినందుననే మీరు నా పాలిటికి పంచమహాపాతకులైనారు సుమా.

(బ్రహ్మహత్య, సురాపానము, చౌర్యము, గురుపత్నీగమనము-- ఈ నాలుగును చేసినవారితో మైత్రి, ఇవి పంచమహాపాతకములు.)

5. తుఙ్గమలర్ ప్పొళిల్ శూళ్ తిరుమ లిరుఞ్జోలై నిన్ఱ
శెఙ్గ ణ్క రుముకిలిన్ తిరుపురుపొప్పోల్, మలర్మేల్
తొఙ్గియ వణ్డినఙ్గాళ తొతు పూఙ్గనై కాళ్, శునైయిల్
తఙ్గు శెన్దామరైకా ళెనక్కోర్ శరణ్ శాత్తుమినే.

టీక: తుఙ్గమ్= ఎత్తుగా (వికసించిన), మలర్= పూవులు గల, పొళిల్= తోటలో, శూళ్= చుట్టబడిన, తిరుమాలిరు ఞ్జోలై= తిరుమాలిరుంజోలలో, నిన్ఱ= (వేంచేసి) యున్న, శెమ్+కణ్= ఎఱ్ఱని కన్నులుగల, కరుముకిలిన్= నీలమేఘమును బోలినవాని (సుందరుని) యొక్క, తిరు+ఉరు+పోల్= అందమైన శరీరము వంటి, మలర్మేల్= పూవులపై, తొఙ్గియ= ఉన్నట్టి, వణ్డు+ఇనమ్+ కాళ్= తుమ్మెద మొత్తములారా, తొకు= నిండిన, పూ= అందమైన, శునైకాళ్= సరస్సులారా, తఙ్గు= ఉన్నట్టి, శెమ్+తామరైకాళ్= ఎఱ్ఱతామరలారా! ఎనక్కు= (మిమ్ము చూచి విరహబాధపడు) నాకు, ఓర్= (మీరు కాక) వేరు, శరణ్= శరణమును శాత్తుమిన్= చెప్పండి (చూపండి)

వివ: ఈ దివ్యక్షేత్రము నందలి ఉద్యానవనములు అందమైన పుష్పజాతిలో సహజసుందరముగా నుండును. నీలఘనాభదేహుడగు పద్మాక్షుని శరీరవర్ణమును బోలిన పూవులలో సుఖముగా నివసించు తుమ్మెదలారా! నీరునిండిన చక్కని తటాకములారా! వానిలోని కమలములారా! మీ ప్రియాశ్లేషసుఖమును చూచి నేను భరింపజాలకున్నాను. మిమ్ము తప్ప మరొక శరణమును (నా ప్రియుని) చూపి నన్ననుగ్రహింపుడు.

***6. నాఱు నఱు మ్పొళిల్ మాలిరుఞ్జోలై నమ్బిక్కు, నాన్**
నూఱుతడానిల్ వెణ్ణెయ్ వాయ్నేర్న్దు ప రావి వైత్తేన్,
నూఱు తడా నిఱైన్దవక్కా రవడిశిల్ శొన్నేన్,
ఏఱు తిరుపుడైయానిన్ఱు వన్దివై కొళ్ళుఙ్గొలో.

టీక: నాఱు= మిక్కిలి, నఱుమ్= పరిమళించు, పొళిల్= తోటలతో (పరివేష్టిత మైన), మాలిరుఞ్జోలై= తిరుమాలిరంజోలలోని, నమ్బిక్కు= స్వామికి, నాన్= నేను, నూఱు= నూరు, తడావిల్= గంగాళముల, వెణ్ణెయ్= వెన్నను. వాయ్= వాగ్రూపముగా, నేర్న్దు= సమర్పించి, (ఆరగింపుడని), పరావివైత్తేన్=

ప్రార్థించినాను, నూఱుతడా= నూరు గంగాళములు, నిఱైన్ద= నిండిన, అక్కారవడిశిల్= ఆ పేరుగల ప్రసాదమును (ఆరగింపు డని), శొన్నేన్= (వాక్కుతో) పలికినాను, ఏఱు= (మిగుల) వృద్ధినందిన, తిరు= సంపద, ఉడైయాన్= కలిగిన శ్రియఃపతి, వన్దు= (ఇచటికి) వచ్చి, ఇవై= (వాగ్దత్త ములగు) వీనిని, ఇన్రు= ఇపుడు, కొళ్ళుఙ్గొలో= స్వీకరింప జాలడా!

వివ: పరిమళభరిత పుష్పవన పరివేష్టితమైన యీ దివ్యక్షేత్రమందలి స్వామికి నేను నూరు గంగాళముల వెన్నను, నూరు గంగాళముల అక్కారవడిశిల్ (శర్కరపొంగలి) అను ప్రసాదమును నా కోరిక తీర్చినచో ఆరగింపుగా సమర్పింతునని మ్రొక్కుకొన్నాను. మహాసంపన్నుడగు శ్రియఃపతి యిచటికి విచ్చేసి నా కోరిక తీర్చి యీ ప్రసాద మారగించు గాక!

7. ఇన్రు వ న్దిత్తనైయు మముతు శెయ్తిడ ప్పెఱిల్, నాన్
ఒన్రు నూఱాయిరమాక క్కొడుత్తు ప్పిన్ను మాళుమ్ శెయ్వన్,
తెన్రల్ మణఙ్గమళుమ్ తిరుమాలిరుఞ్జోలైతన్నుళ్
నిన్ర పిరాన్, అడియేన్ మనత్తేవన్దు నేర్ పడిలే.

టీక: తెన్రల్= దక్షిణవాయువు, మణమ్= సుగంధమును, కమళుమ్= వీచునట్టి, తిరుమాలిరుఞ్జోలైతన్నుళ్నిన్ర= తిరుమాలిరుంజోలలో నున్న, పిరాన్= నా యుపకారకుడు, ఇన్రు= ఇపుడు, వన్దు= వచ్చి, ఇత్తనైయుమ్= నేను పల్కినదంతయును, అముతు+శెయ్తిడ+పెఱిల్= ఆరగించునెడల, నాన్= నేను, ఒరు= ఒక, తడావుక్కు= గంగాళమునకు, నూర్+అయిరమ్+ తడాక్కళాక= నూరు వేల (లక్ష) గంగాళములుగా, కొడుత్తు=సమర్పించి (అంతతోనాగక), అడియేన్= దాసురాలియొక్క, మనత్తేవన్దు= మనోరథించి నట్లు వచ్చి, (నా స్వామి) నేర్పడిల్ = సమీపించినచో, పిన్నుమ్= ఇంకను, ఆళ్= శ్రేష్ఠకైంకర్యములనుగూడ, శెయ్వేన్= చేయగలను.

వివ: సదా మలయమారుతము పుష్పసుగంధభరితమై వీచుచుండు నీ తిరుమాలిరుంజోలలో నాకు పరమోపకారకుడైన శ్రియఃపతి ఇక్కడకు వచ్చి నేను సమర్పించిన ప్రసాదమును స్వీకరించినచో ఒక గంగాళమునకు లక్ష గంగాళముల చొప్పున ఇంకను అధికముగా ఆ ప్రసాదము సమర్పింతును. అంతేగాదు, నా మనోరథమును తీర్చిన నా ప్రాణనాథునకు సర్వవిధ కైంకర్యములును చేయగలను.

8 కాలై యెழுన్దిరున్దు కరియ కురువిక్కణఙ్గళ్
మాలిన్ వరవు శొల్లి మరుళ్ పాడుతల్ మెయ్మ్మై కొలో
శోలై మలై ప్పెరుమాన్ తువరాపతి యెమ్బెరుమాన్
ఆలినిలై ప్పెరుమా నవన్ వార్తై యురక్కిన్డవే,

టీక: కరియ= నల్లని, కురువి+ కణఙ్గళ్= భరద్వాజపక్షి గణములు, కాలై= ఉదయమున, ఎళున్దు+ ఇరున్దు= లేచి యుండి, శోలై+ పెరుమాన్= తిరుమాలిరుంజోల పర్వతమున వేంచేసియున్న స్వామియై, తువరాపతి ఎమ్బెరుమాన్= ద్వారకా నిర్వాహకుడై, ఆలిన్+ ఇలై+ పెరుమాన్= వటదళశయనుడగు సర్వేశ్వరుని, వార్తై= వార్తలను, ఉరైక్కిన్డన= పలుకుచున్నవి. (ఇట్లు) మాలిన్= ఆ యాశ్రిత వ్యాముగ్ధుని, వరవు= రాక, శొల్లి= పలికి, మరుళ్ పాడుతల్= స్వాగతగీతములు పాడుట, మెయ్మైకొలో= యథార్థమే యగునా !

వివ: ప్రభాతముననే భరద్వాజపక్షులు లేచి తత్పర్వతాధిపతియును, ద్వారకా పతియును, వటదళశయనుడునగు స్వామివార్తలను పలుకునట్లు కలనాదములు చేయుచున్నవి. ఆ యాశ్రితవత్సలుని గూర్చి యవి పాడు స్వాగతగీతములు నేడు సత్యమగు సూచనలు కానవచ్చుచున్నవే !

9 కోఙ్గలరు మ్పొ*ళి*ల్ మాలిరుమ్ శోలైయిల్ కొన్ఱైకళ్ మేల్
తూఙ్గు పొన్మాలైకళో డుడనాయ్ నిన్ఱు తూఙ్గుకిన్ఱేన్
పూఙ్గొళ్ తిరుముకత్తు మడు త్తూతియ శఙ్గొలియుమ్
శార్ఙ్గవిల్ నాణొలియుమ్ తలైప్పెయ్వ తెఙ్ఞాన్ఱు కొలో.

టీక: కోఙ్గు= రౌద్రవృక్షములు, అలరుమ్= పుష్పించు, పొళిల్= తోటలతో (చుట్టబడిన), మాలిరుఞ్జోలైయిల్= ఆ పేరుగలక్షేత్రమున, కొన్ఱైకళ్మేల్= పచ్చగన్నేరువృక్షములమీద, తూఙ్గు= నిద్రించునట్టి, పొన్మాలై కళోడు= అందమైన మాలలతో (పాటు విష్ణువుకు పనికి రాకుండ), ఉడనాయ్= ఉండి, తూఙ్గు కిన్ఱేన్= నిద్రించుచున్నాను, పూఙ్గొళ్= అందమైన, తిరుముకత్తు= దివ్యముఖమున, మడుత్తు= ఉంచి, ఊతియ= ఊతిన, శఙ్గు+ఒలియుమ్= శంఖధ్వనియును, శార్ఙ్గవిల్= శార్ఙ్గధనుస్సున నెక్కించిన, నాళ్+ ఒలియుమ్= అల్లె త్రాటిధ్వనియును, తలై+ ప్పెయ్వతు= సమీపించుచున్నది, ఎఙ్ఞాన్ఱు కొలో= ఎట్లో గదా !

వివ: అన్ని పూలతోపాటు విష్ణుపూజార్హముగాని పచ్చగన్నేరుపూలు కూడ తిరుమాలిరుంజోలలో సమృద్ధిగ పుష్పించును. ఆ గన్నేరు పూలవలె నేనుగూడ విష్ణువుకు పనికిరాని దానను అయినాను. ఆ స్వామి దివ్యాధరముతో ఊదిన శంఖధ్వనియును, శ్రీహస్తములతో నెక్కిడిన శార్ఙ్గధ్వనియును ఎప్పుడు నన్ను సమీపించునోగదా!

***11. శన్దోడు కారకిలుమ్ శుమన్దు తడఙ్గళ్ పొరుతు,**
వన్ది*ళి*యుమ్ శిలమ్బాఱుడై మాలిరుఞ్జోలై నిన్ఱ
శున్దరనై, చ్చురుమ్బార్ కు*ళ*ల్ కోతై తొకు త్తురైత్త,
శెన్దమి*ళ్* ప్పత్తుమ్ వల్లార్ తిరుమాలడి శేర్ వర్గళే.

టీక: శన్దు+ ఒడు= చందనకాష్ఠములను, కారకిలుమ్= అగురు కాష్ఠములను, శుమన్దు= తీసికొని, తడజ్గళ్= తటాకములను, పొరుతు= కలుపుకొనుచు, వన్దు= వచ్చి, ఇళియుమ్= పొంగునట్టి, శిలమ్బు+ ఆఱ్+ ఉడై= నూపురగంగకలిగిన, మాలిరుఞ్జోలై= తిరుమాలిరుంజోలలో, నిన్ఱ= వేంచేసియున్న, శున్దరనై= సుందర బాహుస్వామినిగురించి, శురమ్బు+ ఆర్= తుమ్మెదలు ధ్వనించు, కుళల్= కొప్పుగల, కోతై= ఆండాళ్, తొకుత్తు= (తన స్వామివారి కల్యాణగుణములను) స్తుతించి, ఉరైత్త= కూర్చిన, తమిళ్= ద్రవిడమున (పలికిన), పత్తుమ్= ఈ గాథాదశకమును, వల్లార్= నేర్చుకొను శక్తిగలవారు, తిరుమాల్= శ్రియఃపతియొక్క, అడి=శ్రీ చరణములను, శేర్వర్కళ్= సమీపింపగలరు.

వివ: చందనపుకఱ్ఱలను, సాంబ్రాణి కఱ్ఱలను వెంటబెట్టుకొని వివిధ తటాకజలములను కలుపుకొని వచ్చు నూపురగంగ యను దివ్యనది ప్రవహించు తిరుమాలిరుంజోలలో వేంచేసియున్న సుందరబాహుస్వామి విషయముగా తుమ్మెదల ఝుంకారముతో నొప్పారు సుందరకేశపాశముగల ఆముక్తమాల్యదాదేవి ఈ పది పాశురములను అందమైన అరవపాటలుగా కూర్చినది. ఈ దశకమును అభ్యసించినవారు శ్రియఃపతికటాక్షము నంది యాతని దివ్యశ్రీచరణరేణువులు కాగలుగుటలో సందియ మెంతమాత్రమును లేదు.

ఆండాళ్ శ్రీచరణములే శరణము

***

పదవ తిరుమొళి : కార్క్కోడల్ పూక్కాళ్

అవ: వర్షాకాలమున కలిగిన భూరివృష్టిచే విరహోద్దీపకములుగా ఆ యా వనములందు అతసీపుష్పాదులు పుష్పింపసాగెను. అందముగా నృత్యము చేయు మయూరములను మధురముగా పాడుచున్న కోకిలము అను ఈ దశకమున ఆమె నిందించుచున్నది.

***1) కార్క్కోడల్ పూక్కాళ్ కార్క్కడల్ వణ్ణ నెమ్మే లుమ్మై**
ప్పోర్క్కోలమ్ శెయ్తు పోరవిడు త్తవ నెఙ్గుత్తాన్
ఆర్క్కో విని నామ్ పూశలిడువతు అణితుళాయ్
త్తార్ క్కోడుమ్ నెఞ్జన్దన్నై ప్పడైక్కవల్లేనన్దో !

టీక: కరుత్త= నల్లని, కోడల్ పూక్కాళ్= వన్యకుసుమములారా ! కార్= నల్లని, కడల్= సముద్రమువంటి, వణ్ణన్= రంగు కలిగి; ఎమ్మేల్= మా మీదకు, ఉమ్మై= మిమ్ము, పోర్కోలమ్= యుద్ధమునకు తగిన అలంకారము, శెయ్తు= చేసి, పోరవిడుత్తవన్= పంపిన సర్వేశ్వరుడు, ఎఙ్గుత్తాన్= ఎక్కడ నున్నాడు? నామ్= మేము, ఇని= (మీచే బాధింపబడిన తర్వాత) ఈ విధముగ ఆర్క్కో= ఎవరివద్దకు (వెళ్ళి), పూశల్+ ఇడువతు= పిలుచునది, అణి= అందమైన, తుళాయ్తార్క్కు= తులసీమాలను, ఓడుమ్= (ఆశించి) శిథిల మగుచున్న, నెఞ్జన్తన్నై= మనస్సును, పడైక్కవల్లేన్= భరింపదగిన (ప్రాణముగల) దాసనైనాను, అన్దో= అయ్యో,

వివ: నల్లని అడవిపూవులారా, సముద్రనీల జలవర్ణుడైన ఆ జగన్నాథుడు మిమ్ము మా మీదకు యుద్ధమునకు పంపి మరి ఆత దెక్కడున్నాడు? మీచే

ఇట్లు బాధపడిన మేము ఎవరివద్దకు వెళ్ళి మొరపెట్టు కొనము ? అంద మైన ఆతని తులసీమాల మాత్రమే కావలెనని తహ తహ లాడుచున్న నా మనస్సును అయ్యో నేనెట్లు వశపరచుకొందును ?

2. మేల్ తోన్డి ప్పూక్కాళ్ మేలులకజ్గళి న్మీతు పోయ్
మేల్ తోన్డుమ్ శోతి వేతముతల్వర్ వలజ్గైయిన్
మేల్ తోన్డు మాళియిన్ వెఙ్జుడర్ పోలచ్చుడా తెమ్మై
మాత్తోలైప్పట్టవర్ కూట్టత్తు వైత్తుక్కొళ్ కిత్తిరే.

టీక: మేల్= ఊర్ధ్వముఖముగ, తోన్డి= పూచిన, పూక్కాళ్= (వన్య) కుసుమములారా! మేల్+ఉలకజ్గళిన్ మీతు= ఊర్ధ్వ లోకముల పైభాగమున అందములకంటివెళ్ళి, మేల్ తోన్డుమ్= (ప్రాకృత తేజస్సు) అతిశయించిన, శోతి= గొప్ప తేజస్సు గల పరమపదమున (వేంచేసి యుండి) వేతముతల్వర్= వేదైకవేద్యుని (నారాయణుని) యొక్క, వలమ్+ కైయిన్మేల్= వామహస్తమున, తోన్డుమ్= తోచు (ప్రకాశించు), ఆళియిన్= చక్రముయొక్క, వెమ్= వేడియగు, శుడర్పోల= తేజస్సువలె, శుడాతు= దహింపకండి, ఎమ్మై= మమ్ము, మాత్తోలై+ పట్టవర్= (భగవదనుభవమునకు వ్యతిరేకు లయిన) కైవల్యార్థులయొక్క, కూట్టత్తు= సమూహమున, వైత్తి+ కొళ్ కిత్తిరే= ఉంచదలచినారా యేమి !

వివ: ఊర్ధ్వమఖముగ, వికసించు వన్యకుసుమములారా ! అన్ని ఊర్ధ్వ లోకములను అతిశయించు పరమపదమున నివసించు ఆ సర్వ వేదై కవేద్యుని దక్షిణహస్తమున విరాజిల్లు చక్రాయుధతీక్ష్ణజ్వాలలవలె నన్ను మీరేల దహించుచున్నారు ? భగవదనుభవమునకు నోచుకొనని కైవల్యకాములలో నన్ను మీరు చేర్చదలచినారా యేమి ?

3. కోవై మణాట్టి నీయున్ కొళుజ్గని కొణ్డెమ్మై
ఆవి తొలైవియేల్ వాయళగర్ తమ్మై యఞ్జుతుమ్
పావియేన్ తోన్టి ప్పామ్బణైయార్క్కుమ్ తమ్ పామ్బుపోల్
నావు మిర ణ్డుళవాయ్త్తు నాణిలియేనుక్కే.

టీక: కోవై= దొండతీగయును, మణాట్టి= ఓ స్త్రీ రత్నమా, నీ= నీవు, ఉన్= నీ యొక్క, కొళుమ్= అందమైన, కనికొండు= పండ్లతో, ఎమ్మై= నా యొక్క, ఆవియై= ప్రాణమును, తొలైవియేల్= పోగొట్టకుమా, వాయ్+అళకర్ తమ్మై= అధరముచేత రమ్యులగు వారివిషయమున, అఞ్జుతుమ్= భయపడను, పావియేన్= పాపియైన నేను, తోన్టి= పుట్టిన తర్వాత, వాణ్+ ఇలియేనుక్కు= లజ్జలేని నా విషయమున, పామ్బు+ అణైయార్క్కు= (ఆ) శేష శాయికి, తమ్= తన, పామ్బుపోల్= పాముకు పోలె, నావుమ్= నాలుకగూడ, ఇరణ్డు+ ఉళవాయ్త్తు= రెండుగానైనదా యేమి ?

వివ: ఓ బింబ(దొండ) లతాదేవీ ! నీ ఎర్రని పండ్లతో శ్రీకృష్ణుని యధ రమును స్మరింపజేసి నన్నెందుకు హింసించుచున్నావు ? ఇట్టి కన్యావధ మానివేయుము. అట్టి స్వామిని స్మరించుట గూడ నాకు భయముగా నున్నది. నేను జన్మించిన తర్వాతనే ఆ శేషశాయి తన శయ్యయగు అనంతునివలె తానుగూడ రెండునాలుకలవాడు (నన్ను రక్షింప లేనివాడు) అయినాడు. ఆయనగూడ నిట్టి మోసమును నా ఒక్కదాని యెడమాత్రమే చేయుచున్నాడు. ఇది నా దౌర్భాగ్యము గాక మరేమి !

4 ముల్లైప్పిరాట్టి నీయున్ మువువల్కళ్ కొణ్డు, ఎమ్మై
అల్లల్ విళైవియే లాళి నజ్గా యున్నదై క్కలమ్,
కొల్లై యరక్కియై మూక్కరిన్దిట్ట కుమరనార్
శొల్లుమ్ పొయ్యానాల్ నానుమ్ పిఱన్దమై పొయ్యన్టే.

టీక: ముల్లై= మొల్లతీగయను, పిరాట్టి= ఇల్లాలివైన, ఆళి= గంభీర స్వభావయగు, నఙ్గాయ్= మహిళామణీ, నీ=నీవు, ఉన్= నీ యొక్క ముఱువల్కళ్ కొణ్డు= మందహాసముచే, ఎమ్మై= మాకు, వరుత్తత్తై= బాధను, విళైవియేల్= కల్గింపకు సుమా, ఉన్నై= నిన్ను, అడైక్కలమ్= శరణు జొచ్చినాను, కొల్లై= హింసాస్వభావయగు, అరక్కియై= రక్కసి (శూర్పణఖ) యొక్క, నాసిక్కైయై= ముక్కును, అరిన్దిట్ట= (లక్ష్మణునిచే ఛేదింపజేసిన, కుమరనార్= (దశరథరాజ) కుమారుని, శొల్లుమ్=వార్తయును, పొయ్=అసత్యము, ఆనాల్=అయినచో, నానుమ్= నేను గూడ, పిఱన్దతు= (విష్ణుచిత్తుల గర్భవాసమున) జన్మించుట, పొయ్+అనే = అసత్యమే యగును గదా !

వివ: గంభీరస్వభావము గల కుంద (మొల్ల) లత యను నో దేవీ ! వాసు దేవుని మందహాసమును గుర్తుకు తెచ్చు నీ పుష్పవికాసమును నాకు చూపి ఇక నన్ను బాధింపకుము. నా యీ ప్రార్థనను ఫలింపజేయుమని నిన్ను శరణు వేడుకొనుచున్నాను. స్వేచ్ఛాచారిణీయగు శూర్పణఖకు అవయవభంగము కావించిన శ్రీరామచంద్రుని శరణాగతత్రాణ బిరు దాంకము వ్యర్థమైనను లెక్కలేదు. కాని నా విష్ణుచిత్తపుత్రీత్వము గూడ వమ్మగు సమయ మరుదెంచెనా యేమి ! భగవంతుని శరణుజొచ్చిన శూర్పణఖవంటివారు చెడిన చెడవచ్చును, కాని విష్ణుచిత్తాత్మజనగు నా బోటి బోటి గూడ శరణవిహీన యగుట సామాన్యవిషయము కాదు గదా!

ఇట నీ శ్లోక ముదాహరణీయము :-

శ్లో॥ సిద్ధి ర్భవతి వా నేతి సంశయోఽచ్యుతసేవినామ్,
న సంశయోఽస్తి తద్భక్త పరిచర్యారతాత్మనామ్.

హరిభక్తులకు ఫలసిద్ధిలో సందేహమున్నను నుండవచ్చును. కాని హరిభక్త పరిచర్యాధీనమానసులకు సందియ మిసుమంతయు నుండదు సుడీ !

5 పాదుమ్ కుయిల్ కాళ్ ఈతెన్న పాదల్, నల్వేఙ్గడ
నాదర్ నమక్కొరు వాఴ్వు తన్దాల్ వన్దు పాడు మిన్,
ఆడుమ్ కరుళక్కొడియుడైయార్ వన్దరుళ్ శెయ్తు
కూడువ రాయిడిల్ కూవినుమ్ పాట్టుకళ్ కేట్టుమే.

టీక: పాడుమ్= పాడుచున్న, కుయిల్కాళ్= ఓ కోకిలలారా ! ఈతు= (కర్ణకఠోర మగు) ఇది, ఎన్న= ఏమి (ఎట్టి), పాడల్= పాట ! నల్= విలక్షణ మైన, వేఙ్గడనాడర్= వేంకటనాథుడు, నమక్కు= మాకు, ఒరు= ఒక, వాళ్వు= శుభము, తన్దాల్= అనుగ్రహించు నెడల, వన్దు= (మీరు నాయెడకు) వచ్చి, పాడుమిన్= పాడండి, ఆడుమ్= ఆడునట్టి, కరుళన్+కొడియుడైయార్= గరుడుడు ధ్వజముగా గల విష్ణువు, వన్దు= సమీపించి, అరుళ్ శెయ్తు= అనుగ్రహము చేసి, కూడువర్+ ఆయిడిల్= (నాతో) సంశ్లేషించినచో, కూవి= (మేముగా మిమ్ము) పిలిపించి, నుమ్= నీయొక్క, పాట్టుక్కళ్= మధురమగు పాటలను, కేట్టుమ్= వినగలము.

వివ: సాధుగానము చేయు నో కోకిలములారా! ఇదేమి, ఇంత కర్ణకఠోరముగా మీ పాట సిద్ధమయినది. వేంకటాచల నిత్యనివాసి మీపాట నాకర్ణింపదగిన మనస్థిమితము మా కిచ్చిననాడు, మీరు మా వద్దకు వచ్చి పాడుడు. రథమున గరుడధ్వజము తెపతెపలాడు విష్ణువు నా వద్దకు వచ్చి తన సంశ్లేషభాగ్యము ననుగ్రహించినచో మేమే మిమ్ము పిలిపించి యత్యాసక్తితో మీ పాటలు వినగలము.

6. కణ మామయిల్ కాళ్ కణ్ణపిరాన్ తిరుక్కోలమ్ పోన్టు,
అణి మానడ మ్బయిన్ఱాడుకిన్ఱీర్ క్కడివీఴ్ కిన్ఱేన్,

పణ మాడరవణై ప్పళ్ళులకాలముమ్ పళ్ళికొళ్,
మణావాళర్ నమ్మై వైత్తపరిశితు కాణ్మినే.

టీక: కణమ్= గణములుగా (నుండి), మా= ఘనతపొందిన, మయిల్ కాళ్= మయూరములారా ! కణ్ణపిరాన్= ఉపకారియగు శ్రీకృష్ణుని, తిరు= రమ్యమైన, కోలమ్= శరీరశోభను, పోన్డు= పోలి(కలిగి) యుండి, అణి= అందమైన, మా= గొప్ప, నడమ్= నటనమున, పయిన్టు= ప్రసిద్ధికెక్కి, ఆడుకిన్టీర్క్కు= ఆడునట్టి మీ యొక్క, అడి= పాదములందు, వీళ్కిన్టేన్= పడుచున్నాను. ఆడు= ఆడునట్టి, పణమ్= ఫణములు (పడగలు)గల, అరవు= ఆదిశేషుడను, అణై= శయ్యపై, పళ్ళులకాలముమ్= పలుకాలము, పళ్ళికొళ్= శయనించి యుండు, మణవాళర్= సుందరుడు (శ్రీరంగ నాథుడు), నమ్మై= మమ్ము, వైత్త= (మీపాదములు పట్టికొనునట్లు) పెట్టిన (చేసిన), ఇతు= ఈ, పరిశు=పద్ధతిని, కాణ్మిన్=చూడుడు.

వివ: గుంపులుగా చేరి శ్రవణసుభగముగా గానము చేయు నెమిళులారా? మీరుగూడ కృష్ణునివంటి శరీరసౌందర్యము గలవారే గదా ! మంచి నాట్యమున ప్రసిద్ధిచెందిన మీ పాదములపై పడుచున్నాను. నా స్వామి సమీపమున లేనందున మీ మధురగానమే నాపాలిటి విషమ(య) గానమైనది, పడగలతో నాడునట్టి యాదిశేషుడను శయ్యపై భక్తావన దీక్షితుడై శయనించు నా స్వామి మీ పాదములపై నన్ను పడునట్లు చేసి నాడు గదా! ఇది న్యాయమేమో తెలుపుడు! ఇక మీపాట నాపనిచో నా ప్రాణములు పోయి తీరును.

7. నడమాడి త్తోకై విరిక్కిన్ట్రమామయిల్ కాళ్, ఉమ్మై
నడమాట్టఙ్గాణప్పావియేన్ నానోర్ ముతలిలేన్,

కుడమాడుకూత్తన్ కోవిన్దన్ కొమిత్తై శెయ్తు, ఎమ్మై
యుడైమాడు కొణ్డా నుజ్గట్కిని యొన్టు పోతుమే.

టీక: నడమ్+ ఆడి= నటనమాడి, తోకై= తోక (ఫించము)లను, విరికిన్ట= విప్పునట్టి, మా= శ్లాఘ్యమయిన, మయిల్‌కళే= నెమిళులారా! ఉమ్మై= మీయొక్క, నడమాట్టమ్= నర్తనమును, కాణ= చూచుటకు, పావియేన్= (మహా) పాపిని అయిన, నాన్= నేను, ఓర్= ఒకానొక, ముతల్= చూచెడి సాధనము (కండ్లు), ఇలేన్= లేని దాననయినాను, కుడమ్+ ఆడు కూత్తన్= కుంభనృత్యము చేయు, కోవిన్దన్= గోపాలుడగు కృష్ణుడు, కో= (స్వతంత్ర) రాజులు (చేయదగిన), మిత్తై= నిరంకుశకృత్యములు, శెయ్తు= చేసి, ఎమ్మై= నా యొక్క, ఉడై= సర్వస్వమయిన, మాడు=ధనమును, కొణ్డాన్(తీసి) కొన్నాడు, ఇని=ఇంకను, ఉజ్గట్కు= మీకు, ఒన్టు= (నాట్య మాడి బాధించుటయను) ఒక పద్ధతి, పోతుమే= తగునా ?

వివ: పురివిప్పి మనోహరముగ నటించు మయూరములారా! మీ నాట్యము చూచి యానందింపదగిన నేత్రదృష్టి నాకు మందగించినది. కుంభనృత్యము చేయు గోపాలకృష్ణుని నాట్యము చూడకపోవుటయే దానికి కారణము. నిరంకుశుడగు నాతడు స్వైరవిహారము చేసి నా సర్వస్వము హరించినాడు. ఇట్టి స్థితిలో నాట్యము చేసి నా ప్రాణము తీయుటచే మీకేమి లాభము కలుగును ?

భుజములందును శిరస్సునను రెండేసి కుండలనిడుకొని అవి కదలకుండ రెండుచేతులనుండు రెండుకుండలను మీదకు విసరుచు ఒక చేతిలోని కుండ నింకొకచేతిలోనికి తెచ్చుకొనుట ఘటనృత్యమందురు.

8. మర్లైయేమర్లైయే, మణ్ పుఱమ్పూశి యుళ్ళాయ్ నిన్టు
మెఝుకూత్తి నాప్పోల్, ఊత్తునల్వేజ్గడత్తుళ్ నిన్టు

అళ్ళికప్పిరానార్ తమ్మైయెన్నెఞ్జత్తకప్పడ
త్తళువి నిన్టు, ఎన్నై తతైత్తుక్కొ ణ్డూత్తవుమ్ వల్లైయే

టీక: మణ్= మన్ను, పుఱమ్= పైభాగమున, పూశి= పూసి, ఉళ్ళాయ్= లోపలగల, మెళుకు= ద్రవపదార్థమును (ఇత్తడి పాత్రలు మొదలయినవి), నిన్టు ఊత్తుమాప్పోలే= బైటకు తెచ్చునట్లుగా, ఊత్తుమ్= (నీరు) వర్షించు, మళైయే మళైయే= ఓ మేఘమా, నల్= మంచి, వేఙ్గడత్తుళ్= వేంకటాచల మున, నిన్ఱ= ఆశ్రిత రక్షణకై ఉన్న, పిరానాన్= ఉపకారకుడైన, ఎన్= నా యొక్క, అళకరై= అందకానిని, ఎన్= నా, నెఞ్జత్తు= మనస్సున, అకప్పడ= ప్రకాశించునట్లు, తళువినిన్టు= (నేను) ద్రవించునట్లు చేసి, ఎన్నై= నన్ను, తతైత్తు కొణ్డు= ఆయనతో సంశ్లేషింపజేసి, ఊత్తముమ్= (తర్వాత) వర్షింపుము.

వివ: ఓ మేఘమా! (కంచుపాత్రలు చేయునపుడు) బైట మన్ను పూసి లోపలనున్న ద్రవపదార్థమును బైటకు తెచ్చునట్లుగా నాలో సారభూతమైన ఆత్మపదార్థమును బైటకు తెచ్చునట్టి వేంకటాద్రినాథుడు నాతో నిత్యసంశ్లోషము కలిగియుండునట్లు చేసి తర్వాత చక్కగా వర్షింపుము.

9 కడలే కడలే యున్నై క్కడైన్దు కలక్కుఱుత్తు,
ఉడలుళ్ పుకున్దు నిన్ఱూఱ లఱుత్తవర్క్కు, ఎన్నైయు
ముడలుళ్ పుకున్దు నిన్ఱూఱ లఱుక్కిన్ఱమాయఱ్కు ఎన్
నడలైక శెల్లామ్ నాకణైక్కే శెన్టురైత్తియే.

టీక: కడలే కడలే= ఓ సముద్రమా! ఉడల్+ఉళ్= (నీ) శరీరమున, పుకున్దు= ప్రవేశించి, నిన్టు= స్థిరముగా నిలచి, ఉన్నై= నిన్ను, కడైన్దు= మథించి, కలక్కుఱుత్తు= ద్రవింపజేసి, ఊఱల్= ఊరిన అమృతమును, అరుత్తవర్క్కు=

తీసికొని నిస్సారము చేసిన, ఎన్నై యుమ్= నా యొక్క ఉడలుళ్= మనస్సులో, పుకున్దు నిన్ఱు=ప్రవేశించి యుండి, ఊఱల్= నా ప్రాణమును, అఱుక్కిన్ఱ= పోగొట్టువాడగు, మాయర్క్కు= ఆశ్చర్యభూతుడగు శ్రీరంగనాథునకు (విన్నపము చేయునట్లు), ఎన్= నా, నడలైకళ్+ ఎల్లామ్= దుఃఖముల నన్నిటిని, నాకు+ అణైక్కు= విష్ణువు శయ్యయగు శేషునివద్దకు, శెన్ఱు= వెళ్ళి, ఉరైత్తు= (నా స్థితి) తెలుపుము.

వివ: ఓ సముద్రమా ! స్వకీయతల్పభూతుడైన నిన్ను స్వామి మందరాద్రితో మథించి బాధించి నీ సారభూతమగు అమృతమును అపహరించినాడు గదా! అట్లే నాలోని ఆత్మనుగూడ ఆకర్షించి బాధించునట్టి తదీయహృదయ కాఠిన్యమును నా స్వామి శయ్యగా చేసికొన్న ఆదిశేషునకు నివేదింపుము.

***10 నల్ల వెన్దోழி నాకణైమిశై నమ్బరర్,**
శెల్వర్ పెరియర్ శిఱుమానిడవర్ నామ్శెయ్వతెన్
విల్లిపుతువై విట్టుశిత్తర్ తఙ్గళ్ తేవరై,
వల్ల పరిశు వరువిప్పరే లతుకాణ్డుమే.

ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్.

టీక: ఎన్= నాకు, నల్ల=మిక్కిలి ప్రియమైన, తోళీ= ఓ సఖీ, నాకు+ అణై+ మిశై= ఆదిశేషువు శయ్యగా నిద్రించు నమ్బరర్= ప్రసిద్ధమైన పరతత్త్వము గలిగి, శెల్వర్= శ్రియఃపతియై, పెరియర్= అందరిలో గొప్పవాడగు సర్వేశ్వరుని, శిఱు= చిన్న, (క్షుద్రమైన) మానిడవర్= మనుష్యులమైన, నామ్= మేము, శెయ్తు= చేయదగినది, ఎన్= ఏమి ? (గలదు), విల్లిపుతువైనకర్= శ్రీవిల్లిపుత్తూరుకు, నమ్బి= నిర్వాహకులై, విట్టుశిత్తర్= శ్రీరంగనాథునకు మిక్కిలి ప్రేమపాత్రులగు విష్ణుచిత్తులు, తఙ్గళ్= తమకు, దేవరై= దేవుడగు

శ్రీరంగనాథుని, వల్ల= తగిన, పరిశు=ప్రకారముతో, వరు విప్పరేల్= రప్పించినచో, అతు= ఆ మార్గముచే, కాణ్డుమ్= కాంచగలము.

వివ: ఓ నా ప్రాణసఖీ ! భోగిభోగపర్యంకశయానుడగు నా స్వామి భగవంతుడు, పరాత్పరుడు, నిస్సమాభ్యధికుడు, పరమపురుషుడు. క్షుద్రమానవులమగు మన మేడ ? అట్టివాని దరిచేరుట యేడ! మదా చార్యులు ధన్వినవ్యపురాధిపతి శ్రీవిష్ణుచిత్తులు తమకు విధేయుడగు నా స్వామిని తమ స్తుతిరూపవాఙ్మాలికతో నిచటికి బంధించి తెచ్చినపుడు మాత్రమే యా స్వామిని సుకరముగా మనము సేవింప గలుగుట !

సదాచార్యసమాశ్రయణము మాత్రమే భగవంతుని వద్దకు మనలను కొనిపోవునని దీని యంతరార్థము.

ఆండాళ్ శ్రీచరణములే శరణము

***

పదకొండవ తిరుమొళి : తాముకక్కుమ్

అవ: ఈ దశకమున తనతో సమానులైన దేవేరులగు భూదేవీ జానకీ రుక్మిణ్యాదులయెడ స్వామి చూపిన అనుగ్రహాతిశయమును తలచి తలచి గోదాదేవి అయ్యో ! రంగనాథుడు నాపై నట్టి కరుణ చూపడాయెనే యని దుఃఖించుచున్నది-

***1) తాముకక్కుమ్ తమ్కైయిల్ శజ్గమే పోలావో**
యాముకక్కు మెన్కైయిఌ్ఌజ్గము మేన్దిழైయార్ ?
తీముకత్తు నాకణైమేల్ శేరుమ్ తిరువరజ్గర్
ఆముకత్తై నోక్కారా లమ్మనే యమ్మనే.

టీక: ఏన్దు= ధరింపబడిన, ఇழైయార్= ఆభరణములుగల ముగుదలారా! తామ్= ఆ సర్వేశ్వరుడు, ఉకక్కుమ్= మెచ్చికొను. తమ్ కైయిల్= అతనిచేత నున్న, శజ్గమ్= శంఖమును, యామ్= నేను, ఉకక్కుమ్= అభిమానించునట్టి, ఎమ్= నా, కైయిల్= చేతనున్న, శజ్గమ్= శంఖ(వలయ)ములు, పోలావో= పోలవా ? తీ= క్రూరమైన, ముకత్తు= ముఖములు (పడగలు) గల, నాకు+ అణై మేల్= నాగము అను శయ్యపై, శేరుమ్= చేరు (పడుకొను) నట్టి, తిరు= అరజ్గర్= శ్రీరంగనాథుడు, ముకత్తే= (నా) మొగమును, నోక్కార్= చూచుట లేదు, ఆల్= ఎంతకష్టము, అమ్మనే అమ్మనే= అమ్మో అమ్మో ! !

వివ: ఆభరణములు దాల్చిన యో యువతులారా ! ఆ సర్వేశ్వరుడు తమ చేత ధరించిన శంఖము వంటివి గావా నా చేతధరించిన శంఖవలయ ములు ? విషముచే క్రూరమైన పడగలు దాల్చిన యాదిశేషునిపై శయనించు శ్రీరంగనాథుడు నామొగ మైన చూచుటలేదే ? అయ్యో, నేనేమి చేతును ! విషము గ్రక్కు శేషాహిపై పరుండువానికి మంచిబుద్ధి లెచటనుండి వచ్చును!

2. ఎళిలుడైయ వమ్మనైమీర్ ఎన్నరఙ్గత్తిన్నముతర్,
కుళలళకర్ వాయళకర్ కణ్ణళకర్ కొప్పూళిల్
ఎళు కమలప్పూవళక రెమ్మానా రెన్నుడైయ
కళల్ వళైయైత్తాముమ్ కళల్ వళైయే యాక్కినరే.

టీక : ఎళిల్= అందము, ఉడైయ= కలిగిన, అమ్మనైమీర్= తల్లు లారా ! ఎన్= నా కొరకు, అరఙ్గత్తు= శ్రీరంగమున= (వేంచేసియుండి), ఇన్= (పరమ) భోగ్యమైనవారై, అముతర్= అమృత (స్వరూప) మైన, కుళల్+ అళకర్= సుందరకేశపాశముగలవారై, వాయ్+ అళకర్= అందమైన యధరముగలిగి, కణ్+ అళకర్= చక్కని నేత్రములతో, కొప్పూళియిలే= బొడ్డున, ఎళు= ఉద్భవించిన, కమలమ్+ పూ+ అళకర్= సుందరపద్మము గలిగియున్న, ఎమ్మానార్= మనకు స్వామియైన రమ్యజామాత, (రంగ నాథుడు) ఎన్నుడైయ= నా యొక్క, కళల్వళైయై= చేతిపెద్ద (చలించు) గాజులను, తాముమ్= తానును, కళల్వళైయే= విరహ తాపముచే చలించు గాజులుగనే, ఆక్కినరే= చేసినాడు గదా !

వివ : అందమైన తల్లులారా ! దివ్యామృతమువలె నాకు పరమభోగ్యుడైన రంగనాథుడు దివ్యకేశాలచే సుందరుడు, దివ్యాధరముచే సుందరుడు, దివ్యనేత్రములచే సుందరుడు, దివ్యనేత్రములచే సుందరుడు, దివ్యనాభి నుండి యుద్భవించిన దివ్యకమలముచే సుందరుడు. ఇన్నిరీతులుగా ఇంత సుందరుడై యుండి గూడ నా కరవలయమును శిథిలమునే చేయుచున్నాడు. ఆయునతో సమాగమము లభింపనందున నా కరకంకణములు జారిపోవుచునే యున్నవి.

3. పొఙ్గోతమ్ శూళ్న్ద పువనియుమ్ విణ్ణులకుమ్,
అఙ్గాతుమ్ శోరామే యాళ్కిన్ఱ వెమ్బెరుమాన్

శఙ్గో లుడైయ తిరువరఙ్గ చ్చెల్వనార్
ఎఙ్గోల్ వళైయా లిడర్ తీర్వరాకాతే.

టీక: పొఙ్గు= అలలు లేచు, ఓతమ్= సముద్రముతో, శూళ్న్ద= చుట్టబడిన, పువనియుమ్= భూమియును, విణ్+ ఉలకమ్= పరమపదమును అను, అఙ్గు= ఆ రెండు విభూతు (లోకము) లందును ఆతుమ్= ఏ కొఱతయును, శోరామే= కలుగకుండునట్లు, ఆళ్కిన్ఱ= శాసించునట్టి, ఎమ్+ పెరుమాన్= నాకు నిర్వాహకుడై, శెఙ్గోల్+ఉడైయ= సువర్ణదండము కలిగిన, తిరు+ అరఙ్గమ్+ శెల్వనార్= శ్రీరంగమున పరుండియుండు సుందరుడు, ఎన్= నా, కోల్= అందమైన, వళైయాల్= గాజులచేత (కలిగిన), ఇడర్= కొరతను, తీర్వర్+ ఆకాతే= తీర్పజాలడా !

వివ: పెద్ద పెద్ద అలలతో ఘోషపెట్టు సముద్రముతో చుట్టబడిన యీ భూమిని, ఊర్ధ్వలోకములకు చూడామణియగు పరమపదమును పరిపాలించు నా నాథుడు రంగనాథుడు దివ్యాజ్ఞయను రాజదండము తాల్చియును నా కరకంకణము నపహరించి సంపన్నుడు కాగలడా! దుష్టశిక్షణతోపాటు శిష్టరక్షణగూడ చేయుటకు కంకణము కట్టుకొన్న స్వామి నా కంకణము నపహరించి యేమి చేసికొనును ! ఎట్టీ యపవాదు భరించును !

4. మచ్చణిమాడ మతిళరఙ్గర్ వామననార్,
పచ్చైప్పశుమ్ తేవర్ తామ్ పణ్డు నీరేత్త
పిచ్చై క్కుఱై యాకి యెన్నుడైయ పొయ్ వళైమేల్
ఇచ్చై యుడైయరే లిత్తెరువే పోతారే.

టీక : మచ్చు= (మంచి) ప్రాకారములతో, అణి= అలంకృతమైన, మాడమ్= భవనములను, మతిళ్= మదిరగోడలను గలిగిన, అరఙ్గర్= శ్రీరంగమున

(నివసించి), వామనన్+ ఆర్= వామనుడుగా నవతరించిన, పచ్చై+ పశున్+ తేవర్= శ్యామమైన శరీరము గల దేవాధిదేవుడు, తామ్= తాను, పణ్డు= పూర్వము, నీర్= ఉదకధారా పూర్వకముగా, పెత్త= పొందిన, పిచ్చై= (భూమి) భిక్షలో, కుఱై+ ఆకి= కొరత గలవాడై, (దానిని తీర్చుకొనుటకు) ఎన్నుడైయ= నా యొక్క, పెయ్+ వళైమేల్= కరవలయమున, ఇచ్చై= ఇచ్ఛను, ఉడయరేల్= కలిగి ఉన్నచో, ఇ+ తెరువే= ఈ మార్గముననే, పోతారే= విచ్చేయరా ?

వివ : మహోన్నత ప్రాకారములచే పరివృతములైన దివ్యసుందర భవనములతో విరాజిల్లు శ్రీరంగక్షేత్రమున వేంచేసియుండు నా శ్యామ సుందరుడు తాను పూర్వ ముదకధారాపూర్వకముగా పొందిన భూమి భిక్షలో తనకు రావలసిన దింకను మిగిలియున్నందున ఈ దారిని వేంచేయక మానునా ? ఆయనకు నా కరవలయమున వ్యామోహమే యుండి నన్ను కోరినచో నేను దానిని తప్పక నా స్వామికిచ్చి తీరెదను.

5. పొల్లా క్కుఱ ళురువాయ్ ప్పొఱ్కైయిల్ నీ రేత్తు,
ఎల్లా వులకు మళన్దుకొణ్డ వెమ్బెరుమాన్,
నల్లార్కళ్ వాழுమ్ నళి రరఙ్గనా కణైయాన్
ఇల్లాతోమ్ కై ప్పొరుళు మెయ్తువా నొత్తుళనే.

టీక : పొల్లా= (అందము) అతిశయించిన, కుఱళ్+ ఉరువాయ్= పొట్టి రూపము గలిగి (వామనుడై), పొన్= అందమైన, కైయిల్= చేతిలో, నీర్+ ఏత్తు= (దాన) జలము పొంది, ఎల్లా+ ఉలకుమ్= ఎల్లలోకములును, అళన్దు= కొలిచి, కొణ్డ= తీసికొన్న, ఎమ్+ పెరుమాన్= (ఆ కార్యముచే) నాకు స్వామియై (నన్ను లోబరచుకొని) నల్లార్కళ్= మంచివారు, (అనన ప్రయోజనులు) వాఴుమ్= నిత్యవాసము చేయు, నళిర్= మిక్కిలి శైత్యము

గల, అరఙ్గమ్= కోవిలలోని, నాకణైయాన్= శేషశాయి, ఇల్లాతోమ్= (ఇతరరక్షకులు) లేని (నా), కై+ పొరుళుమ్= చేతి వస్తువును, ఎయ్తు వాన్+ ఒత్తుళన్= గ్రహించువానివలెనే యున్నాడు.

వివ : ఆయన వామనావతారమున బలిచక్రవర్తి దానజలమును తనచేతితో గ్రహించి త్రివిక్రముడై లోకములన్నియు కొలిచినాడు. నేనుకూడ ఆ స్వామికి నన్ను అపుడే సమర్పించుకొన్నాను. కావున ఆ శేషశాయి అనన్యార్హ నైన నా చేతివలయమును గ్రహించుటకు తప్పక రాగలడు.

6. కైప్పొరుళ్కళ్ మున్నమేకైక్కొణ్డార్ కావిరినీర్
శెయ్ప్పురళ వోడుమ్ తిరువరఙ్గచ్చెల్వనార్
ఎప్పొరుట్కుమ్ నిన్ఱార్క్కు మెయ్తాతు నాన్మఱైయిన్
శొఱ్పొరుళాయ్ నిన్ఱా రెన్ మెయ్ప్పొరుళుమ్ కొణ్డారే.

టీక : మున్నమే= ముందే (బాల్యముననే) కై+పొరుళ్కళ్= చేతనున్న (గాజులు మొదలగు) వస్తువులను, కై+ కొణ్డార్= స్వీకరించినవాడై, కావిరినీర్= కావేరీ ప్రవాహము, శెయ్= చేలలో, పురళ= చేరునట్లు, ఓడుమ్= పారు, తిరువరఙ్గమ్= శ్రీరంగమున నుండు, శెల్వనార్= శ్రీ మంతుడై, ఎ+ పొరుట్కుమ్= అన్ని వస్తువులకును, నిన్ఱు= (సులభులై) యుండి, ఆర్క్కుమ్= ఎవరికిని, (జ్ఞానులకును) ఎయ్ తాతు= సమీపింప బడజాలనివాడై, నాన్+ మఱైయిన్= నాల్గు వేదములలోని, శొల్= వాక్కుకు, పొరుళ్+ ఆయ్= అర్థమై, నిన్ఱార్= నిలచినట్టి, (రంగనాథుడు) ఎన్= నా యొక్క, మెయ్+ పొరుళుమ్= శరీరమును అందలి వస్తువులను, (ఆత్మా త్మీయములను రెంటిని) కొణ్డార్= స్వీకరించినాడు.

వివ : శ్రీరంగనాథుడు చిరుతప్రాయముననే నా మది నాకర్షించి నా కర వలయములు మొదలయినవి కై కొన్నాడు. కావేరీజలము పంటచేలలో

ప్రవేశించి పొరునట్లు శ్రీరంగమున నొయ్యారముగా శయనించిన శేషశాయి యా స్వామి, సర్వాంతర్యామి యయ్యును ఎట్టి జ్ఞాతలకును ఆయన అజ్ఞాతుడే. చతుర్వేదప్రతిపాద్యార్థము సైత మాయనయే. అట్టి వాడు శరీరమును, శరీరమున నున్న వస్తువులను, ఆత్మను, ఆత్మీయమును గూడ కైవసము చేసికొన్నాడు.

7. ఉణ్ణా తుఱఙ్గా తొలికడలై యూడఱుత్తు
ప్పెణ్ణాక్కై యాప్పుణ్డుతాముత్తపోతెల్లామ్
తిణ్ణార్ మతిళ్ శూళ్ తిరువరఙ్గ చ్చెల్వనార్,
ఎణ్ణాతే తమ్ముడైయ నన్మైకళే యెణ్ణువరే.

టీక : తిణ్+ ఆర్= దృఢ మైన, మతిళ్= ప్రాకారములతో, శూళ్= చుట్టబడిన, తిరు+ అరఙ్గమ్= శ్రీరంగమున (వేంచేసియుండు) శెల్వనార్= శ్రియఃపతి, (దశరథకుమారుడుగా నవతరించినపుడు) పెణ్= (లక్ష్మీదేవియను) స్త్రీయొక్క ఆక్కై= (శరీరమున) ఆశచే, ఆప్పుణ్డు= బంధింపబడి, (తాను) ఉణ్ణాతు= భుజింపకయును, ఉఱఙ్గాతు= నిద్రింపకుండగను, ఒలి+ కడలై= శబ్దించు సముద్రమును ఊడు+ అఱుత్తు= దృఢముగ సేతువుతో బంధించి, తామ్= తాను, ఉత్త= పడిన, పేతు+ ఎల్లామ్= బాధ యంతయును, ఎణ్ణాతు= ఎన్నకుండ, తమ్ముడైయుం= తమయొక్క, నన్మైకళే= మంచి (సుఖానుభవముల)నే, ఎణ్ణువర్= ఎన్నినారు.

వివ : వప్రప్రాకారపరివృతమగు శ్రీరంగమున కధిపతియగుస్వామి రామావతారమున సీతావియోగదుఃఖమును భరింపలేక నిద్రాహారములు వదలి కడలిని బంధించి ఎంతో కష్టముతో శత్రువులను వధించి యామెను తెచ్చుకొన్నాడు. అట్టివాడు నేడు తన స్త్రీలౌల్యమును మరచి నిర్లిప్తునివలె

ప్రవర్తించి నా యెడ వైముఖ్యమునే చూపుచున్నాడు గదా ఏమి నా దౌర్భాగ్యము !

8. పాశి తూర్త్తు క్కిడన్దపార్ ముకట్కు, పణ్డొరునాల్
మాశుడమ్బిల్ నీర్ వారా మానమిల్లా ప్పన్టియాయ్,
తేశుడైయ తేవర్ తిరువరఙ్గచ్చెల్వనార్,
పేశి యిరుప్పనకళ్ పేర్క్కవుమ్ పేరావే.

టీక : పణ్డు= పూర్వము, ఒరునాళ్= ఒకసారి, పాశి= పాచి, తూర్త్తు= పట్టి, కిడన్ద (రోతగా) నున్న, పార్మకట్కు= భూదేవిని (ఉద్ధరించుటకు), మాశు= మలిన మయిన, ఉడమ్బిల్= ఒడలితో, నీర్= నీరు, వారా= ఓడుచు, మానమ్= లజ్జ, ఇలా= లేని, పన్టి యాయ్= వరాహమై (వరాహావతారముతో), తేశు+ ఉడైయ= (దివ్య) తేజస్సుగల, తేవర్= దేవుడైన, తిరువరఙ్గమ్+ శెల్వనార్= శ్రీరంగశ్రీగల యాస్వామి, పేశి= పూర్వము (భూదేవితో) పలికిన, ఇరుప్పనకళ్= పలుకులు, పేర్క్కవుమ్= (మనస్సునుండి) దూరము చేయదలచినను, పేరా= దూరమగుట లేదు.

వివ : పూర్వము ప్రళయపయోధిలో చిరనివాసము చేసి మలినయైన భూదేవిని ఉద్ధరించుటకై ఈ రంగనాథుడే మలినమై జుగుప్సావహమైన వరాహరూప మెత్తినాడు గదా! అప్పుడా స్వామి–

శ్లో॥ "తత స్తం మ్రియమాణంతు కాష్ఠపాషాణసన్నిభమ్
అహం స్మరామి మద్భక్తం నయామి పరమాం గతిమ్."

అని వరాహచరమ శ్లోక మానతిచ్చినాడు.

''నన్ను త్రికరణశుద్ధిగా ప్రపత్తి చేసినవాడు స్మృతి కోల్పోయి కాష్ఠపాషాణసన్నిభుడైనను అట్టివానిని నేనే స్మరించి పరమగతికి వానిని

తీసికొని పోవుదును' అని నాడు ఆయన చేసిన వాగ్దానము నా మనసున దృఢముగ నాటుకొన్నది.

9. కణ్ణాల ఙ్కోడిత్తు క్కన్నితన్నైక్కైప్పి డిప్పాన్,
తిణ్ణార్న్దిరున్ద శిశుపాలన్ తేశళిన్దు,
అణ్ణాన్దిరుక్క వేయాఙ్గవళై క్కైప్పిడిత్త,
పెణ్ణాళన్ పేణుమూర్ పేరు మరఙ్గమే.

టీక : కణ్ణాలమ్= కల్యాణమునకు చేయదగిన పనులను, కోడిత్తు= చేసి, కని ్నతన్నై= రుక్మిణీకన్యను, కై+ పిడిప్పాన్= పాణిగ్రహణము చేయబోవుచున్నామని, తిణ్ణార్న్దు= దృఢచిత్తముతో ఇరున్ద= ఉన్నట్టి, శిశుపాలన్= శిశుపాలుడు, తేశు+ అళిన్దు= తేజో హాని పొంది, అణ్ణాన్దు= ఒకపనియు చేయకుండ, ఇరుక్క= ఉండగా, ఆఙ్గు= అచట (పెండ్లిపందిరిలో) అవళై= ఆ రుక్మిణిని, కై= పిడిత్త= పాణిగ్రహణము చేసికొనిన, పెణ్+ ఆళన్= కన్యలను కాపాడువాడు అని పేరందిన రంగనాథుడు, పేణుమ్= ఉండునట్టి, ఊర్= దేశముయొక్క, పేరుమ్= పేరు గూడ, అరఙ్గమ్= లక్ష్మీదేవి (నర్తన స్థాన మగు) శ్రీ రంగమే.

వివ : తాను రుక్మిణిదేవి పాణిని గ్రహింపవలెనని సర్వసన్నాహములతో వచ్చిన శిశుపాలుని హతతేజస్కుని కావించి తానే యా కన్యకాపాణిని గ్రహించినాడు గదా శ్రీకృష్ణనామముతో స్త్రీజనవల్లభుడగు నీ రంగనాథుడు. అట్టి స్వామి నిత్యనివాసము చేయు నీ దివ్యదేశము లక్ష్మీదేవికి గూడ నర్తన స్థానము. అచటికి నేనెన్నడు చేరుదునో!

10. శెమ్మై యుడైయ తిరువరఙ్గర్ తామ్ పణిత్త,
మెయ్మ్మై ప్పెరువార్తైవిట్టు శిత్తర్ కేట్టిరుప్పర్,

తమ్మైయుకప్పారై త్తాముకప్ప రెన్నుమ్‌శొల్,
తమ్మిడైయే పొయ్యానాల్ శాతిప్పా రారినియే.

టీక : శెమ్మై= ఆర్జవము (త్రికరణశుది), ఉడైయ= కలిగియున్న, తిరువరఙ్గర్= రంగనాథుడు, తామే= స్వయముగా, పణిత్త= (అర్జునుని వ్యాజముతో) అనుగ్రహించిన, మెయ్‌మ్మై= యథార్థమై, పెరుమ్= శ్రేష్ఠమైన, వార్తై= (చరమశ్లోకరూప) వార్తను, విట్టుశిత్తర్= విష్ణుచిత్తులు, కేట్టు= (శ్రద్ధగా) విని, ఇరుప్పర్= (తన్నిష్ఠులై) ఉన్నారు; తమ్మై= తమను, ఉకప్పారై= నమ్మినవారిని, తామ్= తామును, ఉకప్పర్= రక్షింతురు, ఎన్నుమ్= అను, శొల్= సూక్తి, తమ్+ ఇడై యే= తమ విషయముననే, పొయ్+ ఆనాల్= అసత్యమైనచో, ఇని= ఇక (ఈ లోకమున), శాతిప్పార్= తమరిని శాసింప దగినవారు, యార్= ఎవరుందురు!

వివ : ఆర్జవశీలు డయిన శ్రీరంగనాథుడు పూర్వము శ్రీకృష్ణుడుగా నవతరించి పార్థునికి పరమకృపతో ననుగ్రహించిన చరమశ్లోకార్థముమీదనే నా యాచార్యులు విష్ణుచిత్తులు నిర్భరులై యుందురు.

"నా యందు ప్రీతిగలవారియెడ నేనును ప్రీతితోనే ప్రవర్తింతును" అని తాను చేసిన వాగ్దానము నా భగవంతుడే పరిపాలింపనిచో ఆయనను శాసింపగల వారెవరు ?

శ్లో ॥ "యే యథా మాం ప్రపద్యన్తే తాం స్తథైవ భజామ్యహమ్."

అనిగదా శ్రీ గీతాసూ క్తి !

ఆండాళ్ శ్రీచరణములే శరణము

***

పన్నెండవ తిరుమొళి : మత్తిరున్దీర్కట్కు

అవ : మధురనుండి ద్వారకవరకు శ్రీకృష్ణుడు బాల్యమున క్రీడించిన ప్రదేశము లిందు వర్ణితములు. ఒంటరిగా వెళ్ళ నశక్తురాలైన గోదాదేవి తన నా యూ ప్రదేశములకు తీసికొని పొమ్మని బంధువులను ప్రార్థించుచున్నది.

***1) మత్తిరున్దీర్ కట్కఱి యలాగా
మాతవ నెన్బతో రన్బుతన్నై,
ఉత్తిరున్దేను క్కురైప్పతెల్లా
మూమైయరోడు శెవిడర్ వార్తై,
పెత్తిరున్దాళై యొழிయ వేపోయ్
ప్పేర్త్తొరుతాయిల్ వళర్న్దనమ్బి,
మఱ్ఱా పొరున్దా మఱ్కళమడైన్ద
మతురైప్పుఱ త్తెన్నై యుయ్త్తిడుమిన్,**

టీక : మత్తు= (నాపై) వేరు, (అధ్యవసాయము గలిగి), ఇరున్దీర్ కట్కు= ఉన్నట్టి మీకు, అఱియల్+ ఆకా= (నా స్థితి) తెలియరానిది, మాతవన్+ ఎన్బతు= శ్రియఃపతి యను, ఓర్= అద్వితీయమైన, అన్బుతన్నై= ప్రీతిని, ఉత్తు= పొంది, ఇరున్దే నుక్కు= (అతనివద్దకు పోలేకుండ) ఉన్ననాకు, ఉరైప్పతు= (మీరు) చెప్పునది, ఎల్లామ్= అంతయును, శెకుడర్+ ఓడు= చెవిటివారితో, ఊమైయర్= మూగవారు, వార్తై= మాట్లాడుట (వంటిది); పెత్తు+ ఇరున్దాళై= (తనను) కన్న యామెను (దేవకిని), ఒళియ= వదలి, పోయ్= (గోకులమునకు) పోయి, పేర్తు+ ఒరుతాయ్= వేరుతల్లి (యశోదయొక్క), ఇల్= ఇంటిలో, వళర్న్ద= పెరిగినట్టి, మల్= మల్లులైన (చాణూర ముష్టికులు), పొరున్దా= (యుద్ధభూమిని) సమీపించుటకు ముందే,

మఱ్ఱళమ్= యుద్ధభూమిని, అడైన్ద= (వెళ్ళి) చేరిన, నమ్బి= శ్రీకృష్ణునియొక్క మతురై పుఱత్తిల్= మధురాపరిసరములందు, ఎన్నై= (కాలినడకతో అంతదూరము పోలేని) నన్ను, ఉయ్త్తు+ ఇడుమిన్= తీసికొని పోయి విడువుడు.

వివ : తనకు ప్రతికూలమైన తల్లి మొదలగువారితో నామె యిట్లను చున్నది–నా ప్రియునకు నాకును నడుమ సాగుచున్న ప్రేమ వ్యవహారము మీ బుద్ధి కందనిది. చెవిటివారితో మూగవారి సంభాషణ వంటిది. కన్నతల్లి దేవకిని వదలి నందగోకులమునకు వెళ్ళి యశోదవద్ద పెరుగుచున్న ఆ గోపాలకృష్ణునివద్దకు నన్ను కొనిపొండు. తద్వియోగబాధ నేనెట్లు సహింతును. !

2. నాణియినియోర్ కరుమ మిల్లై
నాలయలారు మఱిన్దొళిన్దార్,
పాణియాతెన్నై మరున్దు శెయ్తు
పణ్డుపణ్డాక్క వుఱుతిరాకిల్,
మాణియురువా యులకళన్ద
మాయనై క్కాణిల్ తలై మఱియుమ్
ఆణైయాల్ నీరెన్నై క్కాక్క వేణ్డి
లాయ్ప్పాడిక్కే యెన్నై యుయ్ త్తిడుమిన్.

టీక : ఇని= ఇక, నాణి= భయపడినను, ఓర్= ఒక, కరుమమ్= కర్మ (లాభము), ఇల్లై= లేదు, నాలయలారుమ్= ఊరివారందరును, అఱిన్దొళిన్దార్= తెలిసికొన్నారు, పాణియాతు= కాలవిలమ్బము లేకుండ, ఎన్నై= నాకు, మరున్దు = (కావలసిన) పనులు, శెయ్తు= చేసి= పణ్డు+ (విశ్లేషమునకు) పూర్వమైన (సంశ్లేషమునకు), పణ్డు+ ఆక్క+ ఉఱుతిర్+

ఆకిల్= ముందరి కన్యకావస్థను చూడగలిగినచో, మాణి+ ఉరువాయ్= మాణవకరూపుడై, ఉలకు= లోకములను, అళన్ద= కొలిచినట్టి, మాయనై= ఆశ్చర్యచేష్టితుని కాణిల్= చూచినచో, తలై+ మాఱియుమ్= (చూడకపోయినందున కల్గిన బాధ) నశించును, ఆణై= (మీ మీద) ఆన ! నీర్= మీరు, ఎన్నై= నన్ను, కాక్కవేణ్డిల్= కాపాడదలచినచో, ఆయ్+ పాడిక్కే= (శ్రీకృష్ణుని వ్రేపల్లెయందే, ఎన్నై= నన్ను, ఉయ్త్తు+ ఇడుమిన్= (కొనిపోయి) వదలండి.

వివ : ఇంకను నాకు లజ్జ యేల ! నా స్థితి ఊరివారంద రెరిగినదే. ఊరి వారు నన్నెంత నిందించినను భయపడను. వెంటనే తగు చికిత్స చేసి నా యీ దుఃస్థితి మీరు మాన్పదలచినచో నన్ను ఆ గోపాలుని వద్ద వ్రేపల్లెకే చేర్చండి. ముల్లోకములను కొలిచిన ఆ వామనుల నేను కన్నులార కాంచగలిగినపుడే నా రోగము తగ్గి మనస్సు కుదుటబడును.

3. తన్దైయుమ్ తాయు ముత్తారుమ్ నిఱ్క
త్తని వழிపోయినా ళెన్నుమ్ శొల్లు
వన్ద పిన్నై ప్పழிకా ప్పరితు మాయవన్
వన్దురు క్కాట్టుకిన్దాన్
కొన్దళ మాక్కి ప్పరక్కழித్తు
క్కుఱుమ్బు శెయ్వా నోర్ మకనై ప్పెత్త
నన్దకోపాలన్ కడైత్తలై క్కే
నళ్ళిరుట్క ణెన్నై యుయ్త్తిడుమిన్.

టీక : తన్దైయుమ్= తండ్రియు, తాయుమ్= తల్లియు, ఉత్తారుమ్= బంధువులును, నిఱ్క= ఉండగా, (వారందరిని వదలి), తని వళి= ప్రత్యేకమార్గమున, పోనాళ్= పోయినది (ఈ బాలిక), ఎన్నుమ్= అను,

శొల్లు= వార్త (నింద), వన్ద పిన్నై= వచ్చిన తర్వాత, పళి= (ఆ) నింద, కాప్పు= పరిహరించుట, అరితు= కష్టము, మాయవన్= ఆశ్చర్యచేష్టలు గల కృష్ణుడు, వన్దు= (ఏకాంతముగా) వచ్చి, ఉరు= తన రూపసౌందర్యమును, కాట్టుకిన్డాన్= చూపినాడు, (కాన) కొన్దళమ్+ ఆక్కి= వ్యాకులపరచి, పరక్కళిత్తు= నిందించి, కురుమ్బుశెయ్= వంచించునట్టి, ఓర్= సాటి లేని, మకనై= పుత్రుడైన కృష్ణుని, పెత్త= (నోము నోచి) పొందిన, నన్ద గోపాలన్= నందునియొక్క, కడై+ తలైక్కే= వాకిలిలో, నళ్ళిరుట్కణ్= గాఢాంధకారమున, ఎన్నై= నన్ను, ఉయ్త్తు+ ఇడుమిన్= కొనిపోయి వదలండి.

వివ : "తల్లితండ్రి బంధువర్గము ఉండగా ఈ కన్యక వారి నందరిని తిర స్కరించి స్వైరిణి అయినది" అను నింద భూమిపై వ్యాపించినచో తర్వాత దానిని మాపుట యెవ్వరిచేతను కాని పని. అట్టినింద కవ కాశము లేకుండ చేయదలచినచో వెంటనే నన్ను వ్రేపల్లెకు తీసికొని పోయి కారు చీకటిలో నందుని యింటిముందు దిగవిడచి రండు. ఇంత కంటె చేయదగినది లేదు.

4. **అఞ్జెత్తల త్తిడై యాళ్ళి కొణ్డా**
నవన్ముకత్తన్ని విళ్ళియే నెన్ను
శెఞ్జచ్చు క్కొణ్డు కణ్ణాడై యార్త్తు
చ్చిఱు మానిడవరైక్కాణిల్ నాణుమ్
కొఞ్జెత్తల మివై నోక్కి క్కాణీర్
కోవిన్దనుక్కల్లాల్ వాయిల్ పోకా
ఇఞ్జుత్తై వాళ్ళ్వై యొళ్ళియవే పోయ్
యమునైక్కరై క్కెన్నై యుయ్త్తిడుమిన్.

టీక : అమ్= సుందరమైన, కైత్తలత్తు+ ఇడై= కరతలము ఆళి= చక్రము, కొణ్డాన్= ధరించిన, అవన్= వానియొక్క ముకత్తు+ అన్ఱి= ముఖమును తప్ప, విళియేన్= (మరొకరి ముఖమును) చూడను, ఎన్ఱు= అని, శెమ్= ఎఱ్ఱని, కచ్చు+ అఱై= రవికను, కొణ్డు= తీసికొని (దానితో) కణ్= (తమ) కన్నులు, (సనాగ్రములు) మఱైన్దు= కప్పుకొని, శిఱుమానిడరై= క్షుద్రమానవులను, కాణిల్= చూచినచో, నాణుమ్= లజ్జించు (రవికలోపలికిపోవు) ఇవై కొజ్జై+ తలమ్= (వానిని తలచికొని నిక్కబొడుచుకొన్న) ఈ కుచతటములను, నోక్కి+ కాణీర్= చక్కగా చూడండి; కోవిన్ద నుక్కు+ అల్లాల్= ఆ పసులకాపరి (మార్గమున) తప్ప, వాయిల్ పోకా= మరొక మార్గమున వెళ్ళవు, ఇఱ్ఱత్తై= ఇచ్చటి, వాళ్వై= సమృద్ధిని, విట్టు= వదలి, యమునై+ కరైక్కు= (ఆతని పాద స్పర్శ గల) యమునా తీరమున, ఎన్నై= నన్ను ఉయ్త్తు+ ఉడుమిన్= కొనిపోయి వదలండి.

వివ : సుదర్శనచక్రాలంకృత సుందరకరతలుడైన గోపాలకృష్ణుని ముఖ కమలమును తప్ప వేరేమియు మేము చూడబోము అని కంచుక ధారణ వ్యాజముతో క్షుద్రజనులయెడ జుగుప్సను తెలియజేయు నా కుచ యుగ్మము చూడుడు. ఈ స్తనద్వయము గోవిందుని తప్ప మరొకరిని కామింపదు. కాన నన్ను వెంటనే యమునదరి నున్న గోపాలకృష్ణుని వద్దకు చేర్చండి.

5. **ఆర్ క్కు మెన్ నోయితఱియ లాకా**
తమ్మనైమీర్ తుఱ్ఱితిప్ప దాతే
కార్క్కడల్ వణ్ణ నెన్బా నోరువన్
కైకణ్డ యోకమ్ తడవ త్తీరుమ్;
నీర్క్కరై నిన్ఱ కడమ్బై యేఱి
క్కాళియ నుచ్చియిల్ నట్టమ్ పాయ్న్దు

పోర్క్కళమాక నిరుత్తమ్ శెయ్త
పొయ్కైక్కరై క్కెన్నై యుయ్త్తిడుమిన్.

టీక : అమ్మనై మీర్= ఓ తల్లులారా ! ఎన్= నా, ఇతునోయ్= ఈవ్యాధి, ఆర్క్కుమ్= ఎవరికిని, అఱియలాకా= గుర్తింప రానిది. తుళతి+ పడాతే= దుఃఖపడకుడు, కార్కడల్వణ్ణన్= నీల సాగరవర్ణుడు, ఎన్బాన్= అనబడు, ఒరువన్= ఒకడు (శ్రీకృష్ణుడు) తడవ= (చేతులతో) తడవినచో, తీరుమ్= (ఈబాధ) తీరును, కైకణ్డ యోగమ్= (ఇది) సులభమగు ఉపాయము, నీర్కరై= కాళింగ హ్రద తీరమున (నున్న) కడమ్బై= కదంబవృక్షమును, ఏఱి= నిక్కి, కాళియిన్+ ఉచ్చియిల్= కాళియుని శిరస్సున, నట్టమ్పాయ్న్దు= నిలబడి యుండునట్లు దుమికి, పోర్క్కళమాక= వినువారికి రోమాంచము కలుగునట్లు, నిరుత్తమ్= నర్తనము, శెయ్త= చేసిన, పొయ్కై+ కరై = మడుగుతీరమున, ఎన్నై+ ఉయ్త్తు+ ఇడుమిన్= నన్ను వదలి రండు

వివ : ఓ తల్లులారా! ఈ వ్యాధి ఎవరును ఇదమిత్థమని నిర్ణయింపజాల నట్టిది. అయినను విచారింపకుడు. దీనికి నివారణోపాయి మొక్కటే గలదు. సాగరనీలవర్ణుడైన కృష్ణుడు తనచేతితో నా మేను నిమిరినచో నిది యిట్టె మటు మాయమగును. కాళింగమను మడుగునొడ్డున కదంబవృక్షము నెక్కి సరిగా ఆ సర్పరాజుఫణాగ్రములపై దూకి నాట్యము చేసినాడు గదా శ్రీకృష్ణుడు. అచ్చటికి నన్ను తీసికొని పొండు.

6. కార్త్తణ్ ముకిలుమ్ కరువిళైయుమ్
కాయామలరుమ్ కమలప్పూవుమ్
ఈర్త్తిడు కిన్ఱన వెన్నై వన్ది
ట్టిరుడీకేశన్ పక్కల్ పోకే యెన్ఱు
వేర్త్తు ప్పశిత్తు వయి అశైన్దు

వేణ్డడిశి లుణ్ణుమ్బోతీ తెన్ఱు
పార్ త్తిరున్దు నెడునోక్కు క్కొళ్ళుమ్
పత్తవిలోశన త్తుయ్త్తిడుమిన్.

టీక : కార్= వర్షాకాల మందలి, తణ్= చల్లని, ముకిలుమ్= మేఘమును, కరువిళైయుమ్= కాకణపుష్పములును, కాయామలరుమ్= అవిసెపూవులును, కమలమ్+ పూవుమ్= తామరపూవులును, వన్దిట్టు= వచ్చి, ఇరుడీకేశన్ పక్కల్= హృషీకేశుని వద్దకు, పోకు= (నీవు) పో, ఎన్ఱు= అని, ఈర్త్తు+ ఇడుకిన్ఱన= (నన్ను) పట్టి లాగుచున్నవి. వేర్త్తు= (పశువులను మేవుటచే) అలసిపోయి, పశిత్తు= ఆకలిగొని, వయిఱ్= కడుపు, అశైన్దు= మండగా, వేణ్డు= (ఋషిపత్నులు) వేడి, (ప్రార్థించి యిచ్చిన) అడిశిల్= ప్రసాదమును, ఉణ్ణుమ్= ఆరగించు, పోతు= ప్రొద్దు, (సమయము) ఈతు= ఇది, ఎన్ఱు= అని, పార్త్తు+ ఇరున్దు= ఎదురు చూచి, నెడు= చాల కాలమునకు, నోక్కి+ కొణ్డు+ ఇరుక్కుమ్= (శ్రీకృష్ణుడు) కటాక్షించునట్టి, పత్తవిలోశనత్తు= భక్త విలోచనమను ప్రదేశమున, ఉయ్త్తిడుమిన్= నన్ను వదలండి.

వివ : చల్లని వర్షాకాలమును వన్యనీలపుష్పములును, అతసీ కుసుమము లను, తామరపూవులును నా యెదుట నిలచి గోపాలకృష్ణుని వద్దకు నన్ను చేరు మని ప్రోత్సహించుచున్నవి. పసులను మేపుటచే చెమట పట్టి క్షుద్బాధతో ఆహారముకొరకు ఋషిపత్నుల యాగమనము నెదురు చూచుచు నిలచిన భక్తవిలోచనమను ప్రదేశమునకు నన్ను కొనిపొండు. (భక్త మనగా ఆహారము- దానికై శ్రీకృష్ణుడు వేచియున్న స్థలము భక్తవిలోచనము)

7. **వణ్ణమ్ తిరువుమ్ మన ఙ్గళైవుమ్**
మాన మిలామైయుమ్ వాయ్వెళుప్పుమ్
ఉణ్ణ లుఱామైయు ముళ్ మెలివు

మోతనీర్ వణ్ణ నెన్పా నొరువన్
తణ్ణ న్దుళా యెన్నుమ్ మాలై కొణ్డు శూట్ట
త్తణియుమ్ పిలమ్బన్ఱన్నై
పృణ్డళియప్పల తేవన్ వెన్ఱ
పాణ్డివడ త్తైన్నై యుయ్త్తిడుమిన్.

టీక : వణ్ణమ్‌తిరివుమ్= (శరీర వైవర్ణ్యమును) మనమ్+ కుళైవుమ్= మనస్తాపమును, మానమ్+ ఇలామైయుమ్= అభిమానము లేక పోవుటయును, వాయ్‌వెళుప్పుమ్= మాట తడబాటును, ఉణ్ణల్= భుజింపక పోవుటచే (కలిగిన), ఉఱామైయుమ్= బలహీనతయును, ఉళ్ మెలివుమ్= లోపలిజ్ఞానము సంకోచించుకొనుటయును (అను నివి) ఓతమ్+ నీర్‌వణ్ణన్+ ఎన్పాన్= అలలు గల సాగరమువంటి వర్ణము గలవాడై, ఒరువన్= సజాతీయ రహితు (డగు శ్రీకృష్ణు)డు ధరించిన, తణ్= చల్లని, అమ్= అందమగు, తుళామ్+ ఎన్నుమ్+ మాలై= తులసియొక్క మాలను, కొణ్డు= కొని వచ్చి, శూట్ట= ధరింపజేయగా, తణియుమ్= చల్లబడును, (కాన) వన్నై= నన్ను, పలతేవర్= బలరాముడు, పిలమ్బన్ఱన్నై= ప్రలంబాసురుని, పణ్డు+ అళియ= సంధిబంధములు సడలగా, వెన్ఱ= జయించిన స్థలమగు, పాణ్డి వడత్తు= భాండీరమను వటవృక్షమువద్ద. ఉయ్త్తిడుమిన్= వదలండి.

వివ : శరీరశోభ తగ్గిపోవుట, మనస్తాపము, లజ్జ నశించుట, మొగము పాలిపోవుట, భోజన వైముఖ్యము, హృదయదౌర్భల్యము ఈ బాధలన్నియును సింధుసమాన నీలవర్ణుడగు నా గోపాలుని తులసీమాలను నా శిరసున నుంచిన వెంటనే శమించును. అది మీకు చేతకానిచో ప్రలంబాసురుని చంపిన బలరాముడును శ్రీకృష్ణుడును గల భాంఢీర వటవృక్షము వద్దకు నన్నుకొని పొండు.

8. కత్తిన మ్మేయ్క్కలు మ్మేయ్క్క ప్పెత్తాన్
కాడువాళ్ శాతియు మాక ప్పెత్తాన్
పత్తి యురలిడైయాప్పు మున్డాన్
పావికాళుజ్గళు క్కేచ్చుక్కొలో
కత్తిన వేశి వశ వుణాతే
కాలిక ళుయ్య మళై తడుత్తు
క్కొత్త క్కుడై యాక వేన్ది నిన్ద
కోవర్త్తన త్తెన్నై యుయ్త్తిడుమిన్.

టీక : కత్తు+ ఇనమ్= పశుగణమును, మేయ్క్కవుమ్= మేపినను, మేయ్క్క+ పెత్తాన్= మేపగల్గినాడు, కాడు= అడవిలో, వాళ్= నివసించు, శాతియుమ్+ ఆక= జాతినికూడ, పెత్తాన్= పొందినాడు (ఆ జాతిలో పుట్టినాడు) పత్తి= (వెన్నదొంగగా) పట్టుబడి, ఉరలిలే= ఱోటికి, అప్పుమ్+ ఉణ్డాన్= కట్టబడినాడు, (ఇట్లు పల్కుట) పావికాళ్= ఓ పాపులారా! ఉజ్గళుక్కు= మీకు, ఏచ్చు+ కొలో= ఒక ఘనతయా, కత్తిన= (మీరు) నేర్చినవి, పేశి= పలికి, వశవు+ ఉణాతే= (నాచేతి) తిట్లు తినకుండ, కాలికళ్= పశువులు, ఉయ్య= ఉజ్జీవించునట్లు, మళై= (ఇంద్రుడు కురిపించిన శిలా) వర్షమును, తడుత్తు= పరిహరించి, కొత్తై= ఆ జయసూచనకై, కుడై+ ఆక= గొడుగుగా, ఏన్ది= ధరించి, నిన్ద= నిలచిన, కోవర్ తనత్తు= గోవర్ధనపర్వతము వద్ద, ఎన్నై ఉయ్త్తి డుమిన్= నన్ను వదలుడు.

వివ : నా ప్రియుడు గోపాలకృష్ణుడు అడవులలో గోగణమును మేపినాడు, గొల్లకులమున పుట్టినాడు వెన్న దొంగిలించి తల్లిచే ఱోట గట్టబడినాడు. ఇవన్నియు మీకు ఆయనపై చులకన భావము కల్గించుచున్నవి కాబోలును. నాకు మాత్ర మా మహామహుని సౌలభ్యమే వానిచే సువ్యక్తమగుచున్నది.

ఇట్టి మాటలు పల్కి నాచే తిట్లు తినకుడు. గోగోప బృందమును కాపాడుటకై దేవేంద్రుని శిలావర్షమును గొడుగుగా చేసికొని నా స్వామి వానయాపిన యా గోవర్ధనాద్రి వద్దకే నన్ను కొనిపొండు.

9. కూట్టి లిరున్దుకిళి యెప్పోతుమ్
కోవిన్దా కోవిన్దా ఎన్ఱళైక్కుమ్,
ఊట్టు క్కొడాతు శెఋప్పనాకి
లులకళన్దా నెన్ఱుయర క్కూవుమ్,
నాట్టిల్ తలైప్పళియెయ్ తియుజ్గళ్
నన్మైయిఴ న్దు తలై యిడాతే
శూట్టుయర్ మాడజ్గళ్ శూఴ్ న్దు తోన్ఱుమ్
తువరాపతి క్కెన్నై యుయ్త్తిడుమిన్.

టీక : కిళి= (నేను పెంచిన) చిలుక, కూట్టిల్= గూటిలో, ఇరున్దు= ఉండి, ఎ+పోతుమ్= ఎప్పుడును, కోవిన్దా కోవిన్దా= గోవిందా యని. అళైక్కుమ్= కూయుచున్నది. ఊట్టమ్+ కొడాతు= ఆహార మీయకుండ, శెఋప్పన్+ ఆకిల్= కోపించినచో, ఉలకళన్దాన్+ ఎన్ఱు= లోకములను కొలచినవాడు అని, ఉయర+ కూవుమ్= పెద్దగ కూయును, నాట్టిల్= దేశమున, తలై= వ్యాపించిన, పణి= నిందను, ఎయ్తి= పొంది, ఉజ్గళుడైయ= మీ యొక్క నన్మై= మంచిని, ఇళన్దు = పోగొట్టుకొని, తలై+ ఇడాతే= తలవంచుకోకుండ, శూట్టుయర్= తలలెత్తి చూచు, మాడజ్గళాల్= భవనములతో, శూళ్న్దు= చుట్టబడి, తోన్ఱుమ్= ప్రకాశించు, తువరాపతిక్కు= ద్వారకానగరిలో, ఎన్నై ఉయ్త్తిడుమిన్= నన్ను వదలండి.

వివ : నేను రామనామము వినిపించి పెంచిన చిలుక గూటిలోనుండి సదా గోవిందనామోచ్చారణ చేయుచున్నది. ఆహారము నీయకుండ నేను కోపించినప్పుడు అది ముల్లోకములు కొలిచిన వానినే బిగ్గరగ పిలచును.

దేశమంతట “ఈ బాలిక ముక్కు మొగము నెరుగని పరునిపై మరులు కొన్నది” అను నింద బైలుదేరి మీ మంచితనము పోయి మీరు తలలు వంచుకొనవలసి వచ్చు స్థితి రాకముందే తలలెత్తి ఠీవితో నలుదిక్కులు చూచు దివ్యభవనములు గల ద్వారకకు నన్ను కొనిపొందు. ఆ స్వామి వినా నా జీవితము నిలువదు.

10. మన్ను మతురైతొడక్కమాక
వణ్ తువరాపతి తన్నళవుమ్,
తన్నైత్తమరుయ్త్తు ప్పెయ్యవేణ్డి
త్తాళ్ కుళ్ళలాళ్ తుణిన్ద తుణివై,
పొన్నియల్ మాడమ్ పొలిన్దు తోన్డుమ్
పుతువైయర్కోన్ విట్టుశిత్తన్ కోతై
ఇన్నిశైయాల్ శొన్న శెఞ్జొల్ మాలై
యేత్తవల్లార్ క్కిడమ్ వైకున్దమే.

ఆండాళ్ తిరువడి కళే శరణం.

టీక : పొన్+ ఇయల్= స్వర్ణమయమగు, మాడమ్= భవనములతో, పొలిన్దు= చక్కగా, తోన్డుమ్= ప్రకాశించునట్టి, పుతువైయర్కోన్= శ్రీవిల్లిపుత్తూరుకు ప్రభువగు, విట్టుశిత్తన్= పెరియాళ్వారుల పుత్రికయై, తాళ్+ కుళలాంళ్= సుందరాలక భారముతో నొప్పారు, కోతై= గోదాదేవి, మన్ను= భగవత్సంబంధముగల, మతురై+ తొడక్క మాక= ఉత్తర మధుర మొదలుకొని, వణ్= శ్రేష్ఠమైన, తువరాపతితన్నళవుమ్= ద్వారక పర్యంతమును, తన్నై= తనను, తమర్= తమ బంధువులు, ఉయ్తు+ పెయ్యవేణ్డి= సమీపించునట్లు (తనను) వదలిపెట్టగోరి, తుణిన్ద= గట్టిగా నమ్మిన, తుణివై= నమ్మికను, ఇన్= శ్రావ్యమైన, ఇశైయాల్= రాగముతో,

శొన్న= పల్కినదై, శెమ్= చక్కని, శొల్= మాటలతో కూర్చిన మాలై= (యీ పదిపాటల) మాలను, ఏత్తవల్లార్క్కు= అభ్యసింపగలవారికి, ఇడమ్= ప్రాప్యస్థానము, వైకున్దమే= పరమపదమే.

వివ : శ్రీవిల్లిపుత్తూరు స్వర్ణనిర్మిత రమ్యభవనములతో కలకల లాడు చుండును. అట్టి నగరమున కధిపతియగు విష్ణుచిత్తుల పుత్రిక గోదాదేవి. ఆమె మధురనుండి ద్వారకవరకుగల దివ్యక్షేత్రములను పాడినది. తన బంధువుల నుద్దేశించి యా తల్లి "నా స్వామి వద్దకు నన్ను తీసికొని పొండని" శ్రావ్యముగా గానము చేసిన యీ దశ గాథాత్మక దివ్యవాఙ్మాలను కంఠస్థము చేసినవారికి పరమపదము కరతలామలకమే.

ఆండాళ్ శ్రీచరణములే శరణము

***

పదమూడవ తిరుమొళి : కణ్ణనెన్నుమ్.

అవ : కృష్ణుని వద్దకు తన్ను తీసికొని పోజాలనిచో తదుపభుక్త వస్తువుల తెచ్చి యిచ్చియైన ప్రాణములు నిలుపుడని తన బంధువులను ప్రార్థించుచున్నది ఆండాళ్ తల్లి-

***1) కణ్ణ నెన్నుమ్ కరు న్దెయ్వమ్ కాట్చి ప్పళకి క్కిడప్పేనై,**
వుణ్ణిల్ పుళి ప్పెయ్తాప్పోల ప్పుఅనిన్టళగు పేశాతే
పెణ్ణిన్ వరుత్త మఱియాత పెరుమా నరైయిల్ పీతక
వణ్ణవాడై కొణ్డు, ఎన్నై వాట్టమ్ తణియవీశీరే.

టీక : కణ్ణన్+ ఎన్నుమ్= కృష్ణు డనబడు, కరుమ్= నల్లని, తెయ్వమ్= (పర)దేవతయొక్క కాట్చి= దర్శనమునకై, పళకి= శిథిలనై, కిడప్పేనై= (పక్కను అంటికొని) యున్న నన్ను, పుణ్ణిన్= పుండున, పుళి= చింతపండు రసమును, పెయ్తాప్పోల్= పోసినట్లు, పుఅమ్= (నా) యెదుట, నిన్టు= నిలచి (యుండి) అళకు= ఏ మంచిమాట (కూడ). పేశాతే= చెప్పకండి, పెణ్ణిన్= స్త్రీల యొక్క, వరుత్తమ్= బాధను, అఱియాత= తెలిసికొనలేని, పెరుమాన్= అందరకు స్వామియగు కృష్ణుని, అరైయిల్= నడుమున (తాల్చిన), పీతకమ్+ ఆడై= పీతాంబరమును, కొణ్డు= తెచ్చి, ఎన్నై= నా యొక్క, వాట్టమ్= (విరహముచే కల్గిన) తాపము, తణియ= తీరునట్లు, వీశీర్= వీచండి.

వివ : శ్రీకృష్ణుడను పరదైవతమును దర్శించు కాంక్ష ప్రబలమగుచున్న నా యెదుట వైరులవలె పుండుమీద కారము చల్లినట్లు కటు వాక్ప్రహారము చేయుచున్నారే ? స్త్రీలదుఃఖము నెరిగియుండని కృష్ణుని కటితటమున నున్న పీతాంబరమును తెచ్చి నాపై దానిగాలి పడునట్లు చేసిననే నేడు నా ప్రాణము నిలచును సుడీ.

2. పాలాలిలైయిల్ తుయిల్ కొణ్డ పరమన్ వలై ప్పట్టిరున్దేనై,
వేలాల్ తున్నమ్ పెయ్తాప్పోల్ వేణ్డిత్తెల్లామ్ పేశాతే,
కోలాల్ నిరై మేయ్త్తాయనాయ్ క్కుడన్దై క్కిడన్ద కుడమాడి
నీలార్ తణ్ణన్దుழాయ్కొ ణ్డెన్నెఱి మెన్కుழల్ మేల్ శూట్టీరే.

టీక : పాల్= పాలు (గారు), ఆల్+ ఇలై= మఱ్ఱిఆకున. తుయిల్+ కొణ్డ= నిద్రించునట్టి, పరమన్= పరమపురుషుని, వలై= వలకో, పట్టిరున్దేనై= చిక్కిన నన్ను, వేలాల్= ఈటెతో, తున్నమ్పెయ్తాప్పోలే= గ్రుచ్చినట్లుగా, వేణ్డిత్తెల్లామ్= మీకు తోచిన వన్నియును, పేశాతే= పలుకకుండ, ఆయనాయ్= గోపకులమున నవతరించి, కోలాల్= కఱ్ఱతో, నిరై= పశుగణమును, మేయ్త్తు= మేపి, కుడన్దై= కుంభఘోణమున, కిడన్ద= (వేంచేసి) యుండి, కుడమ్+ ఆడి= కుంభనృత్యము ఆడిన శ్రీకృష్ణునియొక్క, నీలార్= పచ్చని, తణ్= చల్లని, అమ్= అందమైన, తుళాయ్= తులసి (మాలను), కొణ్డు= తెచ్చి, నెఱి= నలగకుండ, మెల్= మృదువైన, ఎన్= నా, కుళల్మేల్= కొప్పున, శూట్టీర్= చుట్టండి.

వివ : మెత్తని వటదళమున నిద్రించిన పరమపురుషుడు నన్ను బలాత్కరించి వశము చేసుకొన్నాడు. అట్టి నాపై క్రూరనారాచములవంటి మాటలు విసరకుడు. కఱ్ఱను చేతబట్టికొని గోవులను మేపు నా స్వామి ఘటనృత్యమున గూడ ప్రవీణుడుగదా. కుంభఘోణమున శయనించి యుండు నా ముకుందుని చల్లని తులసిమాల తెచ్చి నా కొప్పున చుట్టి నన్ను కాపాడుడు.

3. కఞ్జై క్కాయ్న్ద కరువిల్లి కడైక్క ణెన్నుమ్ శిఱైక్కోలాల్,
నెఞ్జూడురువ వేవుణ్డు నిలై యుమ్ తళర్న్ద నైవేనై,
అఞ్జే లెన్నానవనొరువనవన్ యార్ పణిన్ద వనమాలై,
వఞ్జియాతే తరుమాకిల్ మార్విల్ కొణర్న్దు పురట్టీరే.

టీక : కఞ్జై= కంసుని, కాయ్న్ద= నిరసించిన, కరు= ఘనతగల, విల్లి= విల్లువంటి కనుబొమలు గల్గిన, కడై+ కణ్+ ఎన్నుమ్= కటాక్షము అను, శిఱై= తీక్ష్ణమైన, కోలాల్+ బాణముతో, నెఞ్జు= (నా)మదిలో, ఊదురువ= లోతుగ దిగబడునట్లు, ఏవు+ ఉణ్డు= దెబ్బ తిని, (దానితో) నిలైయుమ్= జీవితమును, తళర్న్దు= సందిగ్ధమై, నై వేనై= బాధపడు నన్ను, అఞ్జేల్= భయపడకుము, ఎన్నానవన్= అనిగూడ పలుకనివాడై, ఒరువన్= బాలికలను బంధించునట్టి, అవన్= ఆ కృష్ణుని, మార్వు= ఱొమ్మున, అణిన్ద= అలంకరించిన, వనమాలై= పుష్పమాలికను, వఞ్జియాతే= వంచించకుండ, తరుమాకిల్= ఇచ్చినచో, కొణర్న్దు= దానినితెచ్చి, మార్విల్= నా ఱొమ్మున, పురటట్టీర్= చుట్టండి.

వివ : కంసనిరాసకుడైన శ్రీకృష్ణుడు విల్లువలె వంగిన కనుబొమలు గల వాడు. ఆతని నిశితకటాక్షశరముతో నా హృదయము దగ్ధమైనది. పరిస్థితి మారినందున మిక్కిలి దుఃఖించుచున్న నాకు ఆయన అభయము గూడ ననుగ్రహింపలేదు. అట్టి స్వామివారి వక్షఃస్థవనమాలికను తెచ్చి నా వక్షమున నుంచండి.

4. ఆరే యులకత్తాత్తువార్ ఆయర్ పాడి కవర్దుణ్ణుమ్
కారే ఱుఱ్ఴక్క వుఱ్ఴక్కుణ్డు తళర్న్దుమ్ ముఱిన్దుమ్ కిడప్పేనై
ఆరావముత మనై యాన్థనముతవాయి లూఱియ,
నీర్ తాన్కొణుర్న్దు పులరామే పరుక్కి యిళైప్పై నీక్కిరే.

టీక : ఆయర్పాడి= గోకులమందలి బాలికలను, కవర్న్దు= బలాత్కరించి, ఉణ్ణుమ్= అనుభవించు, కాఱ్+ ఏఱు= నల్లని వృషభమువంటి కృష్ణుడు, ఉళక్క= అనుభవింపగా, ఉళక్కుణ్డు= దానిచే నలగిపోయి, తళర్న్దుమ్= సంధిబంధములు సడలి, ముఱిన్దుమ్= కొఱగానిదాననుగా, కిడప్పేనై=

పడియున్న నన్ను, ఉలకత్తు= ఈ లోకమున, ఆత్తువార్= ఆదుకొనువారు, ఆర్= ఎవరు, ఆరా+ అముతమ్= (ఎంతకాలము భుజించినను) తృప్తి కలుగని అమృతము వంటి కృష్ణునియొక్క, అముతమ్= అమృతము వలెభోగ్యమైన, వాయిల్= వాక్కున, ఊఱియ= ఊరిన, నీర్తాన్= నీటినైనను, కొణర్న్ద= తెచ్చి, పులరామే= ఉక్కిరి బిక్కిరి కాకుండ, పరుక్కి= త్రావించి, ఇళైప్పై= నా ఆయాసమును, నీక్కీర్= పోగొట్టండి.

వివ : గోకులమందలి యాదుపిల్లల శీలమును కాలవృషభమై బలి గొన్నాడు గదా స్వామి. అట్టివానిచే మిక్కిలి వ్యథితయగు నన్ను ఎవ రాశ్వాసించువా రున్నారు ? మీరు నన్ను ఓదార్ప దలచినచో అపర్యాప్తామృత స్వరూపుడైన గోపాలకృష్ణుని దివ్యముఖవినిర్గతమగు ఒక అమృత బిందువు తెచ్చి నాకు త్రావ నిచ్చినచో నా శ్రమ వాయును.

5. అళిలుమ్ తొళిలు మురు క్కాట్టా నఞ్జే లెన్టా నవ నొరువన్,
తళువి ముళుశి ప్పుకు న్దెన్నై చ్చుత్తి చ్చుళన్దు పోకానాల్,
తళైయిన్ పొళిల్ వాయ్నిరై ప్పిన్నే నెడుమా లూతి వరుకిన్ఱ,
కుళలిన్ తుళైవాయ్ నీర్ కొణ్డు కుళిర ముకత్తు త్తడవీరే.

టీక : అళిలుమ్= భక్తిచూపినను, తొళిలుమ్= ప్రపత్తి చూపినను, ఉరు= తనరూపమును, కాట్టాన్= చూపడు, ఇఞ్జేల్= భయపడకుము, ఎన్టాన్= అని పల్కడు, అవన్= ఆతడును, ఒరువన్= ఒక్కడుగా, పుకున్దు= వచ్చి, ఎన్నై= నన్ను, తళువి= అత్తుకొని, ముళుశి= మూర్కొని, శుత్తి+ శుళన్దు= చుట్టుకొని ఆలింగనము చేసి, పోకాన్= పోలేదు, ఆల్= అయ్యో, తళైయిన్= కంచెలుగల పొళిల్వాయ్= తోటలో, నిరై= పశుగణములు, పిన్నే= వెనుకనే, నెడుమాల్= మిగుల వ్యాముగ్ధ డైన కృష్ణుడు, ఊతి= ఊదుచు, పరుకిన్ఱ=

వచ్చిన, కుళలిన్= పిల్లనగ్రోవియొక్క, తుళైవాయ్= బెజ్జములందలి, నీర్= నీరు, కొణ్డు= తెచ్చి, కుళిర= చల్లనగు నట్లు, ముకత్తు= (నా) ముఖమున, తడవీర్= చిలుకుడు.

వివ : ఎంత విలపించినను ఎన్ని, నమస్కారములు చేసినను తన దివ్య మంగళవిగ్రహ మాయన నాకు చూపలేదు. అభయవాక్కునైన నను గ్రహింపలేదు. మానసానుభవైకయోగ్యనైనందున నన్ను గాఢముగా కౌగలించుకొని ఎదుటనుండి ప్రక్కనుండి ఆయన తొలగిపోనట్లు నాకు తోచుచున్నది. ప్రత్యక్షానుభవము లేనందున చాల బాధపడుచున్నాను. గోవుల వెంట మురళీగానము చేయుచు పోవు నా స్వామియొక్క పిల్లనగ్రోవి రంధ్రములందు నిలచిన యధరసుధారస బిందువులు తెచ్చి వానితో నా మొగము తుడిచినచో నా విరహతాపము శమించును.

6. నడైయొ న్ఱిల్లా వులకత్తు నన్దకోపన్మక నెన్నుమ్,
కొడియ కడియ తిరుమాలాల్ కుళప్పు క్కూఱు కొళప్పట్టు,
పుడైయుమ్ పెయరకిల్లేన్ నాన్ పోట్కన్ మితిత్త వడిప్పొట్టిల్,
పొడిత్తాన్ కొణర్న్దు పూశీర్కళ్ పోకా వుయిరెన్నుడమ్బైయే.

టీక : ఒన్ఱు= ఒక, కడై= (మంచి) నడకయైనను, ఇల్లా= లేని, ఉలకత్తు= ఈ లోకమున, నన్దకోపన్= నందుని, మకన్= పుత్రుడనబడి, కొడియ= స్వార్థపరుడై, కడియ= ఇతరుల కష్టమెరుగని, తిరుమాలాల్= శ్రియఃపతిచేత, కుళప్పుక్కూఱు= మర్దింపబడిన చోటనే, కొళప్పట్టు= మర్దింపబడి, నాన్ = నేను, పుడైయుమ్= ప్రక్కకు గూడ, పెయరకిల్లేన్= దిరుగలేకున్నాను, (కాన) పోట్కన్= ధూర్తుడైన కృష్ణుడు, మితిత్త= నేల త్రొక్కిన, అడిప్పొట్టిల్= పాదములందలి, పొడిత్తాన్= పొడిని, కొణర్న్దు= తెచ్చి యిచ్చి, పోకా+ ఉయిర్= పోని ప్రాణము గల, ఎన్= నా, ఉడమ్బై= శరీరమున, పూశీర్కాళ్= పూయండి.

వివ : నీతి యనునది బొత్తిగా నశించిన యీ పాడులోకమున నంద గోపాలుడను పరమధూర్త ప్రభువు, నన్ను దారుణముగా మర్దించినందున ఇటు నటు గూడ కదలజాలకున్నాను. ఆయనపాద ముంచుటచే ధన్య మయిన స్థలమున రాలిన శ్రీచరణరేణువులు తెచ్చి ఇంకను ప్రాణము పోని నా శరీరమున అలది పుణ్యము కట్టుకొనుడు.

7. వెత్తి క్కరుళక్కొడియాన్దన్ మీమీతాడా వులగత్తు,
వెత్త వెఱితే పెత్త తాయ్ వేమ్బేయాక వళర్త్తాళే,
కుత్త మత్త ములైతన్నై క్కుమరన్ కోలప్పణై త్తోళో,
డత్త కుత్త మలై తీర వణైయ వముక్కి క్కట్టీరే,

టీక : వెత్తి= జయసూచకమైన, కరుళన్+ కొడియాన్తన్= గరుడ ధ్వజము గల సర్వేశ్వరుని, మీమీతు= అతిశయమును మించి. ఆడా= నడవని, ఉలకత్తు= లోకమున, పెత్తతాయ్= కన్నతల్లి (యశోద), వెత్త వెఱితే= ప్రయోజన శూన్యముగా, వేమ్బేయాక= వేపచెట్టువలెనే, వళర్త్తాళ్= (ఆతని) పెంచినది. కుత్తమ్+ అత్త= (వానిని తప్ప మరొకరిని) ఆశింపని, ములైతన్నై= నా స్తనములను, కుమరన్= యువకుడైన కృష్ణునియొక్క, కోలమ్= అంద మైన, పణై= బలిసిన. తోళోడు= భుజములతో, అత్త= ఆతనితో కలసి యుండుటచే కలిగిన, కత్తమ్+ అలై= విశ్లేష జన్యవ్యసనము, తీర= తీరునట్లు, అణైయ= చక్కగా సంశ్లేషించునట్లు, అముక్కి+ కట్టీర్= గట్టిగా బంధింపుడు.

వివ : ఆ గరుడధ్వజుని దివ్యాజ్ఞ నీ లోక మతిక్రమింపదు. అట్టి యీ జగత్తున యశోద యా గోపాలకృష్ణుని వేపమొక్కనువలెనే పాలు పోసి పెంచెను. అతనివలన అందరికిని కష్టమే కలుగుచున్నది. ఏమైన కానిమ్ము, అట్టి వానినే యభిసరింపగోరు నా యొక్క స్తనములు ఆ గోపకుమారుని విశాలబాహుద్వయముతో కలసియుండునట్లు గట్టిగా బంధింపుడు.

8. ఉళ్ళే యురుకి నై వేనై యుళలో విలళో వెన్నాత,
కొళ్ళై కొళ్ళి క్కుఱుమ్బనై క్కోవర్తననై క్కణ్ణ క్కాల్,
కొళ్ళుమ్ పయ నొన్ఱిలాత కొఙ్గైతన్నై కిழఙ్గోడుమ్,
అళ్ళి ప్పఱిత్తిట్టవన్ మార్వి లెఱి న్దెన్నழలై త్తీర్ వేనే.

టీక : ఉళ్ళే= లోలోపలనే, ఉరుకి= కరగిపోయి, నైవేనై= బాధపడు నన్ను, ఉళలో= జీవించియున్నదో, ఇలళో= (జీవించి) లేదో, ఎన్నాత= అని విచారింపకుండ, కొళ్ళై= సర్వస్వమును, కొళ్ళి= అపహరించి, కుఱుమ్బనై= (కన్యల విషయమున) కుత్సితముల నాచరించువా డగుచుగూడ, కోవర్ధననై= పశువులను వృద్ధి చెందించువాడు అని బిరుదు పొందినవానిని, కణ్డక్కాల్= కాంచగల్గినచో, కొళ్ళుమ్= గ్రహించు, పయన్= ప్రయోజనము, ఒను= ఒకటియును, ఇల్లాత= లేని, కొఙ్గైతన్నై= (నా) స్తనములను, కిళఙ్గు+ ఓడుమ్= సమూలముగా, అళ్ళి+ పఱిత్తిట్టు= పెళ్ళగించి పట్టుకొని, అవన్= ఆ కృష్ణుని, మార్విల్= ఱొమ్మున, ఎఱిన్దు= విసరి వైచి, ఎన్= నా యొక్క అళవై= దుః ఖమును, తీర్వేన్= తీర్చుకొందును.

వివ : "తన్నే తలచికొని కుళ్ళి కృశించిపోవు నన్ను గురించి ఆమె జీవించియున్నదా ? చనిపోయినదా" అని గూడ ఆలోచింపలేదు గదా ఆ కితవుడు. నా సర్వస్వము నపహరించిన యా గోవర్ధనుడు నాకు కనిపించినచో వ్యర్థముగ పెరిగిన నా వక్షోజయుగ్మమును సమూలముగ పెళ్ళగించి వాని ఱొమ్మున విసరిపైచి నేను నిశ్చింతురాలను కాగలను.

9. కొమ్మై ములైక ళిడర్ తీర క్కోవిన్ద ఱ్కోర్ కుత్తేవల్,
ఇమ్మై ప్పిఱవి శెయ్యాతే యిని ప్పోయ్ చ్చెయ్యుమ్ తవన్దానెన్
శెమ్మై యుడైయ తిరుమార్ విల్ శేర్త్తా నేలుమ్, ఒరునాన్ఱు.
మెయ్మ్మై శొల్లి ముకమ్ నోక్కి విడైత్తాన్ తరుమేల్ మికనన్టే.

టీక : కొమ్మై= వృద్ధిచెందు. ములైకళ్= స్తనములయొక్క, ఇడర్= తీపు, తీర= తీరునట్లు, ఇమ్మై+ పిఱవి= ఈ జన్మలోనే, కోవిన్దర్క్కు= గోవులు కావాడువానికి, ఓర్= ఒక, కుత్తేవల్= అంతరంగ కైంకర్యము, శెయ్యాతే= చేయకుండ, ఇని= ఇక, పోయ్= (పరమపదమునకు) పోయి, శెయ్యుమ్= చేయు, తవన్+ తాన్= తపము (కైంకర్యము) ఎన్= ఏ ప్రయోజనము నిచ్చును, శెమ్మై= ఋజుత్వము, ఉడైయ= కలిగిన, తిరుమార్విల్= ఱొమ్ముతో (ఆయన) శేర్త్తానేల్= (నన్ను) చేర్చుకొన్నచో, నన్ను= మంచిది (కానిచో), ఒరునాన్ఱు= ఒకనాడు, ముకమ్= ముఖము, నోక్కి= చూచి, మెయ్మ్మై= నిజమును, శొల్లి= పల్కి, విడై తాన్= నీవు అక్కర లేదు, అని ఉత్తరమును, తరుమేల్= ఇచ్చినను, మిక= మిక్కిలి, నన్ను= మంచిది.

వివ : ఉప్పొంగుచున్న నా వక్షోజములతీపు మాపునట్టి మందయిన గోవిందుని సేవ చేయకుండ నేను జీవించి లాభ మేమి? ఆయన నన్ను తన వక్షఃస్థలమునకు హత్తుకొన్నచో అంతకంటె నాకు భాగ్య మేముండును ? అది కాకపోయినచో "అమ్మాయీ నీ వన్న నా కిష్టము లేదు, నీ దారి నీవు చూచుకొనుము" అని మొగమోటమి లేకుండ పల్కినను లెస్సయే.

ఈ పట్టున ఈ పద్యభావము జ్ఞప్తికి రాకమానునే ! ఇది సీతా పరిత్యాగ ఘట్టము లోనిది–

చం. ఎఱుగని మూఢు లాడుకొను నెగ్గులకున్ భయమందియప్పుడే
కఱకుమనంబుతో విభుఁడు కాననసీమల కంపెఁగాక య
త్తెఱ గొకసారి నన్ బిలచి సుంత మనోవ్యథ దీర్చి నిన్ను నే
మఱ నని పల్కఁడయ్యె నభిమానము కూర్మియు నెందుఁ బోయెనో!

–పాపరాజు

––––––––––

***10) అల్లల్ విళైత్త పెరుమానై యాయర్ పాడి క్కణి విళక్కై**
విల్లిపుతువై నకర్ నమ్బి విట్టుశిత్తన్ వియన్ కోతై,
విల్లై త్తొలైత్త పురువత్తాళ్ వేట్కై యుత్తు మిక విరుమ్బుమ్,
శొల్లైత్తుతిక్క వల్లార్గళ్ తున్బక్కడలుళ్ తువళారే.
ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్.

టీక : విల్లి పుతువైనకర్= శ్రీవిల్లి పుత్తూరున (వేంచేసి యున్న), నమ్బి= పూర్ణులైన, విట్టుశిత్తర్= పెరియాళ్వారుల సుకుమారియగు, వియన్= (ఆశ్చర్యగుణచేష్టలచే) విస్మయావహయై, విల్లై= విల్లును, తొలైత్త= పోలునట్టి, పురువత్తాళ్= కనుబొమలు గల (భ్రూ= పురువు), కోతై= గోదాదేవి, అల్లల్= (తనను) బాధకు విషయముగా, విళైత్త= కావించిన, పెరుమానై= స్వామియై, ఆయర్ పాడిక్కు= గోకులమునకు, అణివిళక్కై= మంగళదీపమువలె ప్రకాశము కల్గించు కృష్ణుని, వేట్కై+ ఉత్తు= వేడుక (ఆశించి), మిక= మిక్కిలిగా, విరుమ్బుమ్= పల్కిన, శొల్లై= పలికిన (ఈపది) పాశురములను, తుతిక్క వల్లార్కళ్= కీర్తింపగలవారు, తున్బమ్+ కడల్+ ఉళ్= దుఃఖమయ మగు (సంసార) సాగరమున, తువళార్= మునిగి బాధలు పొందరు.

వివ : ఆర్తిహరు డనుటకు బదులు ఆర్తికరుడుగా ప్రసిద్ధి గాంచిన గోకులాన్వయ రత్నదీపమగు గోపాలు నుద్దేశించి దివ్యమగు ధన్వినవ్య నగరికి స్వామియగు శ్రీవిష్ణుచిత్తుల సుకుమారి ఆముక్తమాల్యదాదేవి పాటలు కట్టి పాడిన యీ పది పాశురములును కీర్తించువారు దుఃఖరూపమగు సంసార సాగరమున పడరు.

ఆండాళ్ శ్రీచరణములే శరణము

***

పదునాల్గవ తిరుమొళి : పట్టిమేయ్న్దు.

అవ : ఈ దశకమున ప్రతిపాశురమునను పూర్వార్థమున "ఏవం విధ దివ్యలక్షణవిరాజితుడగు సుందరుడు మీ కెక్కడనైన కనిపించెనా" యని ప్రశ్నయును ఉత్తరార్ధమున "అట్టి వానిని బృందావనమున కంటిమి" అని సమాధానమును వచ్చునట్లు ప్రశ్నోత్తరరూపముగా కవయిత్రి నిర్వహించిన తీరు స్పృహణీయము. ఇందలి కవితాశిల్పభావసంపద యద్భుతావహము!

*1) **పట్టి మేయ్నోర్ కారేఱు పలతేవర్ క్కోర్కీళ్ క్కన్ఱాయ్.**
ఇట్టీఱిట్టు విళైయాడి యిఙ్గే పోత క్కణ్డీరే,
ఇట్టమాన పశుక్కళై యినితు మఱిత్తు నీరూట్టి,
విట్టు క్కొణ్డు విళై యాడ విరున్దావనత్తే కణ్డోమే,

టీక : పట్టి= పైరు, మేయ్న్దు= మేయుచు, ఓర్= సాటి లేని, కార్+ ఏఱు= నల్లని ఎద్దు (వంటి) శరీరశోభ గల కృష్ణుడు, పలతేవఱ్కు= బలరామునకు, ఓర్= అద్వితీయమైన, కీళ్+ కన్ఱాయ్= తమ్ముడై, ఇట్టు+ ఈరిట్టు= (అనేక) ధూర్తచేష్టలు చేసి, విళైయాడి= (వివిధ) బాల్యక్రీడలు చేసి, ఇఙ్గే= ఇక్కడకు పోత= రాగా, కణ్డీరే= చూచితిరా ? (అని ప్రశ్న) ఇట్టమ్+ ఆన= తన కిష్టమెన, పశుక్కళై= పశువులను, ఇనితు= కొనిపోయి, మఱిత్తు= మేపి, నీర్+ ఊట్టు= నీరు త్రాగించి, విట్టు+ కొణ్డు= (పిల్లన క్రోవి మొదలయినవి) వదలివేసి, విళైయాడ= (ఆతడు స్వేచ్ఛగా) క్రీడింపగా, విరున్దా వనత్తే= బృందావనమున, కిణ్డోమే= చూచినాము (అని ఉత్తరము, ఇట్లే తర్వాత గూడ)

వివ : బలరాముని తమ్ముడ నని పలుకుచు సంతోషముతో రంకెలు వేయుచు స్వేచ్ఛగా తిరుగుచున్న నల్లని ఆబోతు మీకు ఎచ్చటనైన కనుపించెనా?

అవును. అట్టి యాబోతు మాకు బృందావనమున కనపడినది. అది గోగణములను మేపుచు నీరు త్రాగించుచు వానితోనే విహరించుచున్నది.

2. **అనుఙ్గ వెన్నైప్పిరివు శెయ్ తాయర్ పాడి కవర్న్దుణ్ణుమ్,**
కుణఙ్గునాఱి క్కుట్టేత్తై క్కోవర్ త్తననైక్కణ్డీరే,
కణఙ్గళోడు మిన్మేకమ్ కలన్దాప్పోల్, వనమాలై
మినుఙ్గ నిన్ఱు విళైయాడ విరున్దావనత్తే కణ్డోమే.

టీక : అనుఙ్గ= (నేను) బాధపడునట్లు చేసి, ఎన్నై= నన్ను, పిరువు శెయ్తు= వేరు చేసి, ఆయర్పాడి= గోకులమందలి కన్యలను, కవర్న్దు= అపహరించి, ఉణ్ణుమ్= అనుభవించు, కుణఙ్గునాఱి= శిరోజ పరిమళము గలవాడై, కుట్టేత్తై= బాలవృషభమువలె తిరుగునట్టి, కోవర్ తననై= గోవులను కాచువానిని, కణ్డీరే= కంటిరా ? కణఙ్గళోడు= తన చెలుల గణములతో, మిన్= మెఱుపును, మేకముమ్= మేఘమును, కలన్దాప్పోల్= కలసినట్లుగా, వనమాలై= (ఱొమ్మున) వనమాల, మినుఙ్గ= మెఱయుచుండగా,) నిన్ఱు= నిలచి, విళైయాడ= క్రీడించు చుండగా, విరున్దావనత్తే= బృందావనమున, కణ్డోమే= కాంచితిమి.

వివ : నన్ను వియోగవ్యథకు పాలుపరచి స్వేచ్ఛగా గోపికాబృందము ననుభవించుచు గోగంధముతో కాలవృషభ సమానుడై గోవిందనామము గలవాడిక్కడ సంచరించుచు మీ కంటబడెనా ?

ఆ ! బృందావనమున మీరు చెప్పిన పోలికలు గలవాడు మా కంట బడినాడు. అతని ఱొమ్మున వనమాల కలదు. అది సరిగా మేఘమధ్యమున మెరపు మెరయుచున్న ట్లున్నది. ఆతడు అచట సావాసగాండ్రతో స్వేచ్ఛగా సంచరించుచున్నాడు.

3. **మాలాయ్ ప్పిఱన్ద నమ్బియై మాలే శెయ్యుమ్ మణాళనై,**
ఏలా ప్పొయ్క ళురైప్పానై యిజ్గేపోత క్కణ్డీరే,
మేలాల్ పరన్ద వెయిల్ కాప్పాన్ వినతై శిరువన్ శిఱకెన్నుమ్,
మేలాప్పిన్ కీళ్ వరువానై విరున్దావనత్తే కణ్డోమే.

టీక : మాల్+ ఆయ్= (కన్యకల యెడ మిక్కిలి) వ్యామోహము గలిగి, పిఱన్ద= అవతరించిన, నమ్బియై= కల్యాణగుణ పూర్ణుని, మాలే= తనపై వ్యామోహము కల్గునట్లు, శెయ్యుమ్= చేయునట్టి, ఏలా= భరింపరాని, పొయ్కళ్= అసత్యములు, ఉరైప్పానై= పల్కుచున్న, మణాళనై= (నన్ను) పెండ్లాడబోవు (కృష్ణుని), ఇజ్గే= ఇచటకు, పోత= రాగా, కణ్డీరే= చూచితిరా మేలాల్= పైన, పరన్ద= వ్యాపించి యున్న, వెయిల్= ఎండ, (తనపై పడకుండ) కాప్పాన్= చూచువాడై, వినతై శిఱువన్= వైనతేయునియొక్క, శిఱకు+ ఎన్నుమ్= ఱెక్కలు అనునట్టి, మేలాప్పిన్కీళ్= మేల్కట్టు వస్త్రము క్రింద, వరువానై= (పైనుండి) వచ్చు కృష్ణుని, విరున్దావనత్తే కణ్డోమే= బృందావనమున చూచినాము.

వివ : కన్నెలపై వ్యామోహము మూర్తీభవించినట్లున్న ఒక చిన్నవాడు ఇతరులను గూడ వ్యామోహమునకే గురిచేయుచు అసంగతమైన అసత్యములు పలుకుచు మీ కేమైన కనుపడెనా ?

అవును. కనుపించినాడు. ఎండను తనపై పడనీకుండ గరుత్మంతుని ఱెక్కలను గొడుగుగా చేసికొని ఆకసమునుండి బృందావనమున దిగుచుండగా ఆతని గాంచినాము.

4. **కార్త్తణ్ కమలక్కణ్ణెన్నుమ్ నెడుజ్గయిఱు పడుత్తి, ఎన్నై**
ఈర్త్తుక్కొణ్డు విళైయాడు మీశన్దన్నై క్కణ్డీరే,

పోర్త ముత్తిన్కుప్పాయప్పుకర్ మాల్ యానైక్కన్ఱే పోల్,
వేర్తు నిన్ఱు విళైయాడ విరున్దావనత్తే కణ్డోమే.

టీక : కార్= మేఘమున, తణ్= చల్లని, కమలమ్= పద్మము వికసించినట్లున్న, కణ్+ ఎన్నుమ్= నేత్రములు అను, నెడు= దీర్ఘమైన, కయిఱు= పాశమున, ఎన్నై= నన్ను, అకప్పడుత్తి= బంధించి, ఈర్త్తు+ కొణ్డు= లాగికొనిపోవుచు, విళైయాడుమ్= క్రీడించునట్టి= ఈశన్ఱన్నై= సర్వేశ్వరుని, కణ్డీరే= కంటిరా ? పోర్త్త= ధరింపబడిన. ముత్తిన్ కుప్పాయమ్= ముత్యాల అంగీతో, పుకర్= పొగరెక్కిన, మాల్= పెద్ద, యానై+ కన్ఱే+ పోల్= ఏనుగుగున్న వలె, వేర్త్తు నిన్ఱు= ప్రత్యేకత గలిగి, విళైయాడ= విహరించుచుండగా, విరున్దావనత్తే కణ్డోమే= బృందావనమున చూచినాము.

వివ : నీలమేఘమున పద్మము విరికసించినట్లు ప్రకాశించుచున్న ఒక యువకుడు తన నేత్రపాశమున నన్ను బంధించి వెంట కొనిపోవుచు స్వేచ్ఛావిహారము చేయువాడు మీ కెచ్చటనైన కాన్పించెనా ?

అవును, బృందావనమున మీరు చెప్పిన లక్షణములు గలవాడు కని పించినాడు. ముత్యాలఅంగీ దాల్చి గున్న యేనుగువలె ఠీవిగా నడచుచున్నా డాత డచ్చట

5. మాతవనెన్ మణియినైవలైయిల్ విళైత్త పన్ఱిపోల్,
ఏతుమొన్ఱుమ్కొళత్తారావీశన్ఱన్నైక్కణ్డీరే,
పీతకవాడై యుడైతాழ்ఱా ప్పెరుఞ్గార్ మేకక్కన్ఱేపోల్
వీతియార్ వరువానై విరున్దావనత్తే కణ్డోమే,

టీక : మాతవన్= లక్ష్మీపతియై, ఎన్= నాకు, మణి మణివలె, ఇనన్= భవ్యుడై, వలైయిల్= పలనుండి, పిళైత్త= తప్పించుకొన్న, పన్ఱిపోల్= పందివలె,

ఏతుమ్+ ఒన్ఱుమ్= (తన వస్తువు) ఏ ఒకటియును, కొళ= (ఇతరులు) గ్రహించుటకు, తారా= ఈయనివాడైన, ఈశన్ఱన్నై= సర్వేశ్వరుడు శ్రీకృష్ణుని, కణ్డీరే= కన్నారా ? పీతకమ్+ ఆడై= పీతాంబరము, ఉడై= ఉడుపుగా, తాళ= రెపరెపలాడగా, పెరు= పెరిగి, కార్= నల్లని, మేకమ్+ కన్ఱేపోల్= మేఘశాబకమువలె, వీతియార= వీధినిండునట్లు, వరువానై= విచ్చేయలటరా? కృష్ణుని, విరునాదవనత్తే కణ్డోమే= బృందావనమున చూచినాము.

వివ : నీలరత్నమువలె నాకు పరమభోగ్యుడై వలనుండి తప్పించుకొన్న దివ్యవరాహమువలె మిక్కిలి పోతరించి పట్టు తప్పించుకొని పరుగెత్తిన నా ప్రియుడు మీకు కనిపించెనా ?

అవును, బృందావనమున కనుపించినాడు. కటితటమున పట్టు పుట్టము తాల్చి దివ్యశరీరము ధగధగ మెరయుచుండగా నల్లని మేఘపు పిల్లవలె వీథియంతట నడయాడుచు నీవడిగిన యువకుడు కానుపించినాడు.

6. తరుమ మఱియాక్కుఱుమ్బనై త్తన్ కైచ్చార్ఙ్గమతు వేపోల్,
పురువ వట్ట మ్అழకియ పొరుత్తమిలియైక్కణ్డీరే,
ఉరువు కరితాయ్ ముకమ్ శెయ్తా యుత యప్పరుప్పతత్తిన్ మేల్,
విరియుమ్ కతి రేపోల్ వానై విరున్దావనత్తే కణ్డోమే.

టీక : తరుమమ్= ధర్మము, అఱియా= ఎఱుగని, కుఱుమ్బనై= ధూర్తుడై, తన్= తన, కై = కరమందలి, శార్ఙమ్+ అతు వేపోల్= శార్ఙమును వింటిని బోలిన, వట్టమ్= వర్తులమైన, పురువమ్= కనుబొమలతో, అళకియ= సుందరుడై, పొరుత్తమ్+ ఇలియై= తనను ఆశించిన వారితో పొత్తు కలువని కృష్ణుని, కణ్డీరే= చూచినారా? ఉరువు= రూపము, కరితాయ్= నలుపై, ముకమ్ శెయ్తాయ్= (తేజస్సంతయు ఏక) ముఖముగా చేసికొని,

ఉతయమ్+ పరుప్పతత్తిన్ మేల్= ఉదయపర్వతమున, విరియుమ్= ప్రకాశించుచున్న, కతిరై+ పోల్వానై= సూర్యుని పోలినవానిని, విరున్దావనత్తే కణ్డోమే= బృందావనమున కంటిమి.

వివ: అ నృశంస్యధర్మము నెఱుగని ధూర్తుడాతడు. తనచేత దాల్చిన విల్లువలె అందముగా వంగిన నాతని భ్రూలతలు, ప్రియజన విముఖుడగు నట్టి యువకు నెచ్చటనైన మీరు కంటిరా?

అవును, అతని బృందావనమున గన్నాము. అతడు మధుర నీల దేహుడు. ఎఱ్ఱగలువవంటి మొగమాతనిది. ఉదయాద్రిపై నుదయించు వేడి వెలుగువంటివా డాతడు.

7.పొరుత్త ముడైయ నమ్బియై ప్పుఱమ్పో లుళ్ళుమ్ కరి యానై
కరుత్తై ప్పిళైత్తు నిన్ఱ వ క్కరుమా ముకిలై క్క ణ్డీరే,
అరుత్తి, త్తారాకణఙ్గళాల్ ఆర ప్పెరుకు వానమ్పోల్,
విరుత్తమ్ పెరితాయ్ వరువానై విరున్దావనత్తేకణ్డోమే.

టీక: పొరుత్తమ్= సహనము, ఉడైయకలిగినట్టి, నమ్బియై= పూర్ణుని, పుఱమ్పోల్= (తన) దేహవర్ణమువలె, ఉళ్ళుమ్= లోనగూడ, కరియానే= నీలవర్ణుడై, కరుత్తై= నా తలంపును, పిళైత్తు నిన్న= తప్పించుకొనునట్టి, అ+కరుమాముకిలై= గొప్ప నీలమేఘము వంటి ఆ కృష్ణుని, కణ్డీరే= కంటిరా అరుత్తి= స్పృహణీయమైన, తారాకణఙ్గళాల్= తారకాగణములతో, ఆర+పెరుకు= పూర్ణముగా వ్యాపించిన, వానమ్+పోల్= ఆకాశమువలె, విరిత్తమ్= తన చెలికాండ్ర వలయము (పెద్దగుంపు) గలవాడై, వరువానై= వచ్చువానిని, విరున్దా వనత్తే కణ్డోమే= బృందావనమున చూచినాము.

వివ: భక్తుల దోషములను సైతము గుణములవలె నెంచు సహనము గలిగియుండి గూడ, వారిని పరీక్షించుటకై ఒక్కొక్కప్పుడు శరీర వర్ణమువలెనే లోన గూడ కృష్ణవర్ణము గల్గిన యా కృష్ణుని బొడగంటిరే?

ఆ, రమ్యమైన నక్షత్రరాజితో చక్కగా విరాజిల్లుచున్న యాకారము వలె నొప్పారుచు తన చెలికాండ్రతో పరివేష్టింపబడి తిరుగుచుండు వానిని బృందావనమున చూచినాము.

8. వెళియ శఙ్గొన్ఱు డైయానై ప్పీతక వాడై యుడై యానై
అళి నన్గుడైయ తిరుమాలై యాழியానై క్కణ్డీరే,
కళి వణ్డెఙ్గుమ్ కలన్దాప్పోల్ కమழ్ పూఙ్గుழల్ కళ్ తడన్దోళ్ మేల్
మిళిర నిన్ఱు విళై యాడ విరున్దావనత్తే కణ్డోమే.

టీక: వెళియ= తెల్లని, ఒన్ఱు= అద్వితీయమైన, శఙ్గు= శంఖము, ఉడైయానై= కలిగి, పీతకవాడై+ఉడైయానై= పీతాంబరధరుడై, అళి= దయ, నన్గు= బాగుగ, ఉడైయ= కలిగియుండి, ఆళియానై= (కరమున) చక్రము దాల్చిన, తిరుమాలై= శ్రియఃపతిని, కణ్డీరే= కాంచినారా? కళి= మదించిన, వణ్డు= తుమ్మెదలు, ఎఙ్గుమ్= అంతటను, కలన్దానల్+ పోల్= వ్యాపించినట్లు, కమళ్= పరిమళము గలిగి, పూ= అందమైన, కుళల్కళ్= కేశములు, తడమ్= విశాల మైన, తోళ్మేల్= భుజములపై, మిళిర= వాలి, నిన్ఱు+విళైయాడ= నిలచి నాట్యమాడగా, విరున్దావనత్తే కణ్డోమే= బృందావనమున గాంచినాము.

వివ: సుదర్శన పాంచజన్యాలంకృత సుందర కరతల కతీతుడై, పీతాంబర ధారియై, ఆశ్రితులపై కృపావర్షము కురియు శ్రీనివాసు నెచటనైన గన్నారా?

ఓ, మధుపానమత్త భ్రమరములు అంతట వ్యాపించినట్లుగా నీల శిరోజములు విశాలభుజములపై పడి నాట్యము చేయు మీ శ్రీనివాసుని బృందావనమున గాంచినాము.

***9. నాట్టై ప్పడై యెన్ఱు అయన్ ముతలాత్తన్ద నళిర్ మామల రున్ది,**
వీట్టై ప్పణ్ణి విళైయాడుమ్ విమలన్ఱన్నై క్కణ్డీరే,
కాట్టై నాడి త్తేనుకనుమ్ కళిరు మ్పుళ్ళు ముడన్ మడియ,
వేట్టై యాడి వరువానై విరున్దావనత్తే కణ్డోమే.

టీక: నాట్టై= లోకము(ల)ను, వడై= సృష్టింపుము, ఎన్ఱు=అని, అయన్+ముతలా= అజుడు (బ్రహ్మ) మొదలగువారిని, తన్ద= సృష్టించియు, నళిర్= చల్లబడిన, మా= విశాలమగు, మలర్= ఎఱ్ఱతామరపూవుగల, ఉన్ది= బొడ్డున, వీట్టై= (బ్రహ్మకు) నివాసమును, పణ్ణి= కల్పించియు, విళైయాడుమ్= లీలారస మనుభవించునట్టి, విమలన్+తన్నై= పరిశుద్ధుడైన కృష్ణుని, కణ్డీరే= చూచినారా? కాట్టై= (దుష్టులకు నివాసభూములగు) అడవులను, నాడి= (తానే వెళ్ళి) వెదకి, తేనుకనుమ్= ధేనుకాసురుని, కళిఱుమ్= (కువలయాపీడమను) గజమును, పుళ్ళుమ్= (బకాసురు డను) పక్షిని ఉడన్= వెంటనే, మడియ= మడియునట్లు, వేట్టై+ఆడి= వేటాడి, వరుమ్= వచ్చునట్టి కృష్ణుని, విరున్దావనత్తే కణ్డోమే= బృందావనమున గన్నాము.

వివ: లోకములను సృష్టించిన బ్రహ్మాది ప్రజాపతులను సృష్టించినాడు. ఆ బ్రహ్మకు తన నాభీకమలమునే నివాసముగా కల్పించినాడు. ఈ విధమగు లీలలు చేయు కృష్ణుని గన్నారా?

సందియమేమి? క్రూర రాక్షసాకరములగు ఘోరారణ్యములకు తానే పోయి వెదకి, ధేనుకాసురుని, బకాసురుని మాత్రమేగాక కువలయా పీడమును గూడ ఒక్కుమ్మడి మట్టుపెట్టిన యా దేహబలశాలి గోపాల కృష్ణుని మేము బృందావనమున జూచినాము.

10.పరున్దాళ్ కళిత్తుక్కరుళ్ శెయ్త పరమన్తన్నై, పారిన్ మేల్
విరున్దావనత్తే కణ్డమై విట్టుశిత్తన్ కోతై శొల్
మరున్దా మెన్ఱు తమ్మనత్తే వైత్తు క్కొణ్డు వాழ்వార్గళ్
పెరున్దాళుడైయ పిరానడిక్కీழ் పిరియా తెన్ఱు మిరుప్పారే.

ఆండాళ్ శ్రీ తిరువడికళే శరణమ్.

టీక: పరున్+తాళ్= దెబ్బతిన్న కాలు గల, కళిత్తుక్కు=గజేంద్రునకు, అరుళ్= కృపను, శెయ్త=అనుగ్రహించిన, పరమన్+తన్నై= రక్షకత్వమును తన్ను మించిన వారు లేని శ్రీకృష్ణుడు, పారిన్ మేల్= భూమిపై, విరున్దావనత్తు= బృందావనమున, కణ్డమై= దర్శన మిచ్చుటను, విట్టుశిత్తన్=విష్ణుచిత్తుని కొమరిత ఆండళ్ తల్లి, శొల్=పల్కిన (గాథాదశకమును). మఱున్దు= (జన్మమను వ్యాధికి) మందు, ఆమ్= అగును, ఎన్ఱు=అని, తమ్=తమ, మనత్తిల్= మనస్సున, వైత్తు+కొణ్డు=ధరించి (ఇదే ఉజ్జీవనోపాయముగా అనుసంధించువారు), పెరుమ్=ఘనతగల, తాళ్=శరీరము, ఉడైయ= కల్గినట్టి, పిరాన్=ఉపకారి (యగు సర్వేశ్వరుని), అడి+కీళ్= శ్రీచరణము లందు, ఎన్ఱుమ్=సదా, పిరియాతు=వియోగము చెందకుండ, ఇరుప్పార్= (నిత్యానుభవము) చేయుచుందురు.

వివ: మకరికి చిక్కి బాధపడు కరిని రక్షించిన జగదేకశరణ్యుడగు శ్రీకృష్ణ భగవానుడు బృందావనమున ఆర్తులకు ప్రత్యక్షమైనరీతిని వర్ణించు నీ దశకము భవరోగ చికిత్సాకరము. దీనినే ఉజ్జీవనముగా మనస్సున నిలుపుకొనువారు శరణాగతత్రాణ చణమగు నా శ్రీమహావిష్ణువుయొక్క శ్రీచరణరేణువులై బ్రహ్మానందరస మనుభవించుచుందురు.

ఆండాళ్ శ్రీచరణములే శరణము

***

ముగింపు

బాల్యమాదిగ నన్ భగవద్విషయము
నందు ౖబవణుని గావించె నధిక దీక్ష
నా జనకుడు గురుడు జగన్నాథ సూరి
ఆ గురుని ఛాయ యాండాళు నాగబరుగు,
వారి ౖమొక్కుదు నామది వరలు దనుచు.

ఎన్ని జన్మల నెత్తిన నిన్ను మరువ
కుందు సద్బుద్ధి నిచ్చి నన్నోమగదవె;
అన్య మేమియు గోర నోయమ్మ గోద,
నీ స్వరూపము నా మది నెగడు గాక;

ఫల(శుతి

గోద యను బాల శుకవాణి కుతుక మలర
నీ (ప్రబంధంబు పాడెను – ఇది పఠింప
భక్తి విన్నను (వ్రాసిన (ప్రజ్ఞ కలుగు
కుదురు (బహ్మానుభూతి వైకుంఠు డబ్బు!

మంగళము

శ్రీమత్యై విష్ణుచిత్తార్య మనోనందన హేతవే,
నంద నందన సుందర్యై గోదాయై నిత్యమంగళమ్!

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ